ఆంధ్రజ్యోతి
కర్నూలు 16
శుక్రవారం 25 ఆగస్టు 2017





జయహో గణనాయకా!

నేడు వినాయక చవితి.. నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సిద్ధమైన మంటపాలు.. శ్రీశైలంలో మృత్తికా గణపతికి పూజలు

'వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా..' అంటూ తొలిపూజలు అందుకునే విఘ్ననాయకుడి పుట్టిన రోజు వేడుక వినాయక చవితిని శుక్రవారం జిల్లాలో భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గణేశ్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. గణేశ్ నవరాత్రి ఉత్సవ కమిటీల ప్రతినిధులు మంటపాలను సిద్ధం చేశారు. కొన్నిచోట్ల మూడు రోజులు, మరికొన్ని చోట్ల ఐదు రోజుల తర్వాత నిమజ్జనం చేస్తారు. నగరంలో సెప్టెంబరు 2న నిమజ్జనోత్సవం ఉంటుంది. అయితే ఈ ఏడాది జిల్లాలో వర్షాభావం వల్ల జలాశయాల్లో నీరు లేకపోవడం గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులకు ఆందోళన కలిగిస్తోంది. గణపతి నిమజ్జన ఉత్సవం వైభవంగా సాగాలని ఇప్పటికే జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వరుణ యాగాలు, నదీజలాల పూజలు నిర్వహించారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో..



పంట నష్టపరిహారం

14

రూ.45.32 కోట్లు

విడుదల చేసిన ప్రభుత్వం.. కష్టాల్లో ఉన్న రైతులకు ఊరట

కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న రైతులకు కాసింత ఊరట. 2015 సంవత్సరానికి సంబంధించి పెండింగ్ నష్టపరిహారం రూ.45.32 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల రెండేళ్లుగా ఈ పరిహారం రైతులకు అందలేదు. దీనిపై ఆంధ్రజ్యోతిలో కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

నేత్రదానం మహాదానం

- ఆదోని, నంద్యాలలో నేత్రసేకరణ కేంద్రాలు
- నేటి నుంచి 32వ నేత్రదాన పక్షోత్సవాలు

2



1



2

1. శిల్పా వర్గీయుల దాడిలో ధ్వంసమైన అభిరుచి మధు కారు అద్దాలు
2. రాడ్‌తో శిల్పా అనుచరుడు

ఉద్రిక్తం

టీడీపీ నాయకుడు అభిరుచి మధుపై వైసీపీ నాయకుల హత్యాయత్నం

- ఉప ఎన్నిక మరుసటి రోజు ఘర్షణ.. నంద్యాలలో టెన్షన్.. టెన్షన్
- మధు వాహనంపై మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి వర్గీయుల దాడి
- గాల్లోకి గన్‌మన్ కాల్పులు.. శిల్పా, మరో ఏడుగురిపై కేసు నమోదు
- మధు, మరో ముగ్గురిపై చక్రపాణిరెడ్డి వర్గీయుల ఫిర్యాదు
- హత్యాయత్నం కేసు నమోదు.. పోలీసు బలగాల మోహరింపు
- పరిస్థితులను సమీక్షిస్తున్న ఎస్పీ గోపినాథ్ జెట్టీ

7

నంద్యాల ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. అందరూ ఊపిరి పీల్చుకున్నారు. 24 గంటలు కూడా గడవకముందే ఉలికిపాటు. గురువారం టీడీపీ, వైసీపీ వర్గాల ఘర్షణతో ఉద్రిక్తత నెలకొంది. ఎప్పుడేం జరుగుతుందోని ప్రజలు వణికిపోయారు. టీడీపీ నాయకుడు అభిరుచి మధుపై వైసీపీ నాయకుడు శిల్పా వర్గీయులు దాడి చేయడం ఉద్రిక్తతకు కారణమైంది. సోమవారం కౌంటింగ్ ఉండడంతో పోలీసులు ముందుజాగ్రత్తగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేదిలేదని ఎస్పీ గోపినాథ్‌జెట్టి హెచ్చరించారు.



భేష్..!

జిల్లా అధికారులకు భారత ఎన్నికల సంఘం ప్రశంస

నంద్యాల ఉప ఎన్నికలో రికార్డు స్థాయిలో పోలింగ్

ముందస్తు ప్రణాళికతో పోలింగ్ ప్రశాంతం: కలెక్టర్ సత్యనారాయణ

6

నవనంది కోట

ఎవరిది?

- విజయంపై టీడీపీ, వైసీపీ ధీమా
- మెజార్టీ అంచనాల్లో నాయకులు
- మహిళల ఓటింగ్‌పై ఇరు పార్టీల లెక్కలు
- పట్టణంలో భారీ మెజార్టీపై టీడీపీ నాయకుల విశ్వాసం
- నంద్యాల, గోస్పాడుపై వైసీపీ నమ్మకం

7



పోలీసుస్టేషన్ వద్ద టీడీపీ నాయకుడు అభిరుచి మధు

కబడ్డీ క్రీడకు విశేష స్పందన

జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి



కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి

కర్నూలు(స్పోర్ట్స్): కబడ్డీ గ్రామీణ క్రీడ అని, జిల్లాలో ఈ క్రీడకు విశేష స్పందన ఉందని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కే.జగన్నాథరెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కర్నూలు డీఎస్‌ఏ ఔట్‌డోర్ స్టేడియంలో కబడ్డీ, ఫుట్‌బాల్, సెపక్‌తక్రా క్రీడా పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్‌డీఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని మెడల్ సాధించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించిన జిల్లావాసి విశ్వనాథ్ చౌదరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కబడ్డీ సంఘం కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో అధిక సంఖ్యలో కబడ్డీ జట్టు పోటీలకు హాజరు కావడం పట్ల పీఈటీలకు కృతజ్ఞత తెలిపారు. అతిథులు లొద్దిపల్లె జడ్పీహెచ్‌ఎస్ గుంతకందాల జట్ల మధ్య పోటీలో టాస్‌వేసి ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా 26 బాలుర జట్లు, 10 బాలికల జట్లు హాజరయ్యాయి. కార్యక్రమంలో డీఎస్‌ఏ కోచ్ భూపతిరావు, పీఈటీలు కృష్ణపరమేష్, భీమన్‌నాయుడు, చిన్న సుంకన్న, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

సెపక్ తక్రా సంఘం ఆధ్వర్యంలో..

కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో అంతర్ పాఠశాలల సెపక్‌తక్రా పోటీలు ప్రారంభమయ్యాయి. డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి హాజరై పోటీలు ప్రారంభించారు. 14 బాలుర జట్లు, 6 బాలికల జట్లు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో సెపక్‌తక్రా సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్, పీఈటీలు రఘు, నాగేశ్వరరావు, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ క్రీడ ప్రారంభం:

డీఎస్‌ఏ స్టేడియంలో జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యూరప్ దేశాలలో ఫుట్‌బాల్ క్రీడకు మంచి క్రేజ్ ఉందన్నారు. పోటీలకు 14 బాలుర జట్లు, 6 బాలికల జట్లు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ పీడీ వెంకటేశ్వర్లు, ఉర్దూ పాఠశాల పీఈటీ ప్రసాద్, నిర్వాహకులు పాల్, విజయ్, పీఈటీలు ఇజరయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాలికల సెపక్‌తక్రా విజేత పెద్ద హోతూరు

అంతర్ పాఠశాలల బాలికల సెపక్‌తక్రా పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ పెద్ద హొత్తూర్ జట్టు విజేతగా నిలిచింది. గురువారం డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో జడ్పీహెచ్‌ఎస్ చిన్న హొత్తూర్‌పై 21-17, 11-21, 14-21 పాయింట్లతో నెగ్గింది. తృతీయ స్థానంతో జడ్పీహెచ్‌ఎస్ ఉల్చాల జట్టు సరిపుచ్చుకొంది.

నేత్రదానం మహాదానం

రికార్డు స్థాయిలో నేత్రాల సేకరణ
ఆదోని, నంద్యాలలో నేత్రసేకరణ కేంద్రాలు
నేటి నుంచి 32వ నేత్రదాన పక్షోత్సవాలు

కర్నూలు(హాస్పిటల్): ప్రపంచ జనాభాలో 15 శాతం అంధులు మన దేశంలో ఉన్నారు. సుమారు 1.20 లక్షల మంది నల్ల గుడ్డు దెబ్బతిని అంధత్వంలో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం 25,000 నుంచి 30,000 వరకు కొత్త కేసులు నమోదవుతున్నాయి. ప్రస్తుతం అంధత్వానికి గల కారణాలలో నల్లగుడ్డుకు సంబంధించిన సమస్యతో బాధపడే వారు 0.9 శాతం ఉన్నారు. దాని 0.3 శాతంకు 2020 నాటికి తగ్గించాలని లక్ష్యాన్ని జాతీయ అంధత్వ నివారణ సంస్థ నిర్దేశించింది. 32వ నేత్రదాన పక్షోత్సవాలను జిల్లా అంధత్వ నివారణ సంస్థ కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పక్షోత్సవాల సందర్భంగా నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంచి అపోహలను తొలగించడం వీటి లక్ష్యం. నేత్రదానం చేయడానికి అంగీకరింపజేయడం దిశగా ఈ పక్షోత్సవాలు జరుగుతాయి.

చూపు ఎలా దెబ్బతింటుంది:

ఇన్‌ఫెక్షన్ ద్వారా, దెబ్బ తగలడం ద్వారా ఆహార లోపం, విటమిన్-ఏ, విటమిన్-డి అన్ని రకాల ఆహార లోపాల వల్ల ఈ పారదర్శక పొర మసుకబారి తెల్లని పొర ఏర్పడటం వలన కంటి చూపు కోల్పోతారు. పుట్టుకతోనే అంటే తల్లి గర్భంలో ఇన్‌ఫెక్షన్ రావడం వల్ల నల్లగుడ్డు ఏర్పడే సమయంలో తెల్లబడుతుంది.

సేకరించిన నేత్రాల వివరాలు

సంవత్సరం	సేకరించిన నేత్రాల సంఖ్య
2010-11	76
2011-12	36
2012-13	32
2013-14	28
2014-15	82
2015-16	476
2016-17	748
2017-18	304

వీరికి చూపు ఎలా ప్రసాదించగలం?:

ఈ నల్లగుడ్డు తెల్లబడి కంటి చూపు కోల్పోయిన వారికి దాతల నుంచి సేకరించిన నల్లగుడ్డును అమర్చితే కంటి చూపు వస్తుంది.

నేత్రదానానికి ఎవరు అర్హులు:

ఆరోగ్యవంతుడైన వ్యక్తి ప్రమాదంలో మరణించినప్పుడు, గుండె జబ్బులు, దీర్ఘకాలిక జబ్బులతో మరణించినప్పుడు, సహజ మరణానికి గురైన వ్యక్తులు అర్హులు.

అనర్హులు: కార్నియాతో బాధపడుతున్న నల్లగుడ్డు (కార్నియా) దెబ్బతిన్న వారు. ఎయిడ్స్ రోగులు, కామెర్లు, పిచ్చికుక్క కాటు చనిపోయినవారు.

నేత్రనిధి కేంద్రం:

ఒక వ్యక్తి మరణించిన తర్వాత 4 గంటల లోపుగా అతని కనుగుడ్లు శస్త్రచికిత్స ద్వారా తొలగించి సక్రమంగా భద్రపరిచినచో అవి కన్ను మార్పిడికి అనువుగా ఉంటాయి. ప్రస్తుతం ఈ నేత్ర మార్పిడి ఆపరేషన్లు కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో జరుగుతున్నాయి. మరణించిన వ్యక్తి సమీప బంధువులు నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలి. నేత్రదానానికి 255575, 9640692299 సమాచారం ఇచ్చిన సిబ్బంది వచ్చి నేత్రలను సేకరిస్తారు.

ఎలా సేకరిస్తారు:

నేత్రదానం వలన కుటుంబ సభ్యులకు ఎటువంటి చార్జిలు ఉండవు. ఈ నేత్రాలను ఉచితంగా కౌన్సిలర్స్ సేకరిస్తారు. కర్నూలు, ఆదోని, నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో ఈ నేత్రాలను సేకరిస్తున్నారు. ఒక వ్యక్తి చనిపోయిన సమయం నుంచి 6 గంటల లోపు ఈ నేత్రాలను సేకరిస్తారు. దాత చనిపోయిన విషయం దగ్గర్లో ఉన్న కంటి సేకరణ కేంద్రం, ఐ బ్యాంకుకు వివరిస్తే వారు 10 నుంచి 15 నిమిషాల్లో చనిపోయిన వారి నేత్రాలను సేకరిస్తారు.

రికార్డుల స్థాయిలో నేత్రాల సేకరణ:

కర్నూలు డాక్టర్ పెరుగు శివారెడ్డి ప్రభుత్వ ప్రాంతీయ కంటి వైద్యశాలలో బ్యాంకు (నేత్రనిధి)ని ఏర్పాటు చేశారు. ఈ నేత్రాలను సేకరించటానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఎవరైనా వ్యక్తి చనిపోయిన విషయాన్ని తెలియజేస్తే 6 గంటల లోపు వచ్చి నేత్రాలను తీసుకెళ్తుంది. 2016-17లో 150 నేత్రాలు సేకరణ టార్గెట్ కాగా 747 సేకరించారు.

నేత్రదానంపై అవగాహన పెరగాలి



చనిపోయిన వ్యక్తి నుంచి నేత్రాలను ఉచితంగా మా కౌన్సిలర్లు సేకరిస్తారు. సేకరించిన నేత్రాలను అమ్మడంగాని, కొనడం కాని జరగదు. గత సంవత్సరం రికార్డు స్థాయిలో 748 నేత్రాలను సేకరించాం. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 304 కళ్లను సేకరించాం. 32వ నేత్రదానంపై అవగాహన కార్యక్రమాలు పెంచుతున్నాం.

- డాక్టర్ కె.ఆంజనేయులు, జిల్లా అంధత్వ నివారణాధికారి, కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రి

'నేటి నుంచి నేత్రదాన పక్షోత్సవాలు'

కర్నూలు(హాస్పిటల్): ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8 వరకు 32వ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారి డాక్టర్ కె.ఆంజనేయులు తెలిపారు. నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా కర్నూలు ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. నేత్రదానంపై అవగాహన పెంచుకొని, ముందుకు రావాలని కోరారు. నేత్రసేకరణ లక్ష్యం ఇచ్చిన దానికంటే జిల్లాలో చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి నేత్రదాన అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో డాక్టర్ గీతా, డాక్టర్ విజయకాంత్ పాల్గొన్నారు.


వినాయక చవితి సంతోషంగా జరుపుకోండి

పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ

నంద్యాల (కల్చరల్): తెలుగు ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ సర్వకార్యాలకు ఆది నాయకుడైన గణనాథుడు ఈ ఏడాది తెలుగు ప్రజలకు మేలు చేయాలని, అన్ని పనుల్లో శుభం జరగాలని ఆకాంక్షించారు. కర్నూలు జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా పూర్తయ్యేలా గణనాథుడు చూడాలని కోరుకున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

860 సూక్ష్మ చిత్రాలతో మహా గణపతి

నంద్యాల (కల్చరల్): నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ వినాయక చవితిని పురస్కరించుకొని 13 ఇన్ టూ 10 అంగుళాల పొడవు, వెడల్పు గల డ్రాయింగ్ చార్టుపై 860 సూక్ష్మ వినాయకుల చిత్రాలతో కూడిన గణపతి బొమ్మ చిత్రించి అందరిని అబ్బుర పరిచారు. నాయకుని ఇలా వినూత్నంగా చిత్రించినందుకు ఆయన్ను అందరూ అభినందిస్తున్నారు.



వినాయకుని చిత్రం



చిత్రకారుడు కోటేష్

కర్నూలులో గెట్ ఇన్ టు రగ్బీ

29 నుంచి విదేశీ కోచ్‌లచే శిక్షణ - రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్



మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ టీజీ

కర్నూలు(కార్పొరేషన్): నవ్యాంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా కర్నూలు నగరంలో గెట్ ఇన్ టు రగ్బీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ తెలిపారు. గురువారం మౌర్యా ఇన్ దర్బార్ హాలులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియన్ రగ్బీ ఫుట్ బాల్ యూనియన్ సహకారంతో ఏపీ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 29 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు జిల్లాలో 10 వేల మంది విద్యార్థులకు రగ్బీలో శిక్షణ ఇవ్వాలన్నదే ఉద్దేశమని టీజీ తెలిపారు. గెట్ ఇన్ టు రగ్బీ నినాదంతో విదేశీ బ్రాండ్ అంబాసిడర్ కోచ్‌లచే శిక్షణ ఇప్పించనున్నట్లు టీజీ వెంకటేశ్ తెలిపారు. ఇందులో ఇంగ్లాండ్, స్కాట్‌ల్యాండ్, ఆస్ట్రేలియా దేశాలకు చెందిన నలుగురు కోచ్‌లు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. 5 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. నగరంలోని రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, సీఆర్‌ఆర్ స్కూల్, మాంటిస్సోరి, ఇండస్ పాఠశాలలతో పాటు స్టేడియం, నంద్యాలలోని ఎస్‌డీఆర్ వరల్డ్ పాఠశాలల మైదానంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు టీజీ తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి తమవంతు కృషి - టీజీ

నగరంలో మంచి నీటి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నానని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ తెలిపారు. గురువారం మౌర్యాఇన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకున్నా నగర ప్రజలకు సేవలందించడమే తమ ధ్యేయమన్నారు.

కడుపునొప్పి తాళలేక..


గొల్ల మల్లేశ్వరి మృతదేహం

దేవనకొండ: కడుపునొప్పి తాళలేక వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని పల్లెదొడ్డి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన గొల్లమల్లేశ్వరి(28)అనే వివాహిత గురువారం తన పొలంలో పనులు చేసుకుంటుండగా కడుపు నొప్పి ఎక్కువకావడంతో పొలంలో ఉన్న విషద్రావణం తాగింది. ఆమె వాంతులు చేసుకుంటుండగా ఆమె భర్త మధు గమనించిన భర్త ప్రైవేట్ వాహనంలో దేవనకొండ ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు మృతురాలి తల్లి జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగయ్య యాదవ్ తెలిపారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య


సుధాకర్ (ఫైల్‌ఫోటో)

మద్దికెర: వ్యవసాయం చేసి అప్పులపాలైన రైతు బంగి సుధాకర్ (38) ఆత్మహత్య చేసుకున్నాడు. మద్దికెర గ్రామంలో ఈ సంఘటన గురువారం జరిగింది. ఈనెల 23వతేదీ సాయంత్రం ఇంట్లోంచి బయటకు వెళ్లి సుధాకర్ తన పొలంలోనే పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో గ్రామస్థులు పొలం దగ్గరికి వెళ్లి చూశారు. అక్కడ పడి ఉన్న సుధాకర్‌ను ఇంటికి తీసుకవచ్చారు. అయితే అప్పటికే అతను మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ అబ్దుల్ జహీర్ పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పత్తికొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ రెండు ఎకరాల పొలానికితోడు మరో 13 ఎకరాలు కౌలుకు చేస్తున్నామని, అయితే వర్షాభావం వల్ల పంటలు పూర్తిగా ఎండిపోయాయని తెలిపారు. ఈ పరిస్థితుల వల్ల సుమారు రూ.4లక్షల అప్పయిందని, అది తీర్చేదారి లేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడికి భార్య హనుమంతమ్మతో పాటు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని పత్తికొండ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శాంతన్న ప్రభుత్వాన్ని కోరారు.

గణేష్ నిమజ్జనం, బక్రీద్‌ను
శాంతియుతంగా జరుపుకోండి: ఆర్డీవో

కర్నూలు(రూరల్): వచ్చేనెల 2వ తేదీన గణేష్ నిమజ్జనం, బక్రీద్ పర్వదినాలను శాంతియుతంగా జరుపుకోవాలని కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహెబ్ కోరారు. ఈ మేరకు ఆయన తన కార్యాలయంలో గురువారం సాయంత్రం డీఎస్పీ రమణమూర్తి, ఫైర్ అధికారి రాంభూపాల్‌రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మతపెద్దలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హుసేన్‌సాహెబ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్డీవో సూచనలు చేశారు. వచ్చే నెల 2న గణేష్ నిమజ్జనంతో పాటు అదే రోజున బక్రీద్ పండుగ ఉన్నందున శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ రోజు ముస్లింలు ఉదయం ప్రత్యేక ప్రార్థనలు చేసుకున్న తర్వాత గణేష్ నిమజ్జనం ప్రారంభించాలని అన్నారు. డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ ఎలాంటి గొడవలు జరగకుండా కలిసి మెలిసి పండుగలు జరుపుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో డ్రోన్లు, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు గుంతలు లేకుండా చూడాలని, విద్యుత్ తీగలు పునరుద్ధరించాలని సంబంధిత అధికారులను కోరారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పద్మావతి, ఆర్ అండ్ బీ డీఈ సిద్ధారెడ్డి, తహసీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, రమేష్‌బాబు, డిప్యూటీ డీఈవో తాహెరాసుల్తానా, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు క్రిష్టన్న, ముస్లిం మతపెద్దలు (పీస్ కమిటీ) మౌలాలి, ఎస్ఎండీ గౌస్, మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

25 మద్యం సీసాలు స్వాధీనం

ఆటో సీజ్- పోలీసుల అదుపులో నిందితుడు


మద్యం సీసాలు, పట్టుబడ్డ నిందితుడితో ఎస్ఐ మోహన్‌రెడ్డి

చాగలమర్రి: వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ ఆటోలో 25 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం నోబెల్ థియేటర్ సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా అహోబిలానికి చెందిన షేక్. ఖాదర్ బాషా ఆటోలో 25 మద్యం సీసాలు తరలిస్తుండగా పట్టుబడినట్లు ఎస్ఐ తెలిపారు. ఖాదర్ బాషాను అదుపులోకి తీసుకుని ఆటోను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఆటోలో ప్రయాణిస్తున్న బాలసుబ్బయ్య అనే వ్యక్తి పారిపోగా అతని కోసం గాలిస్తున్నామని అన్నారు. ఆటోను సీజ్ చేసి కేసు నమోదు చేశామని అన్నారు. ఈ దాడుల్లో పోలీసులు వీరాంజనేయులు, సుభహాన్ పాల్గొన్నారు.

నిందితులకు బెయిల్ మంజూరు

డోన్: వైసీపీ నేత చెరుకులపాడు నారాయణరెడ్డి హత్య కేసులో నిందితులకు డోన్ కోర్టు గురువారం బెయిల్ మంజూరు చేసింది. గత మే 21వ తేదీన క్రిష్ణగిరి సమీపంలో చెరుకులపాడు నారాయణ రెడ్డిని అదే గ్రామానికి చెందిన ప్రత్యర్థులు హత్య చేశారు.

ఈ హత్య కేసులో మే 24వ తేదీ జిల్లా ఎస్పీ 12 మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. డోన్ సబ్‌జైల్లో ఉన్న నిందితులకు గురువారం డోన్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సుల్తానా బెయిల్ మంజూరు చేశారు. ఇదిలా ఉండగా గురువారం రాత్రి నిందితులు తమ స్వగ్రామమైన చెరుకులపాడుకు చేరుకున్నారు. దీంతో గ్రామంలో కొంత టెన్షన్ వాతావరణం ఉండడంతో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

30 ప్యాకెట్ల రేషన్ బియ్యం పట్టివేత

వెలుగోడు: పట్టణంలోని సీపీనగర్‌కు చెందిన షేక్ మహ్మద్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 30 ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ స్పెషల్ తహసీల్దార్ రామకృష్ణారావు గురువారం దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ నిల్వపై సమాచారం మేరకు దాడులు చేశామన్నారు. ఇంట్లో తనిఖీ చేయగా 30 ప్యాకెట్ల రేషన్ బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. దాడుల్లో ఆర్ఐ బాబు, హెడ్‌కానిస్టేబుల్ నరేష్‌కుమార్, వీఆర్వో వెంకటరామిరెడ్డి ఉన్నారు.

ఉరి వేసుకొని యువకుడు..


జానకి రాముడు మృతదేహం

బనగానపల్లె: పట్టణంలోని కొండపేటకు చెందిన జానకి రాముడు (27) అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాకేష్ తెలిపారు. ఇంట్లో ఆర్థిక సమస్యలు ఏర్పడడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: డిప్యూటీ తహసీల్దార్

బండిఆత్మకూరు: ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఆల్ఫ్రెడ్ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ రోజురోజుకూ పెరిగిపోతోందని, అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సాంకేతికతపై శిక్షణ పొందాలని సూచించారు. సాంకేతికతను అందిపుచ్చుకునేవారే కాలంతో పోటీ పడగలరని పేర్కొన్నారు. రెవెన్యూను ప్రభుత్వం ఎక్కువ శాతం టెక్నాలజీతో అనుసంధానం చేస్తోందని తెలిపారు.

'కట్టమంచి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి'


కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు, విద్యార్థినులు

నంద్యాల (ఎడ్యుకేషన్): విద్యార్థిని ప్రీతి బాయి ఆత్మహత్యకు కారణమైన కర్నూలులోని కట్టమంచి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు ధనుంజయుడు, రఫీ, చిన్నా డిమాండ్ చేశారు. ప్రీతిబాయి ఆత్మకు శాంతి చేకూరాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థి సంఘాలకు వ్యతిరేకంగా ధర్నాలు, బంద్‌లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ వారు ప్రైవేటు పాఠశాలలు ఎంత వరకు ప్రభుత్వ విధానాలను అనుసరిస్తున్నాయో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. విద్యా హక్కు చట్టం పాటించని పాఠశాలలపై ప్రత్యక్ష దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాము, ఇంతియాజ్, హరిబ్ పాల్గొన్నారు.

'వేతన సవరణ కమిషన్‌ను నియమించాలి'


మాట్లాడుతున్న మాణిక్యంరాజు

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కమిషన్‌ను తక్షణమే నియమించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంరాజు డిమాండ్ చేశారు. గురువారం నంద్యాలలోని ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మాణిక్యంరాజు మాట్లాడుతూ 10 నెలల పీఆర్సీ అరియర్స్ బకాయిలు కూడా ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పీఆర్సీ బకాయిలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. పండిట్, పీఈటీ అప్‌గ్రేడ్ పోస్టులను పదోన్నతుల ద్వారా తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, శివయ్య, ఇద్రూస్ బాషా, ప్రకాశ్‌రావు, నాగేంద్రప్రసాద్, రామకృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

'అభివృద్ధికే ఓటేశారు'

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలుస్తుందని మహానంది మండల టీడీపీ నాయకుడు సుబ్బరామయ్య అన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలు టీడీపీ చేస్తున్న అభివృద్ధిని ఆశీర్వదించడంలో భాగంగా ఓటర్లు తీర్పు ఇస్తున్నారన్నారు. టీడీపీ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన కొనసాగుతున్నదని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో టీడీపీ భారీ మెజార్టీతో గెలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ మండల నాయకులు ఎంపీటీసీలు నాగరాజు, దస్తగిరి, శ్రీనివాసులు, ప్రసాద్, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

గొడవలు చేస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

గడివేముల: వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గడివేముల ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మండపాన్ని ఎత్తుగా కట్టవద్దన్నారు. మత సామరస్యాన్ని పాటిస్తూ వినాయక చవితి పండుగను చేసుకోవాలన్నారు. మండపాల వద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెట్టవద్దన్నారు. వినాయక నిమజ్జనం మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


ఎస్ఐ రామాంజనేయరెడ్డి

మట్టి వినాయకులనే పూజిద్దాం

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5 వేల మట్టి వినాయకుల పంపిణీ


మట్టి వినాయకులతో బాల అకాడమీ విద్యార్థులు

నంద్యాల: మట్టి వినాయకులను పూజిద్దాం.. కాలుష్యాన్ని నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. అనే నినాదంతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి విశేష స్పందన లభించింది. గురువారం నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వేదికగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్లాస్టరాఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలు వివరిస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించాల్సిన కర్తవ్యం ఉందని ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిర్వహించిన మట్టి విగ్రహాల పంపిణీకి విశేష స్పందన లభించింది. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో, బాల అకాడమీ విద్యాసంస్థలు, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. నంద్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత వర్థంశెట్టి జంబులన్న కోడలు వర్థంశెట్టి విద్యావతి, లిటిల్ స్టార్ హాస్పిటల్ అధినేత డాక్టర్ లయన్ ఆనంద్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బవిరిశెట్టి శ్రీకాంత్, బచ్చు శ్రీనివాసరాహుల్, జోగరాజు వినయ్‌కుమార్, లయన్ బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్త, బింగుమళ్ల అనిరుథ్, లయన్ కె.జితేంద్రకుమార్, లయన్ డాక్టర్ సీఎన్ ఆనంద్‌లు మట్టి వినాయకుల పంపిణీకి చేయూతనందించారు. పంపిణీకి ఆలయ ముఖ్య నిర్వహణ ప్రతినిధి తిరువీధి వెంకటసుబ్బయ్య ఏర్పాట్లు చేశారు. నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెసల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.భార్గవవర్థన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పాండురంగరావు, శ్యాంసుందర్‌గుప్త, శ్రీకాంత్, బాల అకాడమీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.జీ.వీ.రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత, గణేష్ ఉత్సవ కేంద్ర సమితి కార్యవర్గ ప్రతినిధులు చింతలపల్లె వాసు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.

రత్న గణపతి ప్రతిష్ఠకు ఏర్పాట్లు సిద్ధం

నంద్యాల (కల్చరల్): నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో రత్నగణపతి ప్రతిష్ఠకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కళ్యాణ మండపం శాశ్వత అధ్యక్షుడు కశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి గణపతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ సహిత గణపతిని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈసారి పర్యావరణ సహితంగా మట్టి గణపతిని ఏర్పాటు చేసి ప్రతిష్ఠిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం హస్తకళల నిపుణులు టంగుటూరు నుంచి పిలిపించినట్లు తెలిపారు. శుక్రవారం రత్న గణపతిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి నారాయణ శ్రీనివాస్‌కుమార్, సురేష్, గంగిశెట్టి అన్నయ్య, సముద్రాల రామసుబ్బయ్య, నూకల సుదర్శనం, కశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.


కరపత్రాలను విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

బండిఆత్మకూరులో..

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలకు గణనాథులు చేరుకున్నారు. నిర్వాహకులు వేలాది రూపాయలు ఖర్చు చేసి గణనాథులను నంద్యాల పట్టణంలో కొనుగోలు చేశారు. శుక్రవారం పండుగ కావటంతో గురువారం ఉదయం నుంచే ట్రాక్టర్లు, మినీ ఆటోలు, వ్యాన్‌లలో యువత నంద్యాలకు వచ్చి గణనాథులను తీసుకెళ్లారు. జై గణేశా.. గణపతి బొప్ప మోరియా అంటూ కేరింతలు కొడుతూ తీసుకెళ్లారు. గ్రామాల్లోని కూడ్లలో గణనాథుని కొలువుకు ప్రత్యేకంగా అలంకరించిన మంటపాలు సిద్ధం చేశారు. పత్రి, పూలదండలు, పండ్లు కొనుగోలు చేశారు. మండల వ్యాప్తంగా 50కిపైగానే గణనాథుడి విగ్రహాలు కొలువు తీరనున్నాయి.

ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ

వినాయక చవితి వేడుకను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఎం.విష్ణునారాయణ తెలిపారు. గ్రామాలలో కొలువైన గణనాథుల మంటపాల వద్ద నిర్వాహకులు విధిగా కాపలా ఉండాలన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా సంతోషంగా వేడుకను నిర్వహించుకోవాలని కోరారు. మండపాలకు అనుమతి ఉండాలన్నారు.

మహానందిలో..

నంద్యాల టౌన్: వినాయక చవితిని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది మండల ఎస్ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటులో స్థానిక పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మీ-సేవ కేంద్రంలో నమోదు చేసుకొని స్టేషన్‌లో రసీదు చూపించాలన్నారు. గ్రామాల్లో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా శబ్ద కాలుష్యం తగ్గించి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి వేళలో శబ్ధకాలుష్యం వల్ల స్థానికులకు ఇబ్బందులు కలుగుతాయని, వాటిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. రికార్డు డ్యాన్స్‌లు, సినిమా పాటలు నిషేధమని తెలిపారు. పాఠశాలకు, ఆసుపత్రుల దగ్గర విగ్రహాలు ఏర్పాటు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాలకు ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్థులు ఐకమత్యంగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

గోస్పాడులో..

మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ నరేష్ అన్నారు. అల్లర్లు జరిగితే విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తీసుకున్న వారు బాధ్యులవుతారని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. విగ్రహాల వద్ద రాజకీయ చర్యలు చేయకూడదన్నారు.

ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన వెబ్ చానల్‌పై కేసు నమోదు

నంద్యాల ఎడ్యుకేషన్: ఎన్నికల సంఘం నిబంధనలు అతిక్రమించిన తెలుగు న్యూస్ నేటి భారతం డాట్ కామ్ అనే వెబ్ న్యూస్ చానల్‌పై గురువారం స్థానిక మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలను ఎగ్జిట్ పోల్స్ ద్వారా సోషల్ మీడియాలో వెల్లడించడంపై ఆ వెబ్ చానల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

ADVT - SPECIAL

'నంద్యాలలో శాంతి భద్రతలు కాపాడాలి'

నంద్యాల టౌన్: నంద్యాలలో శాంతి భద్రతలు కాపాడాల్సిన అవసరముందని సీపీఎం నాయకుడు మస్తాన్‌వలి పేర్కొన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల సందర్భంగా టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొన్నదని అన్నారు. ఘర్షణ వైఖరి విడనాడేలా టీడీపీ, వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇరు పార్టీల నాయకులను పిలిపించి శాంతి భద్రతలపై కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. నంద్యాలలో దాడుల వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కూడా కొన్ని రోజుల వరకు శాంతిభద్రతలు పర్యవేక్షించాలన్నారు.

'టీడీపీ విజయం తథ్యం'

గోస్పాడు: ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు శీలం భాస్కర్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం నంద్యాల నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు గెలిపిస్తాయన్నారు.

'వినాయక చవితిని ఘనంగా జరపండి'



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

నంద్యాల టౌన్: నంద్యాలలో వినాయక చవితి పండుగను ఘనంగా నిర్వహించాలని గణేష్ మహోత్సవ కేంద్ర సమితి గౌరవాధ్యక్షుడు డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక వివేకానంద ఆడిటోరియంలో గణేష్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు అందరూ సామరస్యంగా పండుగను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. విగ్రహాల ఏర్పాట్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. విద్యుత్ పరంగా ఎటువంటి సమస్యలు లేకుండా విద్యుత్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వినాయక చవితి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగేంద్ర, రాంప్రసాద్, శంకర్, ఉమామహేష్, బసవరాజు, బలరాం, మాధవరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడి కొలువుకు వేళాయె

గ్రామాలకు తరలి వెళ్తున్న విగ్రహాలు ● రూ.వేలు వెచ్చించి కొనుగోలు

నంద్యాల టౌన్: నేడు వినాయక చవితి కావడంతో పట్టణంలోని వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలిస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ యేడాది కొనుగోలుదారుల సంఖ్య పెరిగింది. దీంతో వినాయక విగ్రహాల ధర రూ.3 వేల నుంచి రూ. 25 వేల వరకు పలుకుతోంది. వినాయకుడి విగ్రహాలు పట్టణంలో వీధి వీధిలో ఏర్పాటు చేస్తున్నారు. దీంతో విగ్రహాల ఏర్పాటులో పోటీ పెరిగింది. అలంకరణలోనూ ప్రత్యేక శ్రద్ధను నిర్వాహకులు చూపుతున్నారు. విగ్రహాల ఏర్పాటు పట్ల మహిళలు ఆసక్తి చూపుతుండటంతో విగ్రహాల ఏర్పాటు పెరిగింది. విద్యుత్ అలంకరణ, స్వచ్ఛత, ప్రకృతి పరమైన విగ్రహాల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నారు.

పెరగనున్న ఖర్చు

ఉత్సవాలకు ఖర్చు భారీగా పెరగనున్నది. విగ్రహాల ఏర్పాటులో పోటీ పెరగడంతో విగ్రహాల ఏర్పాటు ఆకర్షణీయంగా ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్ అలంకరణ, భోజన వసతులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చెక్కభజన, ఉదయం అల్పాహారం, సంగీత కచేరీల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. విగ్రహాల ఏర్పాటుకు ప్రధాన ఆకర్షణగా విద్యుత్ అలంకరణ మారనున్నది. దీంతో పాటు వివిధ రకాల వాహనాలు కలిగిన విగ్రహాలు భారీ ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. వినాయకుని విగ్రహాల కొనుగోలు నుంచి నిమజ్జనం రూ.20 వేల నుంచి రూ.50 వేలు ఖర్చు చేస్తున్నారు. వినాయకుడి నిమజ్జన సమయంలో సంగీతం కోసం రూ.6 వేలు నుంచి రూ.10 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.



గ్రామాలకు తరలుతున్న గణనాథులు

పత్రికి పెరిగిన డిమాండ్

వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకుడికి సమర్పించే పత్రికి డిమాండ్ పెరిగింది. వినాయకుడి పూజకు పత్రిని ప్రధానంగా సమర్పిస్తారు. దీంతో పాటు వెలగపండు ఇవ్వడంపై దృష్టి సారిస్తారు. వినాయకుడికి దాదాపు 9 రకాల పత్రి గడ్డిని సమర్పిస్తారు. ఇందులో ప్రధానంగా గరికను సమర్పిస్తారు.

విక్రయ కేంద్రాలు

విగ్రహాలను అధికంగా ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొని వస్తారు. ప్రధానంగా బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్, మైసూర్‌ల నుం చి దిగుమతి చేస్తారు. పట్టణంలో ప్రధానంగా బొమ్మలసత్రం, నూనెపల్లె, పద్మావతినగర్, ఆర్టీసీ బస్టాండ్, ఆత్మ కూరు బస్టాండ్ వద్ద విక్రయిస్తున్నారు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

ఎంపీడీవోలను ఆదేశించిన కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్): జిల్లాలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లను నెలకొల్పడంలో ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్దేశిత లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక కోడ్ ముగిసిన వెంటనే ప్రతి బుధవారం పల్లెపిలుపు, పల్లె నిద్ర కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ స్థలాల ఎంపిక, వ్యక్తిగత మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, మొక్కల పెంపకం తదితర అంశాలపై ఎంపీడీవోల నుంచి వివరాలు సేకరిస్తూ కేటాయించిన లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. మొక్కల పెంపకానికి లక్ష్యం మేరకు గుంతలు తీసి రెవెన్యూ, ఇన్‌స్టిట్యూషన్‌లో బండ్ ప్లాంటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వ్యక్తిగత మరుగుదడ్ల నిర్మాణంలో జాతీయస్థాయిలో ర్యాంకులు నిర్వర్తిస్తున్నారని, ప్రతి రోజూ గ్రౌండింగ్‌పై సమీక్షించడంతో పాటు పూర్తయిన వాటికి జియో ట్యాగింగ్ చేసుకోవాలన్నారు. ఈ నెలాఖరులోగా 25 గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. అలాగే అక్టోబర్ 2వతేదీ నాటికి 159 గ్రామాలను ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్‌తోపాటు జిల్లా పరిషత్ సీఈవో ఈశ్వర్, డీఆర్‌డీఏ పీడీ రామకృష్ణ, డ్వామా పీడీ పుల్లారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాదే విజయం

- ఓటర్లు అభివృద్ధికే ఓటేశారు
- వైసీపీ నాయకులు పగటి కలలు కంటున్నారు
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి, ఎమ్మెల్యే ఎస్వీ



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయం సాధిస్తారని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నంద్యాల ఓటర్లు అభివృద్ధికి ఓటేశారన్నారు. వైసీపీ నాయకులు తాము గెలుస్తామని పగటి కలలు కంటున్నారని, అయితే ఈ నెల 28వ తేదీ 10 గంటలకు వారి కలలు కల్లలవుతాయని అన్నారు. వైసీపీ నాయకుల వల్లే ఉప ఎన్నికలో చెదురుమదురు సంఘటనలు జరిగాయని అన్నారు. కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ శిల్పా సోదరులు తాము ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తామని ఎన్నోసార్లు చాలెంజ్ చేశారని, అయితే ఏనాడూ వారు తమ చాలెంజ్ నిలబెట్టుకోలేదని గుర్తు చేశారు. ఎన్నికల్లో వైసీపీ నాయకులు ఓటుకు రూ. వెయ్యి పంపిణీ చేశారని, ఆ ధీమాతోనే వారు తాము గెలుస్తామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. తెలుగుదేశం అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారన్న అక్కసుతో నంద్యాలకు చెందిన అభిరుచి మధుపై శిల్పా చక్రపాణిరెడ్డి హత్యాయత్నానికి పాల్పడ్డారని మోహన్‌రెడ్డి ఆరోపించారు. గతంలో 18 మంది ముస్లింలపై రౌడీషీటర్ కేసు నమోదు చేయించిన ఘనత శిల్పా చక్రపాణిరెడ్డిదేనని అన్నారు. అభిరుచి మధుపై శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరులు దాడి చేస్తే చక్రపాణిరెడ్డిపై దాడిగా సాక్షి చానల్‌లో ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అల్లాబకాష్, పర్వేజ్, తిరుపాలు బాబు, బాబు రాజ్, హనుమంతరావు చౌదరి, నంద్యాల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే ఎన్నికలు ప్రశాంతం



మాట్లాడుతున్న ఎస్పీ గోపీనాథ్ జెట్టీ

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నిక అన్ని శాఖల సమష్టి కృషితోనే ప్రశాంతంగా ముగిసిందని ఎస్పీ గోపినాథ్‌జెట్టీ అన్నారు. గురువారం నంద్యాల డీఎస్పీ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక బందోబస్తుకు వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీస్ అదికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్టు 28న నంద్యాలలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఓట్ల లెక్కింపు జరిగే రోజు సీఆర్‌పీసీ 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద గట్టి భద్రత సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదేశాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవిప్రకాశ్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

భారత ఎన్నికల సంఘం ప్రశంస

జిల్లా ఎన్నికల అధికారులకు అభినందనలు

ముందస్తు ప్రణాళికలతో ప్రశాంతంగా నిర్వహించాం: కలెక్టర్ సత్యనారాయణ

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాల ఉప ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 79.20 శాతం పోలింగ్ నమోదు కావడంపై భారత ఎన్నికల సంఘం జిల్లా ఎన్నికల అధికారులు, ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి, ఎన్నికల పరిశీలకులను ప్రశంసలతో ముంచెత్తింది. రాయలసీమ జిల్లాలలో ఉప ఎన్నిక అంటేనే అధికారులకు టెన్షన్. జిల్లా ఎన్నికల అధికారి ఎస్.సత్యనారాయణ పర్యవేక్షణలో ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ ప్రసన్న వెంకటేశ్ తదితరులు తీసుకున్న చర్యల వల్ల ఎన్నికలు ప్రశాంతంగా జరగడమే కాదు, రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదైంది. 1952 నుంచి 2014 ఎన్నికల వరకు 15 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ఈ 15 ఎన్నికలల్లో సగటున 65-68 శాతంకు మించి పోలింగ్ నమోదు కాలేదు. 2014 ఎన్నికల్లో 72.09 శాతమే నమోదైంది. ఉప ఎన్నికల్లో పోలింగ్ శాతం తగ్గుతుందని రాజకీయ నాయకులు అంచనా వేశారు. అయితే జిల్లా ఎన్నికల అధికారులు మాత్రం ఎక్కువ శాతం పోలింగ్ నమోదుకు నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచే పక్కా ప్రణాళికతో పని చేశారు. పట్టణాల్లో ఓటు హక్కుపై చైతన్యం కలిగించారు. ప్రధాన కూడళ్లలో పెద్ద పెద్ద హోర్డింగ్స్ సైతం ఏర్పాటు చేశారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగడంతో 2,18,858 మంది ఓటర్లకు గానూ 1,73,335 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. రికార్డు స్థాయి పోలింగ్ నమోదు కావడం, ఏ చిన్న సంఘటనా జరగకుండా ప్రశాంతంగా జరగడమే కాకుండా ఈవీఎం యంత్రాల సమస్య తలెత్తకుండా, తొలిసారిగా ప్రవేశపెట్టిన వీవీపీఏటీ యంత్రాల సాంకేతిక సమస్యలు కూడా రాకుండా ఎన్నికలు నిర్వహించగలిగారు. దీబగుంట్ల, నందమూరి నగర్‌లాంటి రెండు, మూడు చోట్ల ఈవీఎం యంత్రాలు కాస్త మొరాయించినా తక్షణమే సమస్య పరిష్కరించారు. ఇలా ఎన్నికల నిర్వహణలో అధికారులు తీసుకున్న చర్యలపై భారత ఎన్నికల సంఘం సంతృప్తిని వ్యక్తం చేస్తూ.. శభాష్ అని ప్రశంసించింది.

దీనిపై కలెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎక్కువ శాతం పోలింగ్ నమోదు అయ్యేలా కృషిచేయడమే కాకుండా ఈవీఎం, వీవీపీఏటీ యంత్రాల సాంకేతిక సమస్య రాకుండా పక్కాగా నిర్వహించగలిగామని అన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే ఏ ఎన్నికలనైనా పక్కాగా ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల బంద్ సంపూర్ణం

● అపుస్మా అధ్యక్షుడిపై దాడికి నిరసన

కర్నూలు(ఎడ్యుకేషన్): ప్రైవేటు పాఠశాలలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలనే డిమాండ్ మీద గురువారం జిల్లాలో ప్రైవేటు పాఠశాలల బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ నెల 19వ తేదీన కర్నూలు నగరంలోని కట్టమంచి రెసిడెన్షియల్ పాఠశాలలో మృతి చెందిన విద్యార్థిని ప్రీతిబాయి సంఘటనకు నిరసనగా అపుస్మా జిల్లా అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేసి గాయపరిచి కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఈ సంఘటనకు వ్యతిరేకంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సంఘం 21వ తేదీన జిల్లా బంద్‌ను నిర్వహించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలకు సెలవు ఇచ్చి బంద్‌ను నిర్వహించారు. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలలకు సెలవు ఇచ్చి బంద్‌ను నిర్వహించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున జిల్లాల్లో ఎక్కడ ర్యాలీలుగానీ, ఆందోళనలు నిర్వహించలేదు. అపుస్మా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడిచేసిన విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయాలని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు.

నవనంది కోట ఎవరిది..?

● గెలుపుపై టీడీపీ, వైసీపీ ధీమా ● మెజార్టీ అంచనాల్లో నాయకులు

ఆంధ్రజ్యోతి-కర్నూలు: ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఇప్పుడంతా విజేత ఎవరనే దానిపై చర్చ. రికార్డు స్థాయిలో పోలింగ్ జరగడంతో.. ఇది తమకే ఉపకరిస్తుందని ఇరుపార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గురువారం ఉదయం నుంచి నాయకులు లెక్కల్లో మునిగి తేలుతున్నారు. గెలుపు తమదేనని, మెజార్టీ ఎంత వస్తుందో చూడాలని ధీమా వ్యక్తం చేస్తున్నారు. 255 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎక్కడెక్కడ ఎంత శాతం పోలింగ్ నమోదైంది? పోలింగ్ కేంద్రం పరిధిలో ఏఏ సామాజిక వర్గాలు ఉన్నాయి? వారు ఎటువైపు మొగ్గు చూపి ఉంటారు? ఇలా లెక్కలను ముందేసుకుని అంచనాల్లో నిమగ్నమయ్యారు.

ఇరుపార్టీలు ధీమా

పోలింగ్ సరళిని చూసి గెలుపుపై ఇరుపార్టీలు ధీమాగానే ఉన్నాయి. అయితే టీడీపీ నాయకులు బలమైన ఆత్మవిశ్వాసంతో నంద్యాల కోటపై జెండా ఎగురవేస్తామని అంటున్నారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఓట్ల రూపంలో విజయం అందిస్తాయని వారి ధీమా. పట్టణంలో 1,42,628 మంది ఓటర్లు ఉంటే 1,05,629 మంది ఓటు వేశారు. 74.06 శాతం పోలింగ్ నమోదైంది. వారిలో పురుషులు 51,410 మంది, మహిళలు 54,218 మంది ఉన్నారు. టీడీపీ మొదటి నుంచి పట్టణంపైనే నమ్మకం పెట్టుకున్నారు. 30 ఏళ్లుగా కలగా మారిన రహదారుల విస్తరణను చేపట్టారు. అత్యధికంగా ఉన్న మెప్మా పొదుపు మహిళలకు బకాయి ఉన్న పసుపు కుంకుమ నిధులు, వడ్డీ మాఫీ నిధులు ఒక్కొక్కరికి రూ.10వేల దాకా ఖాతాలో జమ చేశారు. సర్వే చేసి మహిళలకు అవసరమైన కుట్టుమిషన్లు, ఇతర సామగ్రి కూడా




అందించారు. దీంతో మహిళలు టీడీపీకి అనుకూలంగా ఓటు వేశారని భావిస్తున్నారు. దీంతో పాటు అభివృద్ధిని చూసి పట్టణ జనం టీడీపీకి ఓటు వేసి ఉంటారని చెబుతున్నారు. గోస్పాడు, నంద్యాల మండలాల పరిధిలో మొదటి నుంచి వైసీపీకి పట్టు ఉందని విశ్లేషకులు పేర్కొన్నారు. దీంతో ముందు నుంచే టీడీపీ వ్యూహాత్మకంగా పట్టణంలో బలం పెంచుకుంటూ.. పల్లెల్లో వైసీపీ బలం తగ్గించేందుకు పావులు కదిపింది. గెలుపు తమదేనని ఆ పార్టీ బలమైన ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తోంది. వైసీపీ సైతం పట్టణంలో తమ ఓటు బ్యాంకు తమకు వచ్చిందని, గోస్పాడు మండలంలో 90.81 శాతం, నంద్యాల రూరల్ పరిధిలో 87.61 శాతం పోలింగ్ నమోదు కావడం తమకు కలిసొస్తుందని చెబుతోంది. ఈ రెండు మండలాల్లో 10వేలకు పైగా తమకు మెజారిటీ వస్తుందని, పట్టణంలో టీడీపీకి వచ్చే ఆరేడు వేల మెజారిటీని తగ్గించి నాలుగైదు వేల మెజారిటీతో విజయం సాధిస్తామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇలా ఎవరికి వారే గెలుపులపై ధీమాతో ఉన్నారు.

ఒక్కో సర్వే ఒక్కోరకం

పోలింగ్ తర్వాత ఎగ్జిట్ పోల్ అంచనాలతో ఒక్కో సర్వే ఒక్కోరకంగా చెబుతోంది. అత్యధికంగా సర్వేలు మాత్రం టీడీపీ విజయం తథ్యమంటున్నాయి. సోషల్ మీడియాలో పలు సర్వే ఫలితాలు వైరల్ అవుతున్నాయి. ఎవరు గెలిచినా తక్కువ మెజారిటీతో గట్టెక్కే అవకాశం ఉందని కొన్ని సర్వేలు చెబితే.. 56 శాతం ఓట్లతో భారీ ఆధిక్యంతో టీడీపీ విజయం సాధిస్తుందని మరికొన్ని చెబుతున్నాయి. ఇంకొన్ని సర్వేలు వైసీపీ గెలుపును చూపిస్తున్నాయి. గత కొన్ని ఎన్నికల్లో కాస్త అటుఇటు రచ్చితమైన ఫలితాలు అందించిన ఓ సర్వే సంస్థ టీడీపీ వైపు మొగ్గు చూపడంతో ఆ పార్టీ విజయం సాధిస్తుందని నమ్ముతున్నారు.

ఉద్రిక్తం

● ఉప ఎన్నిక ముగిశాక ఇరువర్గాల ఘర్షణ
● టీడీపీ నేత అభిరుచి మధు వాహనంపై దాడి
● గాలిలో కాల్పులు జరిపిన గన్‌మెన్
● సమీక్షిస్తున్న ఎస్పీ గోపినాథ్ జెట్టీ

ఆంధ్రజ్యోతి-కర్నూలు: ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. రికార్డు స్థాయిలో 79.20 శాతం పోలింగ్ జరిగింది. హమ్మయ్య..! అంతా ప్రశాంతంగా జరిగిందని అందరూ ఊపిరి తీసుకున్నారు. 28న ఓట్ల లెక్కింపు కూడా సజావుగా ముగిస్తే చాలని అధికారులు ఆ దిశగా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇంతలో ఉలిక్కిపాటు.. టీడీపీ, వైసీపీ వర్గాలు ఘర్షణకు దిగడంతో పుర జనం ఆందోళనకు గురయ్యారు. ప్రశాంతంగా ఉన్న పట్టణంలో ఏం జరుగుతుందోనని టెన్షన్.. టెన్షన్. పరిస్థితి విషమించకుండా పోలీస్ అధికారులు క్షణాల్లో అప్రమత్తమయ్యారు. ఎస్పీ గోపినాథ్ జెట్టీ ఘటనా స్థలాన్ని పరిశీలించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. పట్టణంలో భారీ పోలీస్ బలగాలను మోహరించారు.

నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా రెండు, మూడు స్వల్ప వాగ్వాద సంఘటనలు మినహా మరెలాంటి అలర్లు జరగలేదు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.సత్యనారాయణ, ఎస్పీ గోపినాథ్ జెట్టీ 255 పోలింగ్ కేంద్రాల్లో పక్కా ప్రణాళికతో పోలింగ్ జరిగేలా చూశారు. అయినా గురువారం టీడీపీ, వైసీపి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రాళ్ల వర్షం కురిసింది. ప్రశాంతమైన పట్టణంలో ఇలాంటి సంఘటనలు ఎటు దారి తీస్తాయోనని వ్యాపార వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

ఘర్షణకు దారి తీసిన పరిస్థితులు

సలీంనగర్‌లోని టీడీపీ మాజీ కౌన్సిలర్ జింపింగ్ బాషా అనారోగ్యంతో మృతి చెందాడు. టీడీపీతో ఆయనకు ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉంది. ఉప ఎన్నికలో ఆయన కుమారుడు క్రియాశీలంగా పని చేశారు. అలాగే శిల్పా సోదరులు టీడీపీలో ఉండగా జింపింగ్ బాషాతో మంచి సంబంధాలు ఉండేవి. ఆయన మరణించాడని తెలిసి వైసీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి తన అనుచరులతో కలిసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లారు. మృతదేహాన్ని సందర్శించి ఆయన తిరిగి వస్తుండగా.. అదే సమయంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అభిరుచి మధు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లారు. అక్కడ శిల్పావర్గీయులు, అభిరుచి మధుల మధ్య మాటలు పెరిగి ఘర్షణకు దారి తీసింది. మధు వాహనంపై శిల్పా వర్గీయులు దాడి చేసి ధ్వంసం చేశారు. అనంతరం ఇరు వర్గాల మధ్య రాళ్ల వర్షం కురిసింది. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. టీడీపీ నాయకుడు మధు ప్రభుత్వ గన్‌మెన్ గాలిలో రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. మధు తన దగ్గరలో ఉన్న కొబ్బరిబోండాల కత్తితో ప్రత్యర్థులపై ఆగ్రహంతో ఊగిపోయారు. ఈలోగా పోలీసులు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించారు. ఎస్పీ గోపినాథ్ జెట్టీ సంఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించి ఘర్షణకు దారి తీసిన పరిస్థితులను సమీక్షించారు. టీడీపీ నాయకుడు మధు ఫిర్యాదు మేరకు మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డితో పాటు 8 మందిపై కేసు నమోదు చేశారు. చేతిలో కత్తి పట్టుకొని తమపై దాడికి ప్రయత్నించాడని మధుపై మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.



టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద భూమా బ్రహ్మానంద రెడ్డి

శిల్పా చక్రపాణిరెడ్డి, మరో ఏడుగురిపై కేసు

టీడీపీ నాయకుడు అభిరుచి మధు తనపై హత్యాయత్నం జరిగిందని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి, వైసీపీ నాయకులు ఆదిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, దేశం సుధాకర్‌రెడ్డి, ఆదిరెడ్డి కుమారుడు జితేంద్రారెడ్డి, నరేంద్రారెడ్డి, కౌన్సిలర్లు జాకీర్ హుసేన్, అనీల్ అమృతరాజ్, కౌన్సిలర్ శోభారాణి భర్త మాబాషాలతో పాటు కొంత మందిపై హత్యాయత్నం కేసును నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

పట్టణంలో టెన్షన్.. టెన్షన్

ఉప ఎన్నికల హడావుడి నుంచి తేరుకొని రోజువారి కార్యక్రమాల్లో నిమగ్నమైన ప్రజలు ఈ ఘర్షణతో ఉలిక్కిపడ్డారు. ఈ సంఘటన ఇంతటితో ఆగిపోతుందా.. మళ్లీ పునరావృతం అవుతుందా..? ఎప్పుడు ఎలాంటి వార్త వినాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు.

భారీగా బలగాల మోహరింపు

వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఊహించని విధంగా ఘర్షణ తలెత్తింది. రాళ్ల వర్షం కురిసింది. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎస్పీ గోపినాథ్ జెట్టీ దగ్గరుండి పరిస్థితిని సమీక్షించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రధాన కూడళ్లతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో భారీ బలగాలను మోహరించారు. అంతేకాకుండా వివిధ పార్టీల నాయకుల ఇళ్ల వద్ద బందో బస్తును పెంచారు. 28న జరిగే కౌంటింగ్ రోజు ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. గురువారం సంఘటనతో పోలీస్ అధికారులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే స్ట్రాంగ్‌రూం ప్రాంతాల్లో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. కౌంటింగ్ రోజు మూడు దశల్లో భద్రతను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

పరామర్శించిన టీడీపీ అభ్యర్థి భూమా

శిల్పా వర్గీయుల హత్యాయత్నానికి గురైన అభిరుచి మధును ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. ఫిర్యాదు చేసేందుకు టూ టౌన్‌కు వచ్చిన మధును కలిసి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ప్రశాంతతకు భంగం కలిగిస్తే వదలం

ఉప ఎన్నికల అనంతరం నంద్యాలలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ ఊహించని పరిణామం. టీడీపీ మాజీ కౌన్సిలర్ జింపింగ్ బాషా కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఇద్దరూ వెళ్లడంతో ఈ సంఘటన జరిగింది. పట్టణంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశాం. వివిధ ప్రాంతాల్లో పారామిలిటరీ బలగాలు, రిజర్వ్‌డ్ పోలీసు బలగాలలు బందోబస్తు నిర్వహిస్తున్నాయి. 28వ తేదీన కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నాం. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలైనా ఉపేక్షించే ప్రసక్తే లేదు. నంద్యాల ఘటనలో ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తాం.

- గోపినాథ్ జెట్టీ, ఎస్పీ, కర్నూలు

మధుకు నేరచరిత్ర ఉంది

● మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): టీడీపీ నేత అభిరుచి మధుకు నేరచరిత్ర ఉందని మాజీ ఎమ్మెల్సీ, వైసీపీ నేత శిల్పా చక్రపాణిరెడ్డి ఆరోపించారు. టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య గురువారం జరిగిన ఘర్షణపై ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో మధు అనుచరులు పట్టణంలో నడిరోడ్డుపై సామాన్య యువకుడిపై దాడి చేసిందుకు ఆయన టీడీపీ సభ్యత్వాన్ని తొలగించాననే అక్కసుతో తనపై దాడి చేశారని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు తాము దూరమని, అలాంటి చరిత్ర మధుకు ఉన్నదని అన్నారు.



ఇంటి వద్ద అనుచరులతో శిల్పా

అభిరుచి మధుపై ఫిర్యాదు: నంద్యాలలోని సూరజ్ హోటల్ సమీపంలో గురువారం జరిగిన ఘర్షణలో శిల్పా చక్రపాణిరెడ్డి వర్గీయులు అభిరుచి మధుపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాత్రి 9.30 గంటల సమయంలో శిల్పా చక్రపాణిరెడ్డి బావమరిది జగదీశ్వరరెడ్డి, వారి న్యాయవాదితో కలిసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి అభిరుచి మధుపై ఫిర్యాదు చేశారు. సూరజ్ హోటల్ వద్ద తమపై మారుణాయుధాలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు. దీంతో అభిరుచి మధుతో పాటు మున్నా, శ్రీను, వేణులపై సెక్షన్ 307, 341, 506 కేసులు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ శేషయ్య తెలిపారు.

చంపాలని వచ్చారు: మధు



టూ టౌన్ స్టేషన్ వద్ద అభిరుచి మధు

శిల్పా, అనుచరులు పక్కా ప్లానింగ్‌తో నాపై హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నా వద్ద ఉన్నాయి. దారి మధ్యలో చిచ్చుపెట్టి దాడి చేశారు. నా కారు అద్దాలను బండలతో బాది పగలగొట్టారు. రాడ్లు, కర్రలతో నాపై, నా అనుచరులపై దాడి చేశారు. ఆత్మరక్షణ కోసం సమీపంలోని టెంకాయల కత్తిని తీసుకున్నాను. పరిస్థితి తీవ్రంగా ఉండటంతో నా గన్‌మెన్ గాలిలో రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశాను.

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. 'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between ________
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. What is "Repo"?
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. What is "Reverse Repo" ?
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. When Economic Survey Vol.2 was released?
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. Insolvency and Bankruptcy Code (2016) aims at what?
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. 86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large borrowers?
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. In the abbreviation WALR, the letter W stands for what?
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

22. Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. Who are eligible to issue CPs (Commercial Papers)?
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		7) b	12) a	17) a	22) d
		8) c	13) d	18) b	23) d
1) d	4) b	9) a	14) b	19) b	24) b
2) b	5) c	10) a	15) c	20) b	25) c
3) c	6) d	11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఏ/ ఎస్ఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్‌ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారొ ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్‌ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోర్
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

'18 గ్రామాల్లో అవెన్యూ ప్లాంటేషన్ లక్ష్యం'

చాగలమర్రి: మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏపీఎం రాజశేఖర్ తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 11 గ్రామ పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టామని, ఆయా గ్రామాలలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటించామని తెలిపారు. మిగిలిన 7 గ్రామ పంచాయతీల్లో కూడా అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 250 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఘనంగా విశ్వ బంధుత్వ దినోత్సవం



ప్రకాష్ మణిదాది చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఓంశాంతి సభ్యులు

చాగలమర్రి: మండల కేంద్రంలోని ఓంశాంతి భవనంలో గురువారం విశ్వబంధుత్వ దినోత్సవాన్ని ఓంశాంతి సభ్యులు, మహిళలు ఘనంగా నిర్వహించారు. బ్రహ్మకుమారి ఈశ్వరీ విశ్వవిద్యాలయ సంస్థ అధ్యక్షురాలు ప్రకాష్ మణి దాది 10వ పుణ్యస్మృతి దినం సందర్భంగా విశ్వబంధుత్వ దినాన్ని నిర్వహించినట్లు ప్రొద్దుటూరుకు చెందిన ఓంశాంతి కన్వీనర్ శాంతిబెహన్‌జీ తెలిపారు. ప్రకాష్ మణిదాది చిత్రపటానికి ఓంశాంతి సభ్యులు చిత్రపటానికి నివాళి అర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఓంశాంతి కేంద్రాలలో విశ్వబంధుత్వ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 131 దేశాలలో ఈ సంస్థలను ఏర్పాటు చేయడానికి ఆమె కృషి చేశారని తెలిపారు.

వర్షం కోసం హుసేనయ్యస్వామికి పూజలు

రుద్రవరం: నల్లమల అటవీ తీరంలో కొలువుదీరిన గుమ్మకొండ హుసేనయ్యస్వామికి గురువారం వర్షం కోసం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వర్షం కురిపించాలని కోరుకున్నారు. జెండాలు పూజించి స్వామికి సమర్పించారు.



పూజలు చేస్తున్న భక్తులు

శిల్పాపై దాడి అమానుషం: గంగుల

ఆళ్లగడ్డ: మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిపై నంద్యాల టీడీపీ నాయకుడు అభిరుచి మధు దాడి చేయటం అమానుషమని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ యువ నాయకుడు గంగుల బిజేంద్రారెడ్డి గురువారం తీవ్రంగా ఖండించారు. నంద్యాల పట్టణంలోని డీలర్ ఉసేన్‌బాషా మృతి చెందటంతో సంతాపం తెలిపేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్సీ వాహనాన్ని అటకాయించి అతడిపై కాల్పులు జరపటం టీడీపీ నాయకుల దౌర్జన్యానికి నిదర్శనమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను కోరారు.

'విద్యా ప్రమాణాల మెరుగునకు కృషి'

శిరివెళ్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో మహబూబ్‌బాషా సూచించారు. మండలంలోని కామినేని పల్లె పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. 5వ తరగతిలోని విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన అమలును పర్యవేక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పర్యవేక్షించారు. అనంతరం శిరివెళ్లలోని ఉర్దూ బాలికల పాఠశాలను పరిశీలించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు చదువుతున్న చోటే వారి ఆధార్ వివరాలను నమోదు చేయాలని ఎంఈవో మహబూబ్‌బాషా సూచించారు. కొందరు విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు వెళ్తుంటే వారి ఆధార్ వివరాలను కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



విద్యా సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో

నేడు వినాయక చవితి

- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- ప్రశాంతంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీ పిలుపు

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలో గణేశ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

శిరివెళ్లలో..

వినాయక చవితిని పురస్కరించుకొని శిరివెళ్ల, యర్రగుంట్ల, గోవిందపల్లె తదితర గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నద్ధమయ్యారు. గ్రామాల్లో మండపాలను నిర్మించి వినాయక విగ్రహాలను కొలువుదీర్చేందుకు ఏర్పాట్లు చేశారు.

ఉయ్యాలవాడలో..

మండలంలోని అన్ని గ్రామాలలో 44 వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతిని ఇచ్చామని ఎస్ఐ నిరంజన్‌రెడ్డి గురువారం తెలిపారు. శుక్రవారం నిర్వహించే వినాయక ఉత్సవాలను గ్రామాల్లో ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సూచించారు. అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

దొర్నిపాడులో..

వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ రామ్మోహన్‌రెడ్డి సూచించారు. విగ్రహాల పోలీసుల అనుమతి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.అలాగే వినాయక మండపాల వద్ద విద్యుత్ సరఫరా విషయంలో విద్యుత్ అధికారుల అనుమతి తీసుకోవాలని తెలిపారు.

చాగలమర్రిలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల కేంద్రంలో విగ్రహాలను అయ్యవస్వామి ఆలయం నుంచి శుక్రవారం ఊరేగించి మండపాలలో కొలువుదీర్చనున్నారు.



రేపు మండల స్థాయి

కబడ్డీ పోటీలు

రుద్రవరం: రుద్రవరం ఆదర్శ పాఠశాలలో శనివారం బాలబాలికలకు మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్ గురువారం తెలిపారు. క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాలను పురస్కరించుకొని క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

రూ.1.25 కోట్లతో పనులు

- టీజీపీ ఏఈ సుదర్శన్

చాగలమర్రి: మండలంలో రూ.1.25 కోట్లతో మెటల్, గ్రావెల్ రోడ్డు పనులు చేపటినట్లు టీజీపీ ఏఈ సుదర్శన్ తెలిపారు. గురువారం టీజీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చిన్నవంగలి గ్రామం నుంచి టీజీపీ ప్రధాన కాలువ రేకుల బ్రిడ్జి వరకు రూ.90 లక్షలతో మెటల్ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. చిన్నవంగలి నుంచి 4.9 కి.మీ. వరకు మెటల్, గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభించామని తెలిపారు. 30 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. చింతల చెరువు గ్రామం నుంచి భైరవ గుండాల టీజీపీ కాలువ వరకు రూ.35 లక్షలతో మెటల్ రోడ్డు పనులకు నిధులు మంజూరయ్యాయని అన్నారు. 3 కి.మీ రోడ్డు పనులు ఈ నిధులతో చేపడుతున్నామని తెలిపారు.

'ఓడీఎఫ్ గ్రామాలలో వంద శాతం మరుగుదొడ్లు'

చాగలమర్రి: మండలంలోని ఓడీఎఫ్ గ్రామాలలో వంద శాతం మరుగుదొడ్లు లక్ష్యాన్ని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్దారెడ్డి తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 10 గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా గుర్తించినట్లు తెలిపారు. ముందుగా మల్లేవేముల, చింతలచెరువు, తోడెండ్లపల్లె గ్రామాల్లో మరుగుదొడ్ల పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు ఆయా గ్రామాలలో 126 మరుగుదొడ్ల పనులను అక్టోబర్ 2 నాటికి పూర్తి చేసి లక్ష్యాన్ని సాధించేందుకు లబ్ధిదారులను కోరుతున్నామని తెలిపారు. మరుగుదొడ్ల పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తామని తెలిపారు.

'మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లు'



మాట్లాడుతున్న ఎంఈవో హుసేన్ సాహెబ్

రుద్రవరం: ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు ఎంఈవో హుసేన్ సాహెబ్ తెలిపారు. ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈవో గురువారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న భారత్‌గ్యాస్, ఇతర ఏజెన్సీల ద్వారా గ్యాస్ కనెక్షన్లు స్వీకరించాలని సూచించారు. ఇకపై మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు వారానికి ఒకసారి కోడి గుడ్లు సరఫరా చేయాలని ప్రధానోపాధ్యాయులు ఎంఈవో దృష్టికి తీసుకొచ్చారు. గతంలో రెండు వారాలకు ఒకసారి కోడి గుడ్లు ఒకే సారి దిగుమతి చేసేవారని అన్నారు. ఇలా చేయటంతో వారం దాటి పోతేనే కోడి గుడ్లు చెడి పోతున్నాయని ఎంఈవో దృష్టికి తీసుకొచ్చారు. ఎంఈవో స్పందించి కోడి గుడ్ల కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

వైభవంగా సాయినాథ కుంభాభిషేకం

చాగలమర్రి: మండల కేంద్రంలోని సాయినాథ మందిరంలో గురువారం కుంభాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం సాయినాథుడిని పల్లకిలో ఊరేగించారు. ప్రత్యేక హారతులు పట్టారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు జనార్దన, లక్ష్మీనారాయణ, నాగభూషణం, వినయ్‌కుమార్, రమణ, సంజీవ, సుధాకర్‌రెడ్డి, రఘురామ్, మహిళలు పాల్గొన్నారు.

'రికార్డులను సక్రమంగా నిర్వహించాలి'

చాగలమర్రి: ఉపాధి పనుల రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీలత సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎఫ్ఏ, టీఏల సమావేశం నిర్వహించారు. 2016-17 సంవత్సరానికి చేపట్టిన పనులపై మస్టర్లను తయారు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. లక్ష్యాలను అధిగమించక పోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఏపీవో రాముసుబ్బయ్య, వెలుగు ఏపీఎం ఎస్.రాజశేఖర్, ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

భారీ వర్షం.. వీధులు జలమయం

చాగలమర్రి: మండల కేంద్రంలో గురువారం తెల్లవారు జాము నుంచి కుండపోత వర్షం కురిసింది. పాతబస్టాండు సమీపంలోని మాళివీధి, గుంత పాలెం, ముత్యాలపాడు బస్టాండు రహదారులు జలమయమయ్యాయి. బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాల, సెయింట్ ఆన్స్ పాఠశాల ప్రాంగణాలు వర్షపు నీటితో జలమయమయ్యాయి.



కాలనీలో నిలిచిన వర్షపు నీరు

ఆంధ్రజ్యోతి
13
ఆళ్లగడ్డ
కర్నూలు। శుక్రవారం 25 ఆగస్టు 2017
ఆళ్లగడ్డ। రుద్రవరం। చాగలమర్రి। శిరివెళ్ల। ఉయ్యాలవాడ। దొర్నిపాడు

'ఉత్సవాలను జయప్రదం చేయాలి'

చాగలమర్రి: గణేశ్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షుడు గుత్తి నరసింహులు పిలుపునిచ్చారు. విగ్రహాలను అయ్యప్ప ఆలయం నుంచి పండుగ రోజు సాయంత్రం పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించి ఆయా ప్రదేశాలలో కొలువుదీరుస్తామని తెలిపారు. వినాయక చవితిని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ మోహన్‌రెడ్డి ప్రజలకు సూచించారు. విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు.

ప్రైవేటు విద్యా సంస్థల బంద్

చాగలమర్రి: మండలంలోని ప్రైవేటు విద్యా సంస్థలు గురువారం బంద్ పాటించాయి. జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై విద్యార్థి సంఘాల దాడికి నిరసనగా ఈ బంద్ చేపట్టినట్లు మండల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు మల్లికార్జున, సుదర్శన్‌రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య అధ్యక్షుడిపై కొన్ని విద్యార్థి సంఘాలు దాడులకు పాల్పడటం తగదన్నారు. ఇక ముందు ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులను వారు కోరారు. విదార్థి సంఘాలు దాడులు చేస్తుండడంతో ప్రైవేటు యాజమన్యాలు అభద్రతా భావంతో ఉన్నాయన్నారు.

సర్వే వేగవంతం: ఈవోపీఆర్డీ

చాగలమర్రి: పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే పనులను వేగవంతం చేసినట్లు ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో 13,649 కుటుంబాలకు గాను 4,671 కుటుంబాలకు సంబంధించిన పక్కా గృహాలను జియోట్యాగ్ చేసి కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు 34.22 శాతం కుటుంబ సర్వే పూర్తయిందని తెలిపారు. ప్రజలు సర్వేకు సహకరించాలని ఆయన కోరారు.

తగ్గిన సీడు వరి సాగు

- 8 ఎకరాల్లో మాత్రమే సాగు
- వాతావరణ పరిస్థితులే కారణం
- రబీలో పెరిగే అవకాశం



ఆళ్లగడ్డ: వ్యవసాయ సబ్ డివిజన్‌లో సీడు వరి పంట సాగు గణనీయంగా తగ్గింది. ఈ పంటను సీడు వరి కంపెనీలు పోటీ పడి రైతులను ప్రొత్సహించేవి. అయితే పంటకు వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవటంతో రైతులు సాగు చేయటం లేదు. రెండుమూడేళ్ల కిందట రైతులు సీడు వరి పంట సాగుపై ఆసక్తి చూపేవారు. ఈ పంటపై వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవటంతో పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోయేవారు.

ఎకరాకు 8 క్వింటాళ్ల దిగుబడి దిగుబడి .

సీడు వరి పంటపై ఎకరాకు ఎనిమిది క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఈ పంట విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలు క్వింటాకు రూ. 12 వేలు చెల్లిస్తారు. ఒక వేళ పంట దిగుబడి తగ్గితే ఎకరాకు 5 క్వింటాళ్లకు రైతుకు కంపెనీ చెల్లిస్తుంది. ఈ పంట సాగు శ్రమతో కూడుకున్నది కావటంతో రైతులు ముందుకు రావటం లేదు. వ్యవసాయ సబ్ డివిజన్‌లోని 5 మండలాల్లో కేవలం 8 ఎకరాల్లో మాత్రమే సీడు వరి పంటను రైతులు సాగు చేశారు.

రబీలో పెరగనున్న సీడు వరి పంట సాగు విస్తీర్ణం

వ్యవసాయ సబ్ డివిజన్‌లో రబీ సీజన్ సీడు వరి పంట సాగు విస్తీర్ణం పెరగనుంది. ఈ సీజన్‌లో వాతావరణ పరిస్థితులు పంటకు అనుకూలించడంతో సాగు విస్తీర్ణం పెరగుతుంది.

వరి పంటపై ఎకరాకు 40 బస్తాలు దిగుబడి

కేసీ, చెరువుల కింద సాగు చేసే వరి పంటపై ఎకరాకు 40 బస్తాలు(70కేజీలు) దిగుబడిని రైతులు సాధిస్తారు. బస్తా ధర రూ. 1.200 ప్రకారం 40 బస్తాలకు రూ. 48వేలు వస్తుంది. అదే సీడు వరి పంట ఎకరాకు 8 క్వింటాళ్ల (బస్తా 100 కిలోలు) దిగుబడి సాధిస్తే ఎకరాకు రూ.60 వేలు వస్తుంది. సీడు వరి పంటకు వాతావరణం అనుకూలిస్తే మంచి లాభాలు పొందవచ్చు.

బోరు బావిపైనే ఆధారం



పంట ఎకరాకు 8 బస్తాలు దిగుబడి వస్తుందని కంపెనీ వారు చెప్పారు. ఒక వేళ రాకుంటే ఎకరాకు 5 బస్తాలకు రూ. 12వేలతో డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. ఈ పంట సాగుకు బోరు బావి తప్పని సరి. మామూలు వరికి, సీడు వరి పంట సాగుకు పంట దిగుబడిలో, రేటులో అన్ని తేడాలున్నాయి.

-సుబ్బారాయుడు, ఆళ్లగడ్డ

కర్నూలు సోనా వైపు మొగ్గు



సీడు వరి పంట సాగు గణనీయంగా తగ్గింది. ఈ పంట దిగుబడికి వాతావరణం అనుకూలించాలి. గతంలో ఈ పంట 2 వేల ఎకరాల్లో సాగు అయ్యేది. ప్రస్తుతం నామమాత్రంగా సాగు అవుతోంది. ఈ పంటకు వాతావరణం అనుకూలించటంతో పాటు శ్రమతో కూడుకున్నది కావటంతో రైతులు సాగు చేసేందుకు ఉత్సాహం చూపటం లేదు. ఈ పంట సాగుకు బదులు కర్నూలు సోనా వరి పంటను రైతులు సాగు చేసుకుంటున్నారు.

- ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఏవో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం

రామకృష్ణ నాయక్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్



రుద్రవరం: మండలంలోని 20 పంచాయతీల ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ నాయక్ అన్నారు. పబ్లిక్ కొళాయిల వద్ద నీరు నిలువ ఉండకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించినట్లు తెలిపారు. వాటర్ ట్యాంకులను 15 రోజులకు ఒక సారి నెలకు రెండు విడతలుగా క్లోరినేషన్ చేయిస్తున్నామని తెలిపారు. పైపులైన్లకు లీకేజీలుంటే వెంటనే మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మరిన్ని వివరాలు..

ప్ర: వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయిస్తున్నారా?

జ: నెలకు రెండు విడతలుగా క్లోరినేషన్ చేస్తున్నాం.

ప్ర: మినీ వాటర్ ట్యాంకుల వద్ద మురుగు నీరు నిల్వ ఉంటోంది కదా? ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.

జ: నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటాం.

ప్ర: భూగర్భ జలాలు పెరిగాయా?

జ: భూగర్భ జలాలు ఇప్పుడిపుడే కాస్త మెరుగు పడ్డాయి?

ప్ర: చేతి పంపులు ఎన్ని పని చేస్తున్నాయి?

జ: మండలంలోని 20 పంచాయతీల్లో 218 చేతి పంపులుండగా ఇందులో 184 పని చేస్తున్నాయి.

ప్ర: పైపు లైను లీకేజీల గురించి అధికారులు పట్టించుకోవటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి కదా?

జ: ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయిస్తున్నాం.

ప్ర: హరినగరం మంచి నీటి పథకం నుంచి ఎన్ని గ్రామాలకు రక్షిత మంచి నీరు అందుతోంది?

జ: హరినగరం, నరసాపురం, ఆళ్లగడ్డ, పడకండ్ల గ్రామాలకు అందుతున్నది.

ప్ర: మినీ వాటర్ ట్యాంకులను శుభ్రం చేస్తున్నారా?

జ: ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తునే ఉన్నాం.

చెన్నకేశవ, సంజీవరాయ హుండీల లెక్కింపు

చాగలమర్రి: మల్లేవేముల గ్రామ సమీపంలోని సంజీవరాయ, చెన్నకేశవ స్వామి ఆలయాల హుండీలను గురువారం ఆలయ ఇన్‌స్పెక్టర్ రమణ, ఈవో మద్దిలేటి ఆధ్వర్యంలో లెక్కించారు. వారు మాట్లాడుతూ హుండీద్వారా రూ.7.84 లక్షల ఆదాయం వచ్చిందని తెలిపారు. 5 నెలలకు సంబంధించిన హుండీ కానుకల లెక్కింపును చేసినట్లు తెలిపారు. గతంలో కంటే హుండీ ఆదాయం పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విశ్వనాథ్‌రెడ్డి, జయదేవరెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బిరెడ్డి, ప్రధాన అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

ప్రీతిబాయి కోసం కొవ్వొత్తుల ప్రదర్శన

ఆళ్లగడ్డ: జిల్లా కేంద్రంలోని కట్టమంచి పాఠశాలలో అనుమానాస్పదంగా మరణించిన ప్రీతిబాయి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. నాయకులు ధనుంజయుడు, రఫి, చిన్న మాట్లాడుతూ విద్యార్థిని హత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలకు వ్యతిరేకంగా ధర్నాలు, బంద్‌లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకులు ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ విధానాలను ఏ మేరకు పాటిస్తున్నారని వారు ప్రశ్నించారు. న్యాయం జరిగేదాకా పోరాడతామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రాము, ఇంతియాజ్, హరిష్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన

'రేపటి నుంచి గాలికుంటు వ్యాధికి టీకాలు'

రుద్రవరం: మండలంలోని 20 పంచాయతీల పరిధిలో శనివారం నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు గాలికుంటువ్యాధికి టీకాలు వేయటానికి ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పశువైద్య శాఖ ఉప సంచాలకుడు వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. మండలంలో 39,986 మేకలు, 25,146 గొర్రెలు ఉన్నాయని తెలిపారు. ప్రతి గొర్రెలు, మేకల యజమానులు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు సక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	ఆనందో బ్రహ్మ
భవాని:	అర్జున్‌రెడ్డి
శ్రీరామ మినీ:	మాయన్మార్
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	ఫిదా

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	30
బంగాళాదుంప	25
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	30
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	40
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	25
చిక్కుడు కాయలు	40
అల్లం	80

శుక్రవారం 25 ఆగస్టు 2017

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు, సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

శనివారం 26 ఆగస్టు 2017

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకుంటారు. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలకు అనుకూలం. క్లెయిములు మంజూరవుతాయి. యోగధ్యానాలపై దృష్టి పెడతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బదిలీలు, సీట్ల మార్పిడి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. హోటల్, క్యాటరింగ్, ఔషధ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): విద్యారులు లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వాయిదా పడుతున్న ఆర్థిక వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇల్లు మార్పు, స్థలసేకరణకు నిధులు సర్దుబాటవుతాయి. గృహరుణాలు మంజూరుకు, వాయిదాల చెల్లింపులకు అనుకూలం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. సోదరీసోదరుల విషయాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూలం. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. మొండి బకాయిలు వసూలవుతాయి. గతంలో మీరు చేసిన కృషికి ఫలితం అందుకుంటారు. ఫొటోగ్రఫీ, గ్రానైట్, మత్స్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన వ్యవహారాల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. యూనియన్లు, సహకార సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పూర్వానుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తిపరమైన చర్చలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రూ. 45.32 కోట్ల పంటనష్ట పరిహారం విడుదల

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో 2015లో వర్షాభావం వల్ల పంటనష్టం జరిగిన 40 మండలాల్లోని రైతులకు అందాల్సిన పెండింగ్ పరిహారం రూ. 45.32 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రైతులు ఈ పరిహారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నారు. 2015లో 40 మండలాలకు ప్రభుత్వం 3.48 లక్షల మంది రైతులకు 277.57 కోట్ల పరిహారాన్ని మంజూరు చేసింది. ట్రెజరీ అధికారుల నిర్లక్ష్యం వల్ల 25 వేల మంది రైతులకు సంబంధించిన రూ. 45.32 కోట్లు బ్యాంకులకు జమకాలేదు. కాలపరిమితి ముగిసి ఈ నిధులు వెనక్కి వెళ్లాయి. 2014, 2016 సంవత్సరాల్లో పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారాన్ని అందజేసి తమకు మాత్రం ఎందుకు జాప్యం చేస్తున్నారని 2015లో పంటలు నష్టపోయిన రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. రైతులకు జరిగిన అన్యాయంపై ఆంధ్రజ్యోతిలో జూన్ 30వ తేదీన ప్రధాన శీర్షికతో కథనం ప్రచురితమైంది. జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ ఆ కథనాన్ని జత చేసి కమిషనర్‌కు నివేదిక పంపించారు. రెండ్రు రోజుల కిందట పెండింగ్ పంట నష్టపరిహారం నిధులను విడుదల చేస్తూ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పరిహారాన్ని వెంటనే రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని ఆ ఉత్తర్వుల్లో ఆదేశించారు.

సబ్ డివిజన్ వారీగా విడుదలైన పంట నష్టపరిహారం

సబ్‌డివిజన్	మంజూరైన నష్టపరిహారం
కర్నూలు	2,82,86,737
డోన్	22,72,14,053
నందికొట్కూరు	1,60,24,995
ఆత్మకూరు	23,10,725
నంద్యాల	1,06,98,987
ఆళ్లగడ్డ	22,97,564
కోయిలకుంట్ల	12,81,664
ఆదోని	4,56,01,065
ఎమ్మిగనూరు	4,95,45,414
ఆలూరు	72,14,796
పత్తికొండ	8,08,72,141
మొత్తం :	రూ. 45,32,46,014

'విద్యార్థులందరికీ ఫీజులు, ఉపకార వేతనాలు అందాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): కళాశాలలో చేరిన అర్హులైన ప్రతి విద్యార్థికీ ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు అందేలా కళాశాలల ప్రిన్సిపాళ్లు చూడాలని జిల్లా వృత్తివిద్యా అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆర్‌ఐవో వై. పరమేశ్వర రెడ్డి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాళ్లకు జన్మభూమి, ఆన్‌లైన్ అడ్మిషన్లపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీవీఈవో సుబ్రహ్మణేశ్వరరావు, ఆర్‌ఐవో పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ అడ్మిషన్‌తో పాటే జ్ఞానభూమి వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలకోసం దరఖాస్తులను పంపాలని కళాశాలల ప్రధానాచార్యులకు తెలిపారు. డిజిటలైజేషన్‌తో పాటు విద్యార్థులు ఈ సిగ్నేచర్, ఆధార్ అడిటేషన్ కూడా నమోదు చేయాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం 75 ఉంటేనే ఫీజులు, ఉపకార వేతనాలు వస్తాయన్నారు.

ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ బీసీ, ఎస్టీ సంక్షేమ శాఖ, మైనార్టీ అధికారులు, అన్ని కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

'ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి'

కర్నూలు(ఎడ్యుకేషన్): 2017-18 విద్యా సంవత్సరానికిగాను జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో మొదటి, రెండో విడతల కౌన్సెలింగ్‌లో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేయడానికి 3వ విడత అడ్మిషన్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ప్రైవేటు ఐటీఐ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఆదినారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసైన ఆసక్తి గల అభ్యర్థులు ఈ అ వకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 28లోగా దరఖాస్తుల కోసం సమీపంలోని ఐటీఐల్లో సంప్రదించాలని అన్నారు.

ఎన్‌టీఎస్‌ఈ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు(ఎడ్యుకేషన్): రాష్ట్రంలో నవంబరు 5న జరిగే నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్‌ఈ లెవల్-1) పరీక్షకు 10వ తరగతి విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రుసుం రూ.200 చలానా రూపంలో తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులకు సెప్టెంబరు 18 వరకు, చలానాలు కట్టేందుకు ఈ నెల 20వతేదీ వరకు గడువు ఉందన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	216	2001	4858
ఉల్లి	9097	1310	2010
శనగ	1	3000	3000
కందులు	15	3000	3492
మొక్కజొన్న	9	1250	1250


ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(కింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
పత్తి	538	4188	5623
వేరుశనగ	338	2601	4939
ఆముదం	16	3900	4201

కర్నూలు సినిమా గైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: అర్జున్ రెడ్డి, ఫిదా, ఆనందో బ్రహ్మ, జయ జానకి నాయక, విజన్, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** వీఐపీ -2, విజన్, ఆనందో బ్రహ్మ, **భరత్ కాంప్లెక్స్:** లై, ఎ జెంటిల్‌మన్, ప్రతీకారం **విక్టరీ:** డీజే

వినాయక చవితి శుభాకాంక్షలు



టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.



మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.





ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



ముస్తాబైన శ్రీశైల ఆలయం



విద్యుత్ దీపాలంకరణలో సాక్షిగణపతి ఆలయం

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రం వినాయకచవితి నవరాత్రోత్సవాలకు ముస్తాబైంది. భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉభయ దేవాలయాతోపాటు సాక్షిగణపతి ఆలయాన్ని విద్యుత్ దీపాలు, వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణంలోని నాగులకట్ట వద్ద మృత్తికా వినాయకుడికి ప్రత్యేక వేదిక ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలోని సాలమండపాలు, త్రిఫల వృక్షం, నవబ్రహ్మ ఆలయ మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పుష్పతోరణాలు ఏర్పాటు చేశారు. ఆలయ అలంకరణకు 2వేల కేజీలకు పైగా బంతి, చేమంతి, కార్నేషన్, గ్లాడియోలస్, జబ్రాస్, ఆర్కిట్స్, ఆస్పర్గాస్, గులాబీ తదితర పుష్పాలను వినియోగించారు.





పుష్పతోరణాలతో ప్రధాన ఆలయం

కుంగిన సిమెంట్ కట్టడం

- సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పొంచి ఉన్న ప్రమాదం
- కూలేందుకు సిద్ధంగా ఉన్న ధ్వజస్తంభం

శిరివెళ్ల: సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముందు భాగంలో శ్రీకృష్ణదేవరాయ కాలంలో నిర్మించిన రాతి కట్టడం ఇటీవల కుంగిపోయి రాళ్లు లోయలో పడిపోయాయి. ఆలయం ఎదుట ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్మించిన సిమెంట్ కట్టడం గురువారం కుంగిపోయింది. పెద్ద పెద్ద బండరాళ్లతో నిర్మించిన కట్టడం కుంగి పోవటంతో సిమెంట్ కట్టడానికి ఎలాంటి ఆసరా లేకపోవటంతో కుంగిపోయింది. దీంతో ఆలయానికి పెను ప్రమాదం పొంచి ఉంది. సిమెంట్ కట్టడం మొత్తం కుంగిపోవటంతో ధ్వజస్తంభం కూడా కూలే పరిస్థితి ఏర్పడింది. సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ప్రమాదం పొంచి ఉండటంతో భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఆలయ అర్చకులు ఈవో జనార్దన్ దృష్టికి తీసుకెళ్లారు.



ఆలయం ముందు భాగంలో విరిగిన సిమెంట్ కట్టడం

రూ.10 లక్షలతో రక్షణ గోడ నిర్మాణానికి అనుమతులు

నంద్యాల-గిద్దలూరు రహదారిలోని సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద రూ.10 లక్షలతో రక్షణ గోడ నిర్మించేందుకు టెక్నికల్, అడ్మినిస్ట్రేషన్ అనుమతులు మంజూరయ్యాయి. ఆలయ భద్రత దృష్ట్యా రక్షణ గోడను పటిష్టంగా నిర్మించేందుకు దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. అధికారులు ఆలయాన్ని పరిశీలించి రూ.10 లక్షలు వ్యయంతో రక్షణ గోడను నిర్మించేందుకు జూన్‌లో టెక్నికల్ అనుమతులు ఇచ్చారు. త్వరలో పటిష్టమైన రక్షణ గోడ నిర్మిస్తాం.

\- జనార్దన్, ఈవో



పవిత్ర మాలలకు ప్రత్యేక పూజలు

ఆళ్లగడ్డ: తూర్పుగోదావరి జిల్లాలోని అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి పవిత్రోత్సవాలకు వినియోగించే పవిత్ర మాలలను అహోబిలం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ తెలిపారు. గురువారం పవిత్రమాలలకు పూజలు చేసి అనంతరం అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంద్రమహా దేశికన్‌కు చూపించి అంతర్వేది అర్చకులు శ్రీనివాసకిరణ్, స్థానాచార్యులు వి.రామరంగాచార్యులచే అంతర్వేదికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. అంతర్వేది పవిత్రోత్సవాలకు అహోబిలంలోని మూలవిరాట్ నుంచి ప్రతి ఏడాది పవిత్రాలను పంపించటం ఆనవాయితీ అని అర్చకులు వివరించారు.



పవిత్రాలను ఆశీర్వదిస్తున్న పీఠాధిపతి

'2021 నాటికి 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం'

కర్నూలు(అగ్రికల్చర్): 2021 నాటికి జిల్లాలో 5 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రైతు సాధికార సంస్థ సలహాదారు, రిటైర్డ్ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయకుమార్ అన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయం ప్రగతిని సీమెట్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి భాస్కర్ అగర్వాల్‌తో కలిసి డోన్ మండలంలోని ఎర్రగుంట్లలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో మాట్లాడారు. అనంతరం వారు కర్నూలు స్టేట్ గెస్ట్ హౌస్‌లో జిల్లాలో వ్యవసాయ పరిస్థితులను కలెక్టర్ సత్యనారాయణ, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, ఏడీఏ రమణారెడ్డి, ఏవో అశోక్‌కుమార్‌రెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చర్చించారు.

● పర్యావరణ హితం



మట్టి వినాయక ప్రతిమల పంపిణీ చేస్తున్న పతంజలి యోగా, భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు

వినాయక చవితి పర్యావరణహితంగా జరుపుకునేందుకు జిల్లా ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, విష రసాయనాలతో తయారైన విగ్రహాలతో జరిగే నష్టంపై చైతన్యవంతులయ్యారు. వివిధ ప్రాంతాల్లో ఉచితంగా అందజేస్తున్న, తక్కువ ధరలకు లభిస్తున్న మట్టి విగ్రహాలు కొనేవారి సంఖ్య ఈ ఏడాది బాగా పెరిగింది. కర్నూలు నగరంలో పతంజలి యోగా, భారత్ వికాస్ పరిషత్, గణేశ మహోత్సవ కేంద్ర సమితి, కర్నూలు పద్మశాల సంఘం, మాంటిస్సోరి గురుకుల పాఠశాల తదితరుల ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

- కర్నూలు కల్చరల్.



మాంటిస్సోరి గురుకుల్ విద్యార్థులు రూపొందించిన మట్టి విగ్రహాలు

మట్టి వినాయకులనే ప్రతిష్ఠిద్దాం

- 1500 మట్టి విగ్రహాలు అందించడం అభినందనీయం
- పీఠాధిపతి మరిరాచోటిస్వామి

ఆదోని(అగ్రికల్చర్): పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజిద్దామని చౌకి మఠం బోళ బసవేశ్వర స్వామి, కమ్మరచేడు వెంగమాంబ అవ్వ, కల్లుమఠం మరిరాచోటి స్వామి అన్నారు. గురువారం వీరశైవ కల్యాణ మండపంలో ఆర్ఆర్‌జీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.తిమ్మనగౌడ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఠాధిపతి హాజరై విగ్రహాలను అందజేశారు. ముందుగా విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథులను కాలుష్య రహిత పద్ధతుల్లో తయారు చేసుకొని పూజించడమే ఉత్తమ మార్గమని అన్నారు. గత ఐదేళ్లుగా మట్టి విగ్రహాలను అందించడానికి ముందుకు వచ్చిన ఆర్ఆర్‌జీ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిమ్మన్నగౌడ్ కృషి అభినందనీయమని అన్నారు.



మట్టి వినాయక విగ్రహాల కోసం వచ్చిన మహిళలు (ఇన్‌సెట్) విగ్రహాలను అందిస్తున్న పీఠాధిపతి

జయహో గణనాయకా..!

నేడు వినాయక చవితి
జిల్లాలో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

కర్నూలు(కల్చరల్): విఘ్న నాయకుడు వినాయకుడు.. ఆయన పుట్టిన రోజు వేడుకే వినాయక చవితి. శుక్రవారం ఆ పర్వదినం. జిల్లా వ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా నిర్వహించనున్నారు. నవరాత్రి ఉత్సవాలు కూడా శుక్రవారం నుంచే మొదలవుతాయి. అన్ని పట్టణాల్లో ఇప్పటికే మంటపాలు సిద్ధం చేశారు.

దండాలయ్యా.. ఉండ్రాలయ్యా

ఆబాలగోపాలానికి అత్యంత ప్రీతిపాత్రుడైన పార్వతీ నందనుడు హస్తా నక్షత్రం, కన్యా రాశిలో జన్మించాడు. ఆయన బుధ గ్రహానికి అధిపతి. లేత ఆకుపచ్చ వర్ణంతో శోభిల్లుతుంటాడు. అందుకు వినాయకునికి పత్రి పూజ అంటే చాలా ఇష్టం. భాద్రపద మాసంలో వర్షాలు విరివిగా కురియడంతో కుడుములు, ఉండ్రాళ్లు తేలిగ్గా జీర్ణం అవుతాయి. కనుక వాటిని గణేశుడికి నైవేద్యంగా సమర్పిస్తారు. 'గం'అనే బీజాక్షరం గణపతి రూపం. ఇది బుద్ధి, జ్ఞానదాయకం. 'ఓం గం గణపతయేనమః' అనేది గణపతి ఏకాక్షర మంత్రం. గణపతి మొదట తల్లితో, తర్వాత తండ్రితో ప్రాణ ప్రతిష్ఠ చేయబడిన వాడు, కనుకనే ఆయనకు వరిపిండితో నివేదన చేయాలంటారు. గణపతిని చిన్న పిల్లల దేవుడన్నారు. బాలగ్రహాలు, దుష్ట గ్రహాలు ఈయనను పూజించే పిల్లలను పీడించవని ప్రతీతి. ఏలినాటి శని, అష్టమ శని వగైరా దోషాలుపోయి, జాతకం బాగుపడాలంటే ప్రతి ఏటా భాద్రపద శుద్ధ చవితి నాడు గణపతిని తప్పనిసరిగా పూజించాలి.

ఓంకార రూపుడు గణ నాయకుడు



ఓంకార స్వరూపుడిగా గణపతిని వేదాలు వర్ణించాయి. ఓం ప్రణవాక్షరంలోని 'అ'కారం గణపతి చరణాలుగానూ, 'ఉ'కారం ఉదరం(పొట్ట)గానూ, 'మ'కారం శివహరులను స్మరించే లింగాకారంగానూ పేర్కొన్నారు. అందుకే ఆ స్వామి ఆకారానికి అంత వైశిష్ట్యం ఉంది. ప్రణవరూపుడైన గణపతి స్థూల కాయంలోని అవయవాలు ప్రత్యేకమైన అర్థాలతో మనకు జ్ఞానబోధ చేస్తాయని గణేశోపనిషత్తులో వివరంగా ఉంది. ఈ విధంగా విలక్షణమైన రూపంలో అందరికీ అభయం ప్రసాదించే గణపతి దివ్య మంగళ రూపాన్ని దర్శించినంతనే సర్వ విఘ్నాలు తొలగిపోయి సకల సిద్ధి కలుగుతుంది.

- గణేశుని తలను దర్శిస్తే విఘ్నాలు తొలగిపోతాయి.
- ముఖభాగంలోని పెద్ద చెవులు అన్నింటినీ శ్రద్ధగా సహనంతో వినమని సూచిస్తాయి.
- చిన్న కళ్లు సూక్ష్మదృష్టితో, నిశితంగా చూడమని తెలియజేస్తాయి.
- నోరు మాటలు మితంగా మాట్లాడమని సూచిస్తుంది.
- తొండం స్వాభిమానంతో ఉండమని బోధిస్తుంది.
- ఏకదంతం పరులకు హాని కలిగించవద్దని హెచ్చరిస్తుంది.
- పెద్ద బొజ్జ జ్ఞానాన్ని జీర్ణించుకోవాలని, ప్రశాంతంగా అన్ని సమస్యలను అర్థం చేసుకోవాలని తెలియజేస్తుంది.
- నాలుగు చేతులు ధర్మ, అర్థ, కామ, మోక్షాలకు ప్రతీకలు.
- బొజ్జకు కట్టిన తాడు మనలను భగవంతుని వద్దకు చేరుస్తుంది.
- చేతిలోని గొడ్డలి భవబంధాలను ఛేదిస్తుంది. దుర్మార్గులను శిక్షిస్తుంది.

ఏ విగ్రహాలు దేనికి ప్రశస్తి?

వినాయకుడిని పూజించేందుకు అన్ని మాసాలూ అనువైనవే. ఏ మాసంలోనైనా చవితినాడు, హస్తానక్షత్రం వున్నరోజు, మంగళ వారం వినాయకుడిని పూజిస్తే ఏ కార్యమైనా దిగ్విజయం అవుతుంది. ఏ కార్యమైనా సాధించాలంటే పసుపు గణపతిని పూజించాలి. మట్టి ప్రతిమతో పూజిస్తే వ్యవసాయాభివృద్ధి కలుగుతుంది. బంగారు ప్రతిమతో పూజిస్తే ఐశ్వర్య సిద్ధి కలుగుతుంది. వెండి విగ్రహంతో పూజిస్తే ఆయుర్దాయం పెరిగి ఆరోగ్యం సిద్ధిస్తుంది. రాగి విగ్రహంతో పూజలు చేస్తే సంకల్పసిద్ధి కలుగుతుంది. నవగ్రహ దోష నివారణకు ఉపకరిస్తాయి. ఎర్రచందనంతో చేసిన విగ్రహాన్ని పూజిస్తే నవగ్రహ దోషాలు నివారణ అవుతాయి. మాణిక్యంతో చేసిన వినాయకుడిని ఆదివారం పూజిస్తే దీర్ఘాయువుగా ఉంటారు.

ఫల, పత్ర పూజా ప్రియుడు

వినాయక చవితి రోజున గణనాథుని విభిన్న ఫలాలు, పత్రాలతో పూజించాలి. ఫల, పత్రపూజ సిద్ధి వినాయకుడికి అత్యంత ప్రీతికరం. పూజల్లో అరటి, జామ, ఏలక్కాయ, సీతాఫలం, రామాఫలం, దానిమ్మ వంటి ఫలాలతోపాటు మొక్కజొన్న కంకులు, చెరకు గడలు, ఉండ్రాళ్లు, పిండి పదార్థాలతో పూజించాలి. అలాగే విభిన్న రకాల పత్రాలైన దూర్వా (గరిక), గండలీపత్రం (తీగగడ్డి), తులసీ పత్రం, జాజీ పత్రం, దేవదారు పత్రం, చూతక పత్రం (మామిడి), కరవీర పత్రం (గన్నేరు), అశ్వత్థపత్రం (రావి), దామిడీ పత్ర (దానిమ్మ), బదరీ పత్రం (రేగు), మాచీపత్రం (మాచపత్రి), మరువక పత్రం (మరువం), అర్కపత్రం (జిల్లేడు), విష్ణుక్రాంత పత్రం, బృహతీపత్రం (చిన్న ములక), బిల్వ పత్రం (మారేడు), అపమార్గ పత్రం (ఉత్తరేణి) శమీపత్రం (జమ్మి)తో పూజించాలి.



నంద్యాలలో పూజ సామగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు

చవితిన చంద్ర దర్శనం

వినాయక చవితి రోజున చంద్రుడ్ని దర్శిస్తే నీలాప నిందలు ఎదురవుతాయని నమ్మకం. . చవితి రోజున చంద్ర దర్శనం పరిహారార్థం శమంతకోపాఖ్యానాన్ని స్మరించడం, వినడం, చదవడం పరిష్కారమని పండితులు పేర్కొంటారు. గణపతి వ్రతాన్ని ఆచరించే ఇంద్రుడు వృత్తాసురుడ్ని సంహరించాడు. భగీరథుడు గంగను భూమికి తీసుకువచ్చాడు. శ్రీకృష్ణుడు శమంతకమణిని సాధించాడు. శ్రీరాముడు రావణుడితో యుద్ధానికి ముందు గణపతి పూజ చేశాడు. దేవాసురులు అమృతం కోసం సాగర మథనానికి ముందు వరసిద్ధి వినాయక వ్రతం ఆచరించారని పురాణాల్లో ఉంది.



కర్నూలు నగరంలో



తొలి పూజలందుకునే ఆరాధ్య దైవం

గణపతికి ఎనిమిది ఒత్తుల దీపం పెట్టి, ఎనిమిది కొబ్బరికాయలు నివేదించాలని శాస్త్రాలు చెబుతాయి. కొబ్బరి నూనెతో దీపాలు పెట్టడం శ్రేష్ఠం. ఎర్రని వస్త్రాలు అలంకరించడం స్వామికి ఇష్టం. గౌరీదేవి తనయుడైన ఆయనను ఎర్రని పుష్పాలతో పూజిస్తే ప్రసన్నుడు అవుతాడని పెద్దలు చెబుతారు. పూజలో 21 గరికలు, 21 పత్రాలు, 21 ఉండ్రాళ్లు నివేదన చేస్తారు. బెల్లం పానకంతో స్వామికి ఇచ్చే నైవేద్యం కార్యసిద్ధి కలిగిస్తుంది.

కన్నుల పండువగా నవరాత్రి ఉత్సవాలు



జిల్లాలో నవరాత్రి ఉత్సవాల సందడి శుక్రవారం ఆరంభం కాబోతోంది. గత 26 సంవత్సరాలు పైగా నగరంలో నవరాత్రి వేడుకల నిర్వహణ కొనసాగుతుండగా, జిల్లా వ్యాప్తంగా ఈ సందడి ఊపందుకుంది. కర్నూలుతోపాటు, నంద్యాల, ఆదోని, ఆత్మకురు డివిజన్ కేంద్రాలలోని వివిధ పట్టణాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవ మూర్తులను ప్రతిష్ఠించి పూజలు ఆరంభిస్తున్నారు. ఇప్పటికే వివిధ వాడల్లో, నాలుగు రోడ్ల కూడళ్లలో, కాలనీల్లో, అపార్టుమెంట్లలో వినాయక మంటపాలు ఏర్పాటు చేసి, విగ్రహాలను తెచ్చి కూర్చోబెట్టారు. సోమవారం ఉదయం నుంచి శాస్త్రోక్తంగా పూజలు ఆరంభించనున్నారు. ఈ ఏడాది నగరంలో వెయ్యికి పైగా విగ్రహాల వరకు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. జిల్లా వ్యాప్తంగా మరో 700 విగ్రహాల వరకు నెలకొల్పుతున్నారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి సమస్యలు వచ్చినా కేంద్ర కమిటీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని జిల్లా గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి కార్యాధ్యక్షుడు కపిలేశ్వరయ్య, నగర కార్యాధ్యక్షుడు కృష్ణన్న ఉత్సవ మండళ్లకు సూచించారు. ఉత్సవాల ప్రారంభానికి ముందే పలు దఫాలుగా జిల్లా కేంద్రంలో ఆయా డివిజన్ల పరిధిలోని గణేశ్ నవరాత్రి ఉత్సవ కమిటీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. జిల్లా యంత్రాంగం కూడా ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు చేసింది. కలెక్టర్ ఎస్. నత్యనారాయణ, ఎస్పీ గోపీనాథ్ జెట్టీలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నారు.



విగ్రహాన్ని పరిశీలిస్తున్న మహిళ

మట్టి గణపతి..

మహా గణపతి



నంద్యాలలో మట్టి వినాయకుల పంపిణీలో లయన్స్ క్లబ్ సభ్యులు, బాల అకాడమీ విద్యార్థులు

- ఆంధ్రజ్యోతి-ఏబీఎన్, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ
- భారీగా తరలి వచ్చిన ప్రజలు

నంద్యాల: మట్టి గణపతే మహా గణపతి అంటూ ప్రజల్లో పర్యావరణ కాలుష్య నివారణ చైతన్యం పెంచేందుకు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ రాష్ట్ర వ్యాప్తంగా మట్టి వినాయకుల పంపిణీకి శ్రీకారం చుట్టింది ఇందులో భాగంగా నంద్యాలలో 5 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి గణపతులను పూజిద్దాం.. కాలుష్యాన్ని నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు నిర్వహించిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గురువారం నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సర్కిల్‌లో లక్ష్మీ గణపతి ఆలయం వేదికగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. బాల అకాడమీ విద్యాసంస్థల యాజమాన్యం, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ సహకారంతో పర్యావరణ పరిరక్షణ కోసం మేము సైతం అంటూ ఏబీఎన్-ఆంధ్రజ్యోతి మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. నంద్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత వర్ధంశెట్టి జంబులన్న కోడలు వర్ధంశెట్టి విద్యావతి, లిటిల్ స్టార్ హాస్పిటల్ అధినేత డాక్టర్ లయన్ ఆనంద్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బవిరిశెట్టి శ్రీకాంత్, బచ్చు శ్రీనివాసరాహుల్, జోగరాజు వినయ్ కుమార్, లయన్ బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్త, బింగుమళ్ల అనిరుధ్, లయన్ కె.జితేంద్రకుమార్, లయన్ డాక్టర్ సీఎన్ ఆనంద్ మట్టి వినాయకుల పంపిణీకి సహకరించారు. పంపిణీకి ఆలయ ముఖ్య నిర్వహణ ప్రతినిధి తిరువీధి వెంకటసుబ్బయ్య ఏర్పాట్లు చేశారు. మామిడి తోరణాలు, అరటి బోదెల అలంకరణలతో వేదిక ఏర్పాటు చేపి మట్టి వినాయకులను పంపిణీ చేశారు. దీంతో ఒక రోజు ముందే వినాయక చవితి ఉత్సవాల శోభ వచ్చింది. మొదట లక్ష్మీ గణపతి మూలవిరాట్‌కు, మట్టి విగ్రహాలకు పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రముఖులు మాట్లాడుతూ మట్టి గణపతుల వాడకంపై ప్రజల్లో చైతన్యం ఇంకా పెరగాల్సి ఉందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ చేపట్టిన ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకమన్నారు. నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెసల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.భార్గవవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పాండురంగరావు, శ్యాంసుందర్‌గుప్త, శ్రీకాంత్, బాల అకాడమీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.జీ.వీ.రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత, గణేష్ ఉత్సవ కేంద్ర సమితి కార్యవర్గ ప్రతినిధులు చింతలపల్లె వాసు పాల్గొన్నారు.

నేటినుంచి నవరాత్రోత్సవాలు

శ్రీశైలం: శ్రీశైలంలో శుక్రవారం నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దేవస్థానం అలంకార మండప వేదికపై మృత్తికా (మట్టి)గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి సెప్టెంబరు 3 వరకు విశేష క్రతువులు నిర్వహిస్తారు. చివరిరోజు ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తారు. తదుపరి మృత్తికా గణపతిని సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేస్తారు.



మృత్తికా గణపతి(ఫైల్)

ఆర్జిత రుద్రహోమాలు నిలిపివేత...

గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగనున్న దృష్ట్యా శుక్రవారం నుంచి సెప్టెంబరు 3వ తేదీ వరకు పదిరోజులపాటు భక్తులచే జరిగే ఆర్జిత గణపతి హోమం, ఆర్జిత రుద్రహోమం, ఆర్జిత మృత్యుంజయ హోమం, ఆర్జిత నవగ్రహ హోమాలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు. అమ్మవారికి జరిగే చండీహోమాలు యథావిధిగా జరుగుతాయని పేర్కొన్నారు.

'ఈ పోస్ యంత్రాల ద్వారా బియ్యం పంపిణీ చేయాలి'

హాలహర్వి: మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని ఈపోస్ యంత్రాల ద్వారే పంపిణీ చేయాలని డివిజన్ తూనికలు, కొలతల అధికారి మహమ్మదయ్య అన్నారు. గురువారం ఆయన హాలహర్వి మండలంలోని రేషన్ దుకాణాల్లో ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు. తూకాల్లో ఎటువంటి లోపాలు లేకుండా పేదలకు బియ్యం అందేలా చూస్తామని, గ్రామాల్లో ఎవరికైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హుసేన్‌సాబ్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌రెడ్డి, అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

చినుకు రాలితే చిత్తడే..


సులువాయిలో రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరు

హొళగుంద(ఆలూరు రూరల్): చినుకు రాలితే చాలు పల్లెల్లో వీధులు చిత్తడిగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు రహదారులపైన నిల్వ ఉంటుంది. దీంతో దోమలబెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని సులువాయి, కోగిలతోట, గజ్జహల్లి, మార్లమడికి, హెబ్బటం, హొళగుంద, ఇంగళదహాల్, నెరణికి తదితర గ్రామాల్లోని వీధుల్లో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు పోయేందుకు కూడా అవకాశం లేదు. దీంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ప్రజలు అనారోగ్యపాలు కాకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట దోమల మందు పిచికారీ చేయాలి. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది.

దోమల బెడద ఎక్కువయ్యాయి

గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువైంది. దీంతో అనారోగ్యాలకు గురవుతున్నాం. వర్షపు నీరు రహదారులపై నిల్వ ఉంటుంది. వర్షపునీరు నిల్వ లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.



- గిర్రెప్ప, సులువాయి

బురదమయంగా వీధులు
రోడ్లపై నిల్వ ఉంటున్న వర్షపునీరు
ప్రజలకు దోమల బెడద

రోడ్లు బురదమయంగా మారాయి

చినుకుపడితే చాలు మా గ్రామ వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. వీధుల్లో తిరగాలంటే ఇబ్బంది పడాల్సిందే. గ్రామంలో ఎక్కువ శాతం సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేవు. వర్షపు నీరు నిల్వ లేకుండా అధికారులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలి.

- సింధువాళం హనుమంతు, హొళగుంద

వినాయక చవితికి ఏర్పాట్లు


వినాయక విగ్రహాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం

ఆదోని: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో గురువారం నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏ కాలనీలో చూసినా మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. ప్రతి ఇంట్లో చిన్న పాటి వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు మహిళలు తమకు నచ్చిన మట్టి వినాయకులను కొనుగోలు చేశారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సందడిగా మారింది. పూలు, పండ్లు, అరటి కొమ్మలు, మామిడి ఆకులను కొనుగోలు చేశారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు రెట్టింపు ధరలతో విక్రయించారు. ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్ కావడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వినాయక విగ్రహాలను ఆయా కాలనీలో యువత సిద్ధం చేశారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేందుకు ఆయా ప్రదేశాల్లో బార్కేడ్లను ఏర్పాటు చేశారు.



పూలు, పండ్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం

ఓబీసీ క్రిమిలేయర్ పరిమితి పెంపుపై హర్షం


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నగర అధ్యక్షుడు నాగరాజు

ఆదోని టౌన్: వెనుకబడిన కులాల క్రిమిలేయర్ పరిమితిని రూ.6లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు అన్నారు. గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల క్రిమిలేయర్ వార్షిక ఆదాయ పరిమితి పెంపు తో ఎంతో మంది బీసీలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇకపై వార్షిక ఆదాయం రూ.8లక్షల కంటే అధికంగా ఉన్న వారు మాత్రమే క్రిమిలేయర్ పరిధిలోకి వస్తారని వివరించారు. కేంద్ర పరిధిలోని ఉద్యోగాల ఫలాలన్నీ ఇతర బీసీ కులాలకు సమానంగా లభించేలా చూసేందుకు ఉప వర్గీకరణ కోసం ఒక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ చర్యతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశంలోని మొత్తం 11 రాష్ట్రాలు ఓబీసీ రిజర్వేషన్లను రాష్ట్ర సర్వీసుల కోసం సబ్‌క్యాటగిరైజ్ చేసుకున్నారని అన్నారు. ఓబీసీలకు ఉద్యోగ కల్పనలో తగు అవకాశాలు కల్పించిన ప్రధాని మోదీకు, కేంద్ర ఆర్థిక మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి ఆధూరి విజయకృష్ణ, కార్యదర్శి జిందేసాయి కుమార్, మహిళా మోర్చా నగర ప్రధాన కార్యదర్శి వినీతాగుప్తా పాల్గొన్నారు.

'మహిళలకు ఉపాధి శిక్షణ అభినందనీయం'


సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న శ్రీనివాసమూర్తి దంపతులు

ఆదోని టౌన్: పేద నిరుద్యోగ మహిళల కు కుట్టులో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని చార్టర్ అకౌంటెంట్ కె. శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం మహాయోగి లక్ష్మమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ కేంద్రంలో కుట్టులో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. మహిళలతో పాటు నిరుద్యోగ యువతకు కూడా కారు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం కుట్టులో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు, కారు డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన 16 మంది యువకులకు కె. శ్రీనివాసమూర్తి, ఆయన సతీమణి కె.ఎస్,రత్న ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాచోటి సుబ్బయ్య, సొసైటీ ప్రధాన కార్యదర్శి గట్టు మురళీకుమార్, నసీరుద్దీన్‌పటేల్, లక్ష్మమ్మ బ్యాంక్ ఉపాధ్యక్షుడు సనాఖాన్‌అబ్దుల్‌వాహబ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

పెద్దహ్యేటలో పొలం బడి

ఆలూరు రూరల్: మండల పరిధిలోని పెద్దహ్యేట గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో నరేష్, ఎంపీఈవో ఉత్తర్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు 100శాతం సబ్సిడీతో జిప్సమ్ పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులను వాడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

'జలచౌర్యం చేస్తే చర్యలు'

హొళగుంద(ఆలూరు రూరల్): ఎల్లెల్సీ నీటిని జలచౌర్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సతీష్ అన్నారు. గురువారం ఎల్లెల్సీ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుంచి తాగునీటి అవసరాల కోసం నీటిని వదిలారని చెప్పారు. రైతులు నీటిని పంట పొలాలకు మళ్లిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నాగరాజు, టీబీపీ ఏఈలు రవి, దేవదాసు, వర్క్‌ఇన్స్‌పెక్టర్ రవి, వీఆర్వో బసవన్నగౌడ్, కానిస్టేబుల్ ఖలందర్ పాల్గొన్నారు.

'ప్రీతిబాయి కుటుంబాన్ని ఆదుకోవాలి'

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలు కట్టమంచి పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన ప్రీతిబాయి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవి అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు విద్యార్థి సంఘాలపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్యార్థిని యాజమాన్యం ఒత్తిడి వల్లే చనిపోయిందని తెలిసికూడా తప్పుదోవ పట్టించడం తగదు అని అన్నారు. కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి బాధ్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

'ఎల్లెల్సీ ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి'

హొళగుంద(ఆలూరు రూరల్): ఎల్లెల్సీ కాల్వ కింద పంటలకు సాగు నీటిని విడుదల చేయాలని గురువారం కర్ణాటక రాష్ట్రం సిరిగేరి క్రాస్ వద్ద హొళగుందకు చెందిన రైతులు రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు విడుదల చేయాలని విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హొళగుందకు చేరుకొని వాల్మీకి, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు శివన్నగౌడ్, నాగప్ప, తిప్పయ్య, మల్లన్నగౌడ్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాంలో పంటల సాగుకు నీరు ఉన్నా విడుదల చేయడంలో అధికారులు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎల్లెల్సీ నీటిని విడుదల చేయాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

'మధ్యాహ్న భోజనం నిర్వహణ మానేస్తాం'


ఎంఈవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న వంట ఏజెన్సీలు

హాలహర్వి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వంట ఏజెన్సీలుగా పని చేస్తున్న నిర్వాహకులు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ మానేస్తామని ఆందోళనకు దిగారు. గురువారం ఎంఈవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు. వంట చేయాలంటే పాఠశాలల కు సక్రమంగా బియ్యం రావడం లేదు, నీళ్లు లేవని తాము విద్యార్థులకు వడ్డించాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో వారానికి మూడు గుడ్లు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయని, అందులో వేతనాలు సైతం పెంచడం లేదని విమర్శించారు. అందువల్ల తాము వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించడం ఆపేస్తామన్నారు. కార్యక్రమంలో వంట నిర్వాహకులు శాంతమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్పులను విడుదల చేయాలి: ఎస్‌ఎఫ్‌ఐ

ఆలూరు రూరల్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ జిల్లా నాయకుడు షకీర్, డివిజన్ కార్యదర్శి ప్రకాష్ అన్నారు. గురువారం జూనియర్ కళాశాలలో నాగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం కళాశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీకాంత్, కార్యదర్శిగా తిమ్మప్ప, ఉపాధ్యక్షులుగా వినోద్, విష్ణుమోహన్, సభ్యులుగా సంధ్య, దుర్గబాయి, మహాదేవిని ఎన్నుకున్నారు.

'గూండాయిజాన్ని అరికట్టాలి'



ఆదోనిలో మాట్లాడుతున్న ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి

ఆదోని(అగ్రికల్చర్): విద్యార్థి సంఘాల గూండాయిజాన్ని అరికట్టాలని ఆదోని ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్‌రెడ్డి, గిరిరాజులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ప్రైవేటు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ చేశా రు. ఈ సందర్భంగా మణి పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలులో కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డిపై దాడికి దిగిన విద్యార్థి సంఘాల నాయకులను తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. అనంతరం ఆర్డీవో ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు చిక్కప్ప, రఫిక్, హుసేన్, రఘురామ్, సుబ్రహ్మణ్యం, సూర్యప్రకాష్, రామలింగం పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించాలి

హొళగుంద(ఆలూరు రూరల్): రాష్ట్ర ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యం పిలుపు మేరకు హొళగుందలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం పాఠశాలలకు గురువారం బంద్ పాటించారు. విద్యా సంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం ఇవ్వాలని కోరుతూ బంద్ పాటించామని హొళగుంద ప్రైవేటు పాఠశాలల యాజమాన్య కమిటీ సభ్యులు వీరేష్, మల్లికార్జున, లక్ష్మన్న, హబీబుల్లా అన్నారు. కర్నూలులో విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన రాష్ట్ర ప్రైవేటు పాఠశాల కార్యదర్శి పుల్ల మ్మ, అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలను దుర్భాషలాడి గాయపరచడం అమానుషమన్నారు. ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు ప్రత్యేక రక్షణ చట్టం ఇవ్వాలని వారు కోరారు.



హొళగుందలో మాట్లాడుతున్న ప్రైవేటు పాఠశాలల యూనియన్ సభ్యులు

పెన్సిల్‌పై వినాయకుడి చిత్రం



పెన్సిల్‌పై వినాయకుడి ఆకృతిని చెక్కిన చిత్రం

ఆదోని: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మల్లికార్జున అనే వ్యక్తి వినాయకుడి ఆకృతి అందరిని అబ్బుర పరిచాయి. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పెన్సిల్‌పై వినాయకుడి చిత్రాన్ని తీర్చిదిద్దారు. గతంలో ఆదోని భీమా ఆర్ట్స్‌లో పని చేస్తూ ప్రస్తుతం ఆలూరు మండలం కమ్మరచేడులో డ్రాయింగ్ మాస్టర్‌గా మల్లికార్జున పని చేస్తున్నారు. వివిధ పండుగలు, దేశభక్తి కోసం పోరాడే వ్యక్తుల గురించి అనేకం తనదైన శైలిలో చెక్కి అందరి మన్ననలను పొందారు. వినాయకుడి చిత్రాన్ని చెక్కేందుకు గంట పాటు శ్రమించినట్లు మల్లికార్జున తెలిపారు.



మల్లికార్జున, డ్రాయింగ్ మాస్టర్

పండుగ వాతావరణానికి

భంగం కలిగించవద్దు: ఆర్డీవో

ఆదోని: పండుగ వాతావరణానికి భంగం కలిగించవద్దని ఆర్డీవో ఓబులేసు, డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆర్డీవో కార్యాలయ సమావేశపు భవనంలో జరిగిన సమావేశానికి రెవెన్యూ అధికారులు, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్, ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపల్ అధికారులు, గణేశ్ మిత్రమండలి సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో, డీఎస్పీ మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర బార్కేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ తీగల కింద మండపాలు ఏర్పాటు చేయకూడదని, భక్తి గీతాలు వినిపించాలన్నారు. రాత్రి 10 గంటల వరకే స్పీకర్లకు అనుమతి ఉంటుందన్నారు.

29న నిమజ్జనం

ఐదు రోజుల పాటు పూజలందుకున్న వినాయకులను చిన్నహరివాణం దగ్గర ఉన్న ఎల్లెల్సీలో 29వ తేదీన నిమజ్జనం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా శిరుగుప్ప టర్నింగ్ నుంచి ఎల్లెల్సీ కెనాల్ వరకు గుంతలమయమైన రోడ్డును మరమ్మతు చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులను కోరారు. పోలీసులు చెప్పిన విధంగానే నిమజ్జనానికి వినాయక విగ్రహాలను రూటువారిగా తీసుకెళ్లాలన్నారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు సూచించిన ప్రకారంగానే కెనాల్ దగ్గర రెండు క్రేన్లు ఏర్పాట్లు చేసి సాయంత్రం 6 గంటల్లో గా నిమజ్జనం జరిగే విధంగా చూస్తామన్నారు. నిమజ్జనం రోజు వైన్ షాపులన్నీ బంద్ చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో కమిషనర్ రామలింగేశ్వర్, ఎమ్మిగనూరు కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో ఏడీఈ ఖలీల్‌బాషా, గణేశ్ మిత్ర మండలి సభ్యులు విట్టా రమేష్, కునిగిరి నాగరాజు, చంద్రకాంత్‌రెడ్డి, దిలీప్‌ధోకా, దేవిశెట్టిప్రకాష్, సీఐలు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన గణేశ్ మిత్రమండలి సభ్యులు

'మట్టి గణపయ్యలనే పూజిద్దాం'



ఆలూరులో మట్టి వినాయకుల ప్రతిమలను అందజేస్తున్న బాబా ఆలయ కమిటీ సభ్యులు

ఆదోని(అగ్రికల్చర్): మట్టి గణపయ్యలను పూజించి సంప్రదాయ పద్ధతిలో పండుగలను జరుపుకుందామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏబీవీపీ, ఎస్ఎఫ్‌డీ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్త కామాక్షి తిమ్మప్ప, కడిమెట్ల ఈరన్న సహకారంతో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలతో అనర్థాలు తలెత్తుతున్నాయని గుర్తించుకొని మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకుందామని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ శంకరయ్య, ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాసచారి, పట్టణ నాయకులు వినయ్, మోహన్, వెంకట్, వివేకానంద, వీరేష్ పాల్గొన్నారు.

ఆలూరు రూరల్‌లో..

రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలకంటే మట్టి వినాయకులే ఎంతో మేలని ఆలూరు సాయిబాబా మందిర ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, మల్లికార్జునప్ప, శ్రీనివాసరెడ్డి, తిమ్మప్ప అన్నారు. గురువారం సాయిబాబా మందిరంలో 300 మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుల ప్రతిమలను ప్రతిష్ఠించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ప్రజలు పాల్గొన్నారు.

బిల్లులు ఇవ్వకుండా విక్రయిస్తే చర్యలు: ఏడీఏ

ఆదోని(అగ్రికల్చర్): రైతుల పేరుమీద బిల్లులు ఇవ్వకుండా ఎరువులను, పురుగు మందులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఇంటర్నల్ స్క్వాడ్ ఎమ్మిగనూరు ఏడీఏ జమ్మన్న అన్నారు. గురువారం ఏవో పాపిరెడ్డితో కలిసి పట్టణంలోని పాడేగల్ మురళీ, జి.వీరభద్రరెడ్డి, ఆదిత్య ట్రేడర్స్, సోమిశెట్టి ట్రేడర్స్, మనోగ్రోమర్, వెంకటస్వామి తదితర దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఏఏ కంపెనీల నుంచి ఎరువులను తెప్పించుకుంటున్నారు, లైసెన్స్ కాపీలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి దుకాణదారుడు ఈ పోస్ మిషన్ ద్వారా రైతుల ఆధార్ కార్డుతో ఎరువులను విక్రయించాలన్నారు. వీటితో పాటు రైతుకు ఎంఆర్‌పీకే ఇవ్వాలని సూచించారు.

'ఉపాధి బిల్లులను వెంటనే చెల్లించాలి'

ఆదోని(అగ్రికల్చర్): పెండింగ్‌లో ఉన్న ఉపాధి పథకం బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. గురువారం సుందరయ్యభవన్‌లో వ్యకాస నాయకుడు అయ్యప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కూలీలకు రూ.కోటికి పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయన్నారు. దీని వల్ల పేదలు అవస్థలు పడుతున్నారన్నారు. సమావేశంలో నాయకులు తిక్కన్న, ముక్తన్న, భీమారెడ్డి, దావీదు, శ్రీనివాస్, రామప్ప పాల్గొన్నారు.

ఆస్పరిలో..

మండలంలో పెండింగ్‌లో ఉన్న ఉపాధి పథకం బిల్లులను తక్షణమే చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, సీనియర్ నాయకుడు మాణిక్యప్ప డిమాండ్ చేశారు. గురువారం కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఉపాధి పనులు ప్రారంభమైనప్పటి నుంచి ఇంత వరకు కూలీలకు వేతనాలు మంజూరు చేయలేదని ధ్వజమెత్తారు. 2015-16 పంట నష్టపరిహారం చాలా మంది రైతులకు మంజూరు కాలేదన్నారు. ఆయా సమస్యల పరిష్కారాన్ని కోరుతూ 27 నుంచి 29 వరకు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో జీపుజాతా చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రామాంజనేయులు, రంగస్వామి పాల్గొన్నారు.



ఆస్పరిలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి బాలకృష్ణ

'ఈ పోస్ యంత్రాల ద్వారా బియ్యం పంపిణీ చేయాలి'

హాలహర్వి: మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే బియ్యాన్ని ఈపోస్ యంత్రాల ద్వారే పంపిణీ చేయాలని డివిజన్ తూనికలు, కొలతల అధికారి మహమ్మదయ్య అన్నారు. గురువారం ఆయన హాలహర్వి మండలంలోని రేషన్ దుకాణాల్లో ఈ పాస్ యంత్రాలను పరిశీలించారు. తూకాల్లో ఎటువంటి లోపాలు లేకుండా పేదలకు బియ్యం అందేలా చూస్తామని, గ్రామాల్లో ఎవరికైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హుసేన్‌సాబ్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌రెడ్డి, అన్ని గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

చినుకు రాలితే చిత్తడే..

బురదమయంగా వీధులు

రోడ్లపై నిల్వ ఉంటున్న వర్షపునీరు

ప్రజలకు దోమల బెడద


సులువాయిలో రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరు

హొళగుంద(ఆలూరు రూరల్): చినుకు రాలితే చాలు పల్లెల్లో వీధులు చిత్తడిగా మారుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు రహదారులపైన నిల్వ ఉంటుంది. దీంతో దోమలబెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని సులువాయి, కోగిలతోట, గజ్జహళ్లి, మార్లమడికి, హెబ్బటం, హొళగుంద, ఇంగళదహాల్, నెరణికి తదితర గ్రామాల్లోని వీధుల్లో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షపు నీరు పోయేందుకు కూడా అవకాశం లేదు. దీంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ప్రజలు అనారోగ్యపాలు కాకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వర్షపు నీరు నిల్వ ఉన్న చోట దోమల మందు పిచికారీ చేయాలి. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది.

దోమల బెడద ఎక్కువయ్యాయి

గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువైంది. దీంతో అనారోగ్యాలకు గురవుతున్నాం. వర్షపు నీరు రహదారులపై నిల్వ ఉంటుంది. వర్షపునీరు నిల్వ లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.



- గిరెప్ప, సులువాయి

రోడ్లు బురదమయంగా మారాయి

చినుకుపడితే చాలు మా గ్రామ వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. వీధుల్లో తిరగాలంటే ఇబ్బంది పడాల్సిందే. గ్రామంలో ఎక్కువ శాతం సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేవు. వర్షపు నీరు నిల్వ లేకుండా అధికారులు సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం చేపట్టాలి.

- సింధువాళం హనుమంతు, హొళగుంద

వినాయక చవితికి ఏర్పాట్లు

ఆదోని: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో గురువారం నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏ కాలనీలో చూసినా మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. ప్రతి ఇంట్లో చిన్న పాటి వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేసుకునేందుకు మహిళలు తమకు నచ్చిన మట్టి వినాయకులను కొనుగోలు చేశారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సందడిగా మారింది. పూలు, పండ్లు, అరటి కొమ్మలు, మామిడి ఆకులను కొనుగోలు చేశారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు రెట్టింపు ధరలతో విక్రయించారు. ఎక్కడ చూసినా ట్రాఫిక్ జామ్ కావడంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వినాయక విగ్రహాలను ఆయా కాలనీలో యువత సిద్ధం చేశారు. వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యంకు గురికాకుండా ఉండేందుకు ఆయా ప్రదేశాల్లో బార్కెడ్లను ఏర్పాటు చేశారు.


వినాయక విగ్రహాలను కొనుగోలు చేస్తున్న దృశ్యం



పూలు, పండ్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం

ఓబీసీ క్రిమిలేయర్ పరిమితి పెంపుపై హర్షం



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నగర అధ్యక్షుడు నాగరాజు

ఆదోని టౌన్: వెనుకబడిన కులాల క్రిమిలేయర్ పరిమితిని రూ.6లక్షల నుంచి రూ.8 లక్షలకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని బీజేపీ నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు అన్నారు. గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల క్రిమిలేయర్ వార్షిక ఆదాయ పరిమితి పెంపు తో ఎంతో మంది బీసీలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ఇకపై వార్షిక ఆదాయం రూ.8లక్షల కంటే అధికంగా ఉన్న వారు మాత్రమే క్రిమిలేయర్ పరిధిలోకి వస్తారని వివరించారు. కేంద్ర పరిధిలోని ఉద్యోగాల ఫలాలన్నీ ఇతర బీసీ కులాలకు సమానంగా లభించేలా చూసేందుకు ఉప వర్గీకరణ కోసం ఒక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఈ చర్యతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు దేశంలోని మొత్తం 11 రాష్ట్రాలు ఓబీసీ రిజర్వేషన్లను రాష్ట్ర సర్వీసుల కోసం సబ్‌క్యాటగిరైజ్ చేసుకున్నారని అన్నారు. ఓబీసీలకు ఉద్యోగ కల్పనలో తగు అవకాశాలు కల్పించిన ప్రధాని మోదీకు, కేంద్ర ఆర్థిక మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాకరే రాఘవేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి ఆదూరి విజయకృష్ణ, కార్యదర్శి జిందేసాయి కుమార్, మహిళా మోర్చా నగర ప్రధాన కార్యదర్శి వినీతాగుప్తా పాల్గొన్నారు.

'మహిళలకు ఉపాధి శిక్షణ అభినందనీయం'

ఆదోని టౌన్: పేద నిరుద్యోగ మహిళల కు కుట్టులో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమని చార్టర్ అకౌంటెంట్ కె. శ్రీనివాసమూర్తి అన్నారు. గురువారం మహాయోగి లక్ష్మమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ కేంద్రంలో కుట్టులో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన మహిళలకు కుట్టు శిక్షణ ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. మహిళలతో పాటు నిరుద్యోగ యువతకు కూడా కారు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం కుట్టులో శిక్షణ పొందిన 50 మంది మహిళలకు, కారు డ్రైవింగ్‌లో శిక్షణ పొందిన 16 మంది యువకులకు కె. శ్రీనివాసమూర్తి, ఆయన సతీమణి కె.ఎస్.రత్న ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రాచోటి సుబ్బయ్య, సొసైటీ ప్రధాన కార్యదర్శి గట్టు మురళీకుమార్, నసీరుద్దీన్‌పటేల్, లక్ష్మమ్మ బ్యాంక్ ఉపాధ్యక్షుడు సనాఖాన్, అబ్దుల్‌వాహబ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.


సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న శ్రీనివాసమూర్తి దంపతులు

పెద్దహ్యాటలో పొలం బడి

ఆలూరు రూరల్: మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో నరేష్, ఎంపీఈవో ఉత్తర్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు 100శాతం సబ్సిడీతో జిప్సమ్ పంపిణీ చేస్తున్నామన్నారు. రైతులు రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ ఎరువులను వాడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

'జలచౌర్యం చేస్తే చర్యలు'

హొళగుంద(ఆలూరు రూరల్): ఎల్లెల్సీ నీటిని జలచౌర్యం చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సతీష్ అన్నారు. గురువారం ఎల్లెల్సీ కాల్వను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుంచి తాగునీటి అవసరాల కోసం నీటిని వదిలారని చెప్పారు. రైతులు నీటిని పంట పొలాలకు మళ్లిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నాగరాజు, టీబీపీ ఏఈలు రవి, దేవదాసు, వర్క్ఇన్‌స్పెక్టర్ రవి, వీఆర్వో బసవన్నగౌడ్, కానిస్టేబుల్ ఖలందర్ పాల్గొన్నారు.

'ప్రీతిబాయి కుటుంబాన్ని ఆదుకోవాలి'

ఆదోని(అగ్రికల్చర్): కర్నూలు కట్టమంచి పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన ప్రీతిబాయి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవి అన్నారు. గురువారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నాయకులు విద్యార్థి సంఘాలపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. విద్యార్థిని యాజమాన్యం ఒత్తిడి వల్లే చనిపోయిందని తెలిసికూడా తప్పుదోవ పట్టించడం తగదు అని అన్నారు. కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి బాధ్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

'ఎల్లెల్సీ ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి'

హొళగుంద(ఆలూరు రూరల్): ఎల్లెల్సీ కాల్వ కింద పంటలకు సాగు నీటిని విడుదల చేయాలని గురువారం కర్ణాటక రాష్ట్రం సిరిగేరి క్రాస్ వద్ద హొళగుందకు చెందిన రైతులు రాస్తారోకో నిర్వహించారు. సాగునీరు విడుదల చేయాలని విన్నవించినా పట్టించుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హొళగుందకు చేరుకొని వాల్మీకి, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు శివన్నగౌడ్, నాగప్ప, తిప్పయ్య, మల్లన్నగౌడ్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాంలో పంటల సాగుకు నీరు ఉన్నా విడుదల చేయడంలో అధికారులు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎల్లెల్సీ నీటిని విడుదల చేయాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.

'మధ్యాహ్న భోజనం నిర్వహణ మానేస్తాం'


ఎంఈవో కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న వంట ఏజెన్సీలు

హాలహర్వి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వంట ఏజెన్సీలుగా పని చేస్తున్న నిర్వాహకులు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ మానేస్తామని ఆందోళనకు దిగారు. గురువారం ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. వంట చేయాలంటే పాఠశాలల కు సక్రమంగా బియ్యం రావడం లేదు, నీళ్ల లేవని తాము విద్యార్థులకు వడ్డించాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో వారానికి మూడు గుడ్లు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయని, అందులో వేతనాలు సైతం పెంచడం లేదని విమర్శించారు. అందువల్ల తాము వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించడం ఆపేస్తామన్నారు. కార్యక్రమంలో వంట నిర్వాహకులు శాంతమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: శుక్రవారం ఉదయం 4గంటలకు మంగళవాయిద్యాలు, 4.15గంటలకు సుప్రభాతసేవ, 4.30 గంటలకు గోపూజ, కాలపూజ, 4గంటలకు మహా మంగళహారతి, 5.30గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 5.40గంటలకు మహా మంగళహారతి 6గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీ సేవ జరుగుతుంది. - శ్రీశైలం

ఎంఆర్ వ్యాక్సిన్‌పై డబ్ల్యూహెచ్‌వో విచారణ



చిన్నారుల తల్లిదండ్రులను విచారిస్తున్న డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధులు

శ్రీశైలంప్రాజెక్టు: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ప్రభుత్వం చేపట్టిన ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులు గురువారం విచారణ చేపట్టారు. మండలంలోని శ్రీశైలం, సున్నిపెంటలో ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వ అలయన్స్ ఆఫీసర్ రాజేష్‌శర్మ, జిల్లా కోఆర్డినేటర్ జి.పవన్‌కుమార్ పలువురు తల్లిదండ్రులను విచారించారు. సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఎంఆర్ వ్యాక్సిన్‌పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ ప్రారంభం కాక ముందే నుంచి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించామని, ఇప్పటి వరకు సుమారు 8,300 మందికి వ్యాక్సినేషన్ వేశామని వివరించారు. అనంతరం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వ అలయన్స్ ఆఫీసర్ రాజేష్‌శర్మ, జిల్లా కో-ఆర్డినేటర్ జి.పవన్‌కుమార్ మాట్లాడుతూ శ్రీశైలంలో ఎంఆర్ వ్యాక్సినేషన్ సంతృప్తికరంగా ఉందని అన్నారు. ఇంకా మిగిలిన వారికి కూడా వ్యాక్సినేషన్ చే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సోమశేఖరయ్య, ఇంతియాజ్, కీర్తి, లక్ష్మీ, సీహెచ్‌వో రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

చెట్టు కిందే 108 అంబులెన్స్



ప్రభుత్వ వైద్యశాలలో చెట్టుకింద ఉన్న 108 అంబులెన్స్

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంటలో 108 అంబులెన్స్ వాహనం చెట్టు కిందనే ఉంటోంది. తగిన షెడ్డు లేకపోవడంతో ప్రాజెక్టు ప్రభుత్వ వైద్యశాల వద్ద ఎండకు ఎండుతూ, వానకు తడుస్తోంది. 108 వాహనాన్ని పెట్టుకోవడానికి షెడ్డు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో 108 వాహనాన్ని వైద్యశాల వద్ద ఆరుబయట చెట్టు కిందే పెడుతున్నారు. సిబ్బంది రాత్రుల్లో విధులు నిర్వహించాలన్న వైద్యశాలలో చలికి, వానకు ఉండాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. వారికి కనీసం గదిని కూడా అలాట్ చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి 108 వాహనానికి షెడ్డు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

శ్రీశైలం జలాశయంలో 21 టీఎంసీలు

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైల జలాశయ నీటి నిల్వలు గురువారం సాయంత్రం 6గంటల సమయానికి 21.2905టీఎంసీలుగా డ్యాం నీటి మట్టం 782.40అడుగులుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 32 డిగ్రీలు, కనిష్ఠంగా 22 డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 48 క్యూసెక్కుల నీరు ఆవిరైపోయింది.

మ్యూజిక్ కీబోర్డు నేర్చుకునేందుకు ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్టు: సంగీతంపై ఆసక్తి ఉన్న సున్నిపెంట వాసులకు మ్యూజిక్ కీబోర్డు నేర్చుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లు బీపీఎం చర్చి పాస్టర్ బ్రదర్ జీవన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 5వ తరగతి అపై చదువుకున్న వారు సంగీతంపై ఆసక్తి ఉన్నవారు నేర్చుకోవచ్చునని, 20నెలల పాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. నెలకు రూ.2వేలు ఫీజు ఉంటుందని, పది మందికి మాత్ర మే శిక్షణ ఇస్తామన్నారు.

సెప్టెంబర్ 1 నుంచి శ్రీశైలమాత ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా గల బీపీఎం చర్చిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. వివరాలకు బ్రదర్ జీవన్‌కుమార్ సెల్ 9440173372, 9440275551 నెంబర్లను సంప్రదించాలన్నారు.

‘కొత్తపల్లికి 1512 మామిడి మొక్కలు మంజూరు’

కొత్తపల్లి: మండలానికి పండ్లతోటల పెంపకంలో భాగంగా 1512 మామిడి మొక్కలు మంజూరైనట్లు వెలుగు సంస్థ ఆత్మకూరు ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్య తెలిపారు. గురువారం కొత్తపల్లి వెలుగు కార్యాలయానికి రాజమండ్రి నుంచి వచ్చిన మొక్కలను పుల్లయ్యతోపాటు కొత్తపల్లి మండల ఏపీఎం ఉమామహేశ్వరమ్మ స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆత్మకూరు ఏరియా కో ఆర్డినేటర్ పుల్లయ్య మాట్లాడుతూ.. ఆత్మకూరు క్లస్టర్‌కు మొత్తం 10194 వివిధ రకాల మొక్కలు మంజూరైనట్లు చెప్పారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం ప్రభుత్వ ఐటీఐలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను మిగిలిన సీట్ల భర్తీకి మూడో విడత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సి.రామకృష్ణ గురువారం తెలిపారు. దరఖాస్తు ధర రూ.10 అని, పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 28వ తేదీ సాయంత్రం 4 గంటల లోపల ప్రభుత్వ ఐటీఐ శ్రీశైలంలో ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీశైలం ఐటీఐలో హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

‘చెంచులకు మరుగుదొడ్లు నిర్మించాలి’

కొత్తపల్లి: మండలంలోని చదరంపెంట చెంచులకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి ఇవ్వాలని ఎఫ్పోర్ యూనిసెఫ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కాశేశ్వరరావు ఎంపీడీవో కమలాకర్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం చదరంపెంట గూడెం మహిళలతో కలిసి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదరంపెంట చెంచులకు ఇప్పటికే ఆర్టీటీ సంస్థ వారు గృహాలు నిర్మించి ఇవ్వగా ఐటీడీఏ అధికారులు ఎన్ఆర్ఈజీఎస్‌తో సీసీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అలాగే చెంచులు బహిర్భూమికి వెళ్లకుండా ఇంటి వద్దే వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.

కొత్తపల్లి ఏపీవోగా ఉషారాణి

కొత్తపల్లి: మండల ఇన్‌చార్జి ఉపాధి అధికారిగా ఉషారాణి గురువారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు డ్వామా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఉషారాణి పదోన్నతిపై ఇన్‌చార్జి ఏపీవోగా మండలానికి వచ్చారు. ఇక్కడ ఏపీవోగా పనిచేస్తున్న రాజారావు ఆత్మకూరుకు ఏపీడీగా పదోన్నతిపై వెళ్లారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడారు.

తాగునీటి పథకాల నిర్మాణాలు పూర్తి: డీఈ

ఆత్మకూరురూరల్: మండలంలోని వడ్ల రామాపురం, కురుకుంద గ్రామాల్లో చేపడుతున్న తాగునీటి పథకాల పనులు పూర్తి చేసినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యాసాగర్ తెలిపారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న ట్యాంకు నిర్మాణ పనులను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల రామాపురం, కురుకుంద గ్రామాల్లో తాగునీటి ఎద్దడిని దృష్టిలో వుంచుకుని 90వేల లీటర్ల ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణంతోపాటు బీసీ, ఓసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు పైపులైన్ నిర్మాణ పనులను పూర్తి చేశామని అన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి: ఎంపీడీవో

ఆత్మకూరురూరల్: మండలంలోని ఓడీఎఫ్ గ్రామాలైన ఇందిరేశ్వరం, ముష్టేపల్లి, సిద్దెపల్లి, పిన్నాపురం గ్రామాల్లో అక్టోబరు 2వ తేదీలోగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో శశికళ సూచించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడారు.

కలిసికట్టుగా పార్టీని అభివృద్ధి చేసుకుందాం

శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

వెలుగోడు: కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీని అభివృద్ధి చేసుకుందామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో శిల్పా వర్గానికి చెందిన టీడీపీ నాయకులతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతకాలం నియోజకవర్గంలో ఇద్దరు నేతల నాయకత్వంలో పార్టీ నడిచేదని ప్రస్తుతం ఒకే నాయకత్వంలో కొనసాగనుందని అన్నారు. దీంతో ఇరువర్గాల వారు తనకు సహకరించి పార్టీ అభివృద్ధికి తోడ్పాటునందించాలని సూచించారు. ఆత్మకూరులో 4500 గృహాలు, వెలుగోడులో 3500 గృహాలను మంజూరు చేయించామని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు అమీర్ హంజా, ఖలీలుల్లాఖాన్, శేషిరెడ్డి, వెంకటరామిరెడ్డి, మోమిన్ రసూల్, సర్పంచ్ అబ్దుల్ కలాం, జైపాల్, హిదాయత్‌ఖాన్ పాల్గొన్నారు.

‘వినాయక చవితికి సర్వం సిద్ధం’

శ్రీశైలంప్రాజెక్టు: వినాయక చవితిని పురస్కరించుకొని సున్నిపెంట పట్టణంలో ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశారు. శుక్రవారం పట్టణంలో సుమారు 30 వినాయక విగ్రహాలను నెలకొల్పనున్నారు. ఈ మేరకు వినాయక విగ్రహ మంటపాలను సిద్ధం చేస్తున్నారు. మండపాలలో డెకరేషన్స్, లైటింగ్ ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలతో గణపతి ఉత్సవాలకు అంకుర్పణ చేస్తారు. ఐదు రోజులపాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళవారం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మెయిన్‌బజార్ వద్ద శ్రీలక్ష్మీగణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 58 కేజీల భారీ వినాయక లడ్డూను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులుగా సుంకు ప్రేమ్‌కుమార్, టీ.సత్తిబాబు, ఎం.నాగార్జున, కాసుల పుల్లారావు, చెక్కా రఘునాధరావు, పేర్ల శ్రీనివాసరావు, బ్రదర్స్, పి.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు ఉత్సవ కమిటీ నిర్వాహకులుగా వ్యవహరిస్తున్నారు.

మల్లన్నసేవలో నెల్లూరు, కృష్ణా జిల్లాల దివ్యదర్శనం భక్తులు

శ్రీశైలం: శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని నెల్లూరు జిల్లా కావలి, కృష్ణాజిల్లా మంటశాల మండలాలకు చెందిన దివ్యదర్శనం భక్తులు గురువారం సందర్శించారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన దివ్యదర్శనం భక్తులకు దేవస్థానం అధికారులు ప్రధాన ద్వారం వద్ద ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయదేవాలయ సందర్శనానంతరం దివ్యదర్శనం భక్తులకు వేదపండితులు వేదాశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, విభూతి, కుంకుమ, కైలాసకంకణాలు అందజేసి సత్కరించారు. నెల్లూరు జిల్లా భక్తబృందం తిరుచానూరు, తిరుపతి, ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాలను సందర్శించి శ్రీశైలం చేరుకోగా, కృష్ణాజిల్లా భక్తబృందం శ్రీకాళహస్తి, తిరుచానూరు, తిరుపతి, ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాల మీదుగా మల్లన్నసన్నిధికి చేరుకున్నారు.

‘మట్టి వినాయకులను పూజించాలి’



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న ఎస్ఐ

వెలుగోడు: మట్టి వినాయకులను పూజించడమే సాంప్రదాయమని వెలుగోడు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం పొట్టి శ్రీరాములు సెంటర్‌లో సమరసతాసేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడమే మన సంప్రదాయమని అన్నారు. పట్టణంలోని బృందావన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఫయాజ్ అలీఖాన్ ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సమరసతాసేవా ఫౌండేషన్ మండల గౌరవాధ్యక్షుడు బళ్లాని సత్యనారాయణ, సర్పంచ్ అబ్దుల్‌కలాం, మండల ధర్మ ప్రచారక్ రాజేంద్రగౌడ్ పాల్గొన్నారు.

వనిత కార్డును వినియోగించుకోండి: డీఎం

పాములపాడు: వనిత కార్డులను వినియోగించుకోవాలని ఆత్మకూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ అన్నారు. గురువారం మండలంలోని వేంపెంట, ఎర్రగూడూరు గ్రామాల్లో వనిత కార్డులపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనిత కార్డు వల్ల ఆర్టీసీ బస్సులో 10 శాతం రాయితీ, రూ.2లక్షల ప్రమాదబీమా పొందవచ్చునని అన్నారు. తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి ప్రయాణికుడు వనితకార్డులు పొందాలని తెలిపారు. అనంతరం ప్రయాణికులకు వనితకార్డులను అందజేశారు.

వినాయక చవితి సంబరాలు షురూ

- ఏర్పాట్లలో నిమగ్నమైన నిర్వాహకులు
- మండపాల అలంకరణలో పోటాపోటీ




విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తరలిస్తున్న నిర్వాహకులు, గౌడ్‌సెంటర్‌లో పూజ సామగ్రిని కొనుగోలు చేస్తున్న ప్రజలు

ఆత్మకూరు: ఆత్మకూరులో వినాయక చవితి సంబరాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం జరగనున్న వినాయక చవితి సందర్భంగా ఒక్క ఆత్మకూరు పట్టణంలోనే 30 దాకా గణనాథులను ఆయా కాలనీల్లోని మండపాల్లో ఏర్పాటు చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా గత ఏడాది కంటే ఎక్కువగా గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. గురువారం పట్టణ శివార్లలో వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి తమ గ్రామాలకు తీసుకెళ్లారు. ఆత్మకూరు పట్టణంలోని అమ్మవారిశాల, శివాలయం, వడ్లపేట, గొల్లపేట, అంబాభవానీ, గాంధీపార్క్, తోటగేరి, కిషన్‌సింగ్, చిట్యాల వీధి, జెండా రచ్చకట్ట, అర్బన్‌కాలనీ, వెంగళరెడ్డినగర్, దుద్యాలరోడ్, నందికుంటరోడ్, అక్కిరాజుకాలనీ, ఏకలవ్యనగర్ రంగమహల్‌వీధి, గౌడ్‌సెంటర్, సత్యసాయిబాబా ఆలయం, సాయిబాబానగర్, గరీబ్‌నగర్, నేతాజీనగర్, వెంకటేశ్వరస్వామిఆలయం తదితర ప్రదేశాలలో గణనాథులను కొలువుతీర్చారు. ఆయా మండపాల వద్ద కాషాయపు జెండాలతో, విద్యుత్ అలంకరణతో సుందరంగా తీర్చిదిద్దారు.

మండపాలను కూడా ముస్తాబుజేశారు. వినాయక చవితిని పురస్కరించుకుని స్వామి వారి పూజ సామగ్రి కొనుగోలు చేసేందుకు గౌడ్‌సెంటర్‌లో ప్రజలు పోటెత్తారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు



కోర్టు ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

ఆత్మకూరు: ఆత్మకూరులో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కొండకింది కేశవరెడ్డి మాట్లాడుతూ 2012 నుంచి పెండింగ్‌లో వున్న కేసులను తక్షణమే పరిష్కరించాలని సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడం సరికాదన్నారు. దీని వల్ల న్యాయవాదులు ఒత్తిళ్లకు గురవుతున్నారన్నారు. న్యాయవాదుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు హనుమంతరెడ్డి, గోవిందరెడ్డి, సుధాకరరెడ్డి, చౌదరి, లక్ష్మీనారాయణ, సిద్దిక్ పాల్గొన్నారు.

'అడవి పందుల నుంచి పంటలను రక్షించండి'



సీనియర్ సివిల్ జడ్జికి సమస్యను తెలుపుతున్న రైతులు

ఆత్మకూరు: అడవి పందుల బారి నుంచి తమ పంటలను రక్షించాలని పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన రైతులు గురువారం ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి చిన్నబాబు వద్ద మొరపెట్టుకున్నారు. ఆరుగాలం కష్టించిన పండించిన మొక్కజొన్న పంట చేతికొచ్చే దశలో అడవి పందులు నాశనం చేస్తున్నాయని వివరించారు. అటవీ శాఖ నుంచి మంజూరయ్యే పరిహా రం అరకొరగా వుందని, కొందరికి పరిహారం కూడా అందడంలేదని అన్నారు. ఇందుకు స్పందించిన జడ్జి చిన్నబాబు ఆత్మకూరు రేంజర్ బాలసుబ్బయ్యను పిలిచి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు. పంట నష్టపోయామని దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు పరిహారాన్ని పంపిణీ చేశామని ఇంకా పరిహారం నోచుకోని రైతులు ఎవరైనా వుంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

'చవితి ఉత్సవంలో భాగస్వాములు కండి'



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న ఉత్సవ కమిటీ నాయకులు

వెలుగోడు: వినాయక చవితి ఉత్సవంలో అందరూ భాగస్వాములు కావాలని ఆత్మకూరు వినాయక ఉత్స వ సమితి నిర్వాహకులు చిట్యాల రమణారెడ్డి, బలరామ్‌నాయక్, వాసుదేవరెడ్డి, సత్యం పిలుపునిచారు. గురువారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిని వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ ప్రజలంతా ప్రశాంతంగా ఉత్సవాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

తప్పిన ప్రమాదం

పాములపాడు: మండలంలోని పాములపాడు-రుద్రవరం గ్రామాల మధ్యలో కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. గురువారం కర్నూ లు నుంచి విజయవాడకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు కొత్తపల్లి మండలం నాగంపల్లికి చెందిన ఆటో జూపాడుబంగ్లాకు వెళ్తూ బస్సు వైపు దూసుకెళ్లింది. దీంతో బస్సు డ్రైవర్ స్వాములు చాకచక్యంగా వ్యవహరించి ప్రమాదం జరగకుండా జాగ్రత్తపడ్డాడు. కాగా ఆటో డ్రైవర్ వెంకటేశ్వర్లు గాయాలయ్యాయి.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ఆత్మకూరు: పట్టణంలోని పాతబస్టాండ్‌లోని ఆర్యవైశ్య హక్కుల సాధన సమితి నాయకులు శేగు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయకవిగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాలను తయారు అశాస్త్రీయమని , దీంతో పర్యావరణ విఘాతం కలుగుతోందని చెప్పారు. దీనిని దృష్టిలో వుంచుకునే గత కొన్నేళ్లుగా ఉచితంగా వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆత్మకూరు వినాయక ఉత్సవ సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి: ఎస్ఐ

పాములపాడు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ సుధాకర రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మంటపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రహదారులపై వెళ్లే వారికి అసౌకర్యాన్ని కలిగించరాదని వివరించారు.

'ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తాం'

ఆత్మకూరు: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు సులభమైన సేవలు అందించనున్నట్లు బ్యాంకు రీజనల్ మేనేజర్ శివశంకర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని చక్రంహోటల్‌లో ఖాతాదారులు, బ్యాంకు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మాబుసా, ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

వెలుగోడు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన గృహమేళా కార్యక్రమంలో ఏపీజీబీ రీజనల్ మేనేజర్ శివశంకర్ పాల్గొని మాట్లాడారు. ఇతర బ్యాంకుల తరహాలోనే తమ బ్యాంకు ద్వారా గృహ నిర్మాణాలు, పంటరుణాలు, బంగారు రుణాలను తక్కువ వడ్డీకే అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ మస్తాన్‌సాహెబ్, సింగిల్ విండో డైరెక్టర్ వంగాల వెంకటరామిరెడ్డి, రీజనల్ క్రెడిట్ మేనేజర్ ఆదినారాయణ పాల్గొన్నారు.

'శ్రీనివాసరెడ్డిపై దాడిచేసిన వారిని శిక్షించాలి'

ఆత్మకూరు: ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆత్మకూరు తాలుకా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ అన్నారు. గురువారం ప్రైవేట్ పాఠశాలల రాష్ట్ర అసోసియేషన్ కమిటీ పిలుపు మేరకు తాలుకా పరిధిలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19న కర్నూలు కట్టమంచి పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని ప్రీతిబాయి మృతదేహాన్ని చూసేందుకు ప్రభుత్వాసుపత్రికి వెళ్లిన జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై కొందరు విద్యార్థి సంఘాల నాయకులు దాడికి పాల్పడటం దారుణమని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు క్రీస్తుదాస్, చలపతి, ఆర్ఎస్ఆర్ గోపాల్, రాజశేఖర్, వాసు, తాజుద్దిన్, రాఘవకృష్ణ, రమణారెడ్డి పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

పాములపాడు: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పాములపాడులో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామ యువజన నాయకుడు కురవ రమేష్ గురువారం తెలిపారు. గ్రామంలోని యువత ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఉదయం 9గంటలకు స్థానిక చౌడేశ్వరీదేవీ ఆలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఉర్దూ హైస్కూల్‌లో ఇనుప తలుపుల చోరీ



చోరీ జరిగిన ప్రదేశాన్ని చూపుతున్న హెచ్‌ఎం

ఆత్మకూరు: పట్టణ శివార్లలోని జిల్లా పరిషత్ ఉర్దూ బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లకు ఏర్పాటు చేసిన ఇనుప తలుపులను గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించి మరుగుదొడ్ల గదులకు వుంచిన రూ.10 విలువ గల ఇనుప తలుపులను ఎత్తుకెళ్లారు. గురువారం పాఠశాలను తెరచి చూస్తే.. తలుపులు చోరీకి గురైనట్లు గుర్తించిన ప్రధానోపాధ్యాయుడు ఆదాంబాషా ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గ్రామాలకు చేరిన గణనాథులు

సంజామల: వినాయక చవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు వినాయక విగ్రహాలను గురువారం తెచ్చారు. శుక్రవారం వినాయక చవితి పండుగ కావడంతో మండలంలో దాదాపు 60 విగ్రహాలు కొలువు తీరనున్నాయి. విగ్రహాల ఏర్పాటుకు పోలీసులతో అనుమతి పొంది శుక్రవారం ప్రతిష్ఠించనున్నారు. రూ.10వేల నుంచి రూ.20వేల వరకు వెచ్చించి విగ్రహాలను కొలువు తీర్చేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

‘ప్రైవేటు పాఠశాలలకు భద్రత కల్పించాలి’

అవుకు: విద్యార్థి సంఘాల ముసుగులో ప్రైవేటు పాఠశాలలపై జరుగుతున్న దాడుల నుంచి భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని ప్రైవేటు విద్యాసంస్థల ఆధ్వర్యంలో బస్టాండు సర్కిల్‌లో మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేసి పోలీసులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 19న కర్నూలు కట్టమంచి పాఠశాలలో జరిగిన విద్యార్థిని ఆత్మహత్యకు చింతిస్తూ తల్లిదండ్రులను పరామర్శించేందుకు వెళ్లిన రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. విద్యార్థి సంఘాల నుంచి ఎదురవుతున్న దాడులపై పోలీసులు చర్యలు తీసుకొని భద్రత కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి, ఓబుళపతి అంజలి పాల్గొన్నారు.


మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

‘క్రీడాకారులకు తగిన సౌకర్యాలు కల్పించాలి’

బనగానపల్లె: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన సౌకర్యాలు కల్పించాలని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని పెండేకంటి వెంకటసుబ్బయ్య ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలను మాజీ సర్పంచ్ రాజారెడ్డి ప్రారంభించారు. బాక్సింగ్, కరాటే శిక్షకుడు ఫయాజ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బాక్సింగ్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలన్నారు. విద్యార్థులు క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో క్రీడలే కాకుండా బాక్సింగ్, కరాటే లాంటి క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఒలింపిక్స్ పోటీల్లో చిన్న చిన్న దేశాలు బంగారు పతకాలు సాధిస్తుంటే ఎంతో పెద్ద దేశం, జనాభా అధికంగా ఉన్న భారతదేశం అట్టడుగు స్థానంలో ఉండటం శోచనీయమన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నాయని, దీనిని 5 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. బాక్సింగ్, కరాటే పోటీలకు ఎనలేని కృషి చేస్తున్న ఫయాజ్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గురుస్వామి, ఫిజికల్ డైరెక్టర్ వేణుగోపాల్ అభినందించారు. కార్యక్రమంలో పీడీ అరుణ, పీఈటీ మధు, మహేష్, వెంకటేష్, సుధీర్ పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

యాగంటిపల్లెలో స్వచ్ఛభారత్‌పై ర్యాలీ

బనగానపల్లె రూరల్: మండల పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో అగ్రికల్చర్ బీఎస్సీ విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. రాజస్థాన్‌లోని భగవంత్ యూనివర్సిటీలో బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థులు రెండు నెలల ప్రాజెక్ట్ వర్క్ కోసం యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రానికి వచ్చారు. ఈ మేరకు గురువారం యాగంటిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో హెచ్‌ఎం రాంనాయక్, ఉపాధ్యాయులు సంయుక్తరాణి, కృష్ణారెడ్డి, అగ్రికల్చర్ విద్యార్థులు తేజ, వెంకటేష్, రాహుల్‌సాగర్, సుదర్శన్, నజీం, హరిప్రసాద్, ఆదర్శ రైతులు విజయభాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

‘దోమల నివారణకు ప్రత్యేక చర్యలు’

బనగానపల్లె: పట్టణంలో దోమల నివారణకు పంచాయతీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా పంచాయతీ అధికారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని మురుగు కాలువల్లో పూడిక తొలగించారు. బ్లీచింగ్ పౌడర్, వేస్ట్ ఆయిల్ చల్లారు. అలాగే దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈవో నూర్‌షావళి ప్రజలను కోరారు.

అవార్డు గ్రహీతకు ఘన సత్కారం

బనగానపల్లె: పట్టణానికి చెందిన ప్రముఖ జ్యోతిష్య పండితుడు వెంకటరాముడు లెజెండ్ ఆఫ్ ఇండియా అవార్డు అందుకోవడంతో ఆయనను గురువారం పట్టణ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. బనగానపల్లె తాలుకా ఎన్జీవోస్ అసిసోయేషన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గురూజీ రామశేషయ్య, ఆర్యవైశ్య పట్టణ గౌరవాధ్యక్షుడు పీఎస్ఎస్ నారాయణ, డాక్టర్ బిచ్చయ్య, విజయకుమార్, ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ బచ్చు మధుసూదన్ గుప్త, కర్ణాటి వెంకటరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శరత్‌చంద్ర, భరతుడు, నాగరాజు, ఎన్‌సీ సుబ్బారెడ్డి, విజయకుమార్ సత్కరించారు.

‘ఆర్టీసీ రాయితీలను సద్వినియోగం చేసుకోండి’

బనగానపల్లె: ఏపీఎస్ ఆర్టీసీ అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ కోరారు. గురువారం పట్టణంలోని ఆస్థానం రోడ్డులో వనిత ఫ్యామిలీ కార్డు మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31వ తేదీ వరకు వనిత కార్డులు అందిస్తామన్నారు. ప్రయాణికులు రూ.100 చెల్లిస్తే అక్కడికక్కడే రాయితీతో కూడిన వనిత కార్డులు అందిస్తామన్నారు.

ఈ కార్డు తీసుకున్న వారు రెండు సంవత్సరాల కాలపరిమితిలో తెలుగువెలుగు, ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సుల్లో చార్జీల్లో 10 శాతం రాయితీ, రూ. లక్ష బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.


వనితాకార్డులను పంపిణీ చేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

‘పెండింగ్ కేసులు వెంటనే పరిష్కరించాలి’


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కోవెలకుంట్ల: 2012కు ముందు రిజిస్టరైన కేసులను వెంటనే పరిష్కరించాలని కోవెలకుంట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసగిరి సాయి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర బార్ అసోసియేషన్ పిలుపు మేరకు కేసులు పరిష్కరించాలని కోరుతూ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు, హైకోర్టు 2012కు ముందు ఉన్న కేసులను, 31-3-2018 నాటికి పరిష్కరించాలని, అన్ని న్యాయస్థానాల న్యాయమూర్తులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆదేశాలను పునఃసమీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తిరుపతయ్య, తిరుపాలు, శ్రీనివాసులు, ఆంజనేయులు, నాగశేషుడు, కాశీంసాహెబ్, చిన్నకాశీం, శ్రీకాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని గొర్విమానుపల్లె గ్రామానికి చెందిన గొల్ల హరిశంకర్ (32) అనే వ్యక్తి పాము కాటుకు గురై మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. మృతుడు హరిశంకర్ గ్రామ శివార్లలో గొర్రెల మంద వద్ద గురువారం రాత్రి కాపలా ఉండగా రాత్రి పాము కాటుకు గురికావడంతో ఆయనను అనంతపురం తాడిపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

‘శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి’

కోవెలకుంట్ల: రైతులు శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు పాటించాలని మార్కెట్‌యార్డు చైర్మన్ గడ్డం నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మార్కెట్‌యార్డు ఆవరణలో ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడీ విశ్వనాథ్ రెడ్డి అధ్యక్షతన ఖరీఫ్, రబీ పంటలపై కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లోని 6 మండలాల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం సైంటిస్టు, కేవీకే సైంటిస్టులు రమణ, సుధాకర్ పంట దిగుబడులకు పలు సూచనలు చేశారు. ఏడీఏ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాధికారులు రైతులకు అందుబాటులో ఉండి పలు సూచనలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో పవన్ కుమార్, ఆత్మ పీటీఎం ఉమామహేశ్వరీ, కోవెలకుంట్ల, సంజామల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, అవుకు, కొలిమిగుండ్ల మండలాల వ్యవసాయాధికారులు వెంకటేశ్వర రెడ్డి, కిశోర్‌కుమార్, కళ్యాణ్‌కుమార్, సుధాకర్ రెడ్డి, శ్రీకృష్ణ, సురేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగేశ్వర రెడ్డి

‘ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య ధోరణి మానుకోవాలి’

బనగానపల్లె రూరల్: ఉపాధ్యాయుల పట్ల ఎంఈవో నిర్లక్ష్య ధోరణి మానుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా అదనపు కార్యదర్శి బి. మాధవస్వామి, రాష్ట్ర కౌన్సిలర్ ఎం. మధుసూదన్‌రావు తెలిపారు. గురువారం బనగానపల్లె ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు జే. రామకృష్ణ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఈవో ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్యంగా, అవమానకరంగా వ్యవహరిస్తున్నారని, ఈ పద్ధతిని మార్చుకోకపోతే ఎంఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓబులేసు, నాగరాజు, చిన్న వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, గోపాల్‌రావు, వెంకటరమణ, మద్దిలేటి, లింగమయ్య, రాజునాయక్ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

బేతంచెర్ల: పట్టణంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు 300 మట్టివినాయక విగ్రహాలను గురువారం పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన కాకర్ల తిరుమలేష్ చౌదరి సౌజన్యంతో ఈ మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేసినట్లు రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాంప్రసాద్, కోటేశ్వర రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, పద్మజ, రోటరీక్లబ్ సభ్యులు మోహన్‌రెడ్డి, రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న శ్రీకాంత్ దంపతులు

ఆంధ్రజ్యోతి
5
బనగానపల్లె
కర్నూలు ● శుక్రవారం 25 ఆగస్టు 2017
బనగానపల్లె । కోవెలకుంట్ల । కొలిమిగుండ్ల । అవుకు । సంజామల । బేతంచెర్ల

'ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి'

అవుకు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నరేంద్రనాథ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని ఎలక్ట్రానిక్, కంప్యూటర్ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. 30వ తేదీన ప్రిన్సిపాల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు విద్యార్థులు నేరుగా హాజరు కావాలన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి తొలగిన అడ్డంకులు


అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఉపయోగించే పైపులు

బనగానపల్లె: బనగానపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి చొరవతో ఎన్ఆర్ ఈజీఎస్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఒప్పించి నిధులు మంజూరు చేయించారు. మొదటి విడతగా 6.99 కోట్ల నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో ఉపాధి కూలీలతో నిర్మాణం పనులు కూడా ప్రారంభమయ్యాయి. పనులు ముందుకు సాగడానికి నిబంధనలు అడ్డురావడంతో గత కొంతకాలంగా పనులు నిలిచిపోయాయి. ఎట్టకేలకు ఎమ్మెల్యే బిసి పనులు నిలిచిపోవడాన్ని పంచాయితీరాజ్ శాఖామంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకురావడం, ఆయన కూడా సమస్య పట్ల అర్థం చేసుకొని సానుకూలంగా స్పందించి పనులు చేయడానికి ప్రత్యేక అనుమతులు మంజూరు చేశారు.

వేగవంతం కానున్నపనులు

నిధులు మంజూరైన వెంటనే జీఎం టాకీస్ వద్ద పనులను ఎమ్మెల్యే బీసీ.జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో భాగంగా ఈద్గానగర్ నుంచి ఎన్ఆర్ ఇజిఎస్ పథకం కింద పంచాయతీ రాజ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో పనులు ప్రారంభించారు. కొన్ని చోట్ల తప్పనిసరిగా (ఎక్స్‌కవేటర్)తో పనులు చేయాల్సి రావడం, సాంకేతిక అనుమతులు లేకపోవడంతో భూగర్భ డ్రైనేజీ పనులు నిలిచిపోయాయి. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్‌కు ఎమ్మెల్యే బీసీ, సంబంధిత ఇంజనీర్లు కలిసి పనులు నిలిచిపోయాయని, ప్రత్యామ్నాయ మార్గాలను వివరించారు. కొన్ని చోట్ల యంత్రాలతో పనులు చేస్తేనే పనులు పూర్తి అవుతాయని ఉపాధి కూలీలతో పనులు పూర్తి కావని వివరించారు. మంత్రి వెంటనే జోక్యం చేసుకొని అవసరమైన చోట యంత్రాలు వాడే విధంగా ప్రత్యేక జీవో విడుదల చేశారు. జీవో విడుదల కావడంతో పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మొదటి విడతగా పట్టణంలోని సగం పనులు పూర్తి కానున్నాయి. రెండో విడత మరికొన్ని నిధులు విడుదల చేయనున్నారు.

అండర్ డ్రైనేజీ పనులతో మురుగునీటి తీరనున్న సమస్య: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వేగవంతం కానుండడంతో పట్టణంలో మురుగునీటి సమస్య తీరనుంది. డ్రైనేజి వ్యవస్థ వల్ల దోమలు వృద్ధిచెందడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పట్టణంలో ఎటుచూసినా పందులు స్వైర విహారం చేస్తున్నాయి. డ్రైనేజీ పూర్తి అయితే దోమలు, పందుల బాధలు తీరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో పూర్తి చేస్తాం

బనగానపల్లె పట్టణంలో త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తాం. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి యంత్రాలు ఉపయోగించుకోవడానికి ప్రత్యేక జీవో ద్వారా అడ్డంకులు తొలగిపోయాయి. మొదట విడత పనులు వేగవంతం చేసి పట్టణంలో మురుగునీరు భూగర్భంలో వెళ్లేవిధంగా చేస్తాం. బనగానపల్లె పట్టణాన్ని స్వచ్ఛమైన పట్టణంగా తయారు చేయడానికి కృషి చేస్తాం. మొదట విడత పనులు పూర్తి అయిన వెంటనే రెండో విడత పనులు పూర్తి చేస్తాం.

- మండల ఇంజనీర్ నాగశ్రీనివాసులు

'వృత్తి విద్యాకోర్సులపై అవగాహన పెంచుకోవాలి'


ఆంధ్రాబ్యాంకు వద్ద మోడల్ స్కూల్ విద్యార్థులు

అవుకు: విద్యార్థులు వృత్తి విద్యా కోర్సులపై అవగాహన పెంచుకోవాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. గురువారం ఆదర్శ పాఠశాల విజ్ఞాన యాత్రలో భాగంగా వృత్తి విద్యపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులను రామాపురంలోని ఆంధ్రా బ్యాంకుకు తీసుకెళ్లారు. బ్యాంకు మేనేజర్ లింగన్న బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన విషయాలను విద్యార్థులకు తెలిపారన్నారు. ఇలాంటి విజ్ఞాన యాత్రలు విద్యార్థుల మేధస్సును పదును పెడుతాయన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రమణ, హుస్సేన్‌వలి పాల్గొన్నారు.

'విద్యార్థి సంఘాల దౌర్జన్యాన్ని అరికట్టాలి'


సీఐకు వినతిపత్రం ఇస్తున్న కరస్పాండెంట్లు

కోవెలకుంట్ల: ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డిపై దాడి చేసి గాయపరిచిన విద్యార్థి సంఘాల నాయకుల దౌర్జన్యాన్ని అరికట్టాలని కోవెలకుంట్ల మండల ప్రైవేటు స్కూల్ అధ్యక్షుడు శ్రీనివాస యాదవ్ డిమాండ్ చేశారు. గురువారం శ్రీనివాస రెడ్డిపై జరిగిన దౌర్జన్యాన్ని అరికట్టాలని కోరుతూ ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస యాదవ్ మాట్లాడుతూ దౌర్జన్యానికి పాల్పడిన విద్యార్థి సంఘాల నాయకులపై కేసు నమోదు చేయాలని కోరుతూ సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ మంజునాథ్‌లకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి, గురుస్వామి, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం

బనగానపల్లె: ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర బంద్ బనగానపల్లె మండలంలో విజయవంతమైనట్లు అన్‌ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరు హరినాథరెడ్డి గురువారం తెలిపారు. మంగళవారం ప్రైవేటు పాఠశాలల వారు స్వచ్ఛందంగా బంద్ పాటించారన్నారు. బంద్‌కు మద్దతుగా మండలంలోని కంకర గుర్రెడ్డి జూనియర్, హరిహర జూనియర్, సాయిసిద్ధార్థ జూనియర్ కళాశాలలు, ఎస్వీ డిగ్రీ కళాశాల, శ్రీలక్ష్మి డీఈడీ కళాశాల, జ్ఞానసరస్వతి డీఎడ్ కళాశాల, సుబ్రహ్మణ్యేశ్వర డీఎడ్, వాసవీ పాలిటెక్నిక్ కళాశాలలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించి సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా పాఠశాలల యాజమాన్యం నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల రక్షణ, భద్రత కోసం ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు హరికృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, కమల్ తేజారెడ్డి, కేసర్లింగ్, కొండారెడ్డి, సుధాకర్, బేగ్, జిలానీబాషా, అబ్బాస్, తిమ్మారెడ్డి, ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

'గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోండి'

కోవెలకుంట్ల: గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సీఐ శ్రీనివాస రెడ్డి సూచించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ మంజునాథ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లింతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 27న గణేష్ నిమజ్జనం అందరూ ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించే సమయంలో వాహనాల డ్రైవర్లు ఎవరూ మద్యం తాగవద్దన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీధర్, అశోక్, మంజునాథ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ముస్లింలు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

బేతంచెర్ల: బేతంచెర్ల-కర్నూలు రహదారిలో వెలిసినషిరిడిసాయిబాబకు ప్రత్యేక పూజలు భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు అభిషే కాలు ,కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షిరిడి సాయి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న దానం నిర్వహించారు.

సీనియర్ న్యాయవాది లక్ష్మీరెడ్డి మృతి



బనగానపల్లె: బనగానపల్లె సివిల్ కోర్టులో సీనియర్ న్యాయవాది లక్ష్మీరెడ్డి (73) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన బనగానపల్లె సబ్ కోర్టులో 40 సంవత్సరాలు న్యాయవాదిగా వివిధ కేసులను వాదించారు. రెండు సార్లు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా కూడా రెండుసార్లు సేవలందించాడు. ఆయన మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి. కాటసాని తిరుపాల్ రెడ్డి, బ్రహ్మానందారెడ్డి, బాలతిమ్మారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సెక్రటరీ జగన్నాథ రెడ్డి, న్యాయవాదులు మాధవరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పరశురామిరెడ్డి, రఘురామిరెడ్డి, ఆజాంహుస్సేన్, ఖాజాహుస్సేన్, యూసుఫ్

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె: నిరుద్యోగ యువతులకు శనివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి గురువారం తెలిపారు. జాబ్‌మేళాలో నెల్లూరు, తడా, శ్రీ సిటీల్లోని మొబైల్ కంపెనీల్లో మొబైల్ అసెంబ్లింగ్ ఆపరేటర్ల కోసం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల యువతులు తమ బయోడేటాను 25వ తేదీ శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. వారి ధ్రువపత్రాలు పరిశీలించి శనివారం వారిని ఉద్యోగాలకు పంపే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఆసక్తి గల యువతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాక్సింగ్‌లో ప్రగతి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ గఫూర్

కోవెలకుంట్ల: బనగానపల్లె ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో కోవెలకుంట్ల ప్రగతి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి రజిత, కాంస్య పతకాలు సాధించినట్లు కరస్పాండెంట్ గఫూర్ గురువారం తెలిపారు. అండర్ -12 విభాగంలో మహ్మద్ అఫ్రీద్ రజత పతకం, అండర్-13 విభాగంలో శివ కాంస్య పతకం సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను, పీఈటీ సుధాకర్‌ను కరస్పాండెంట్ గఫూర్, హెచ్ఎం ఆరీఫాబేగం అభినందించారు.

అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న వెంకటస్వామి

బేతంచెర్ల: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నంద్యాల రహదారిలో వెలిసిన అన్నపూర్ణ అనాధాశ్రమం పిల్లలకు గోకుల్ గ్యాస్ సర్వీసు ఏజెన్సీ యజమాని వెంకటస్వామి అనాథ పిల్లలకు గురువారం దుస్తులను పంపిణీ చేశారు. అనాధ పిల్లలకు గోకుల్ గ్యాస్ ఆధ్వర్యంలో దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని లైఫ్ రక్త సహాయ బృందం కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో గోకుల్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మధు, రాజు, మహేష్, అనాథ పిల్లలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
12
డోన్
కర్నూలు। శుక్రవారం 25 ఆగస్టు 2017
డోన్ । వెల్దుర్తి । ప్యాపిలి । క్రిష్ణగిరి

'జీవో జారీ చేయడం హర్షణీయం'

వెల్దుర్తి: ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయడం హర్షణీయమని వెల్దుర్తి మండల ఆర్ఎంపీ వైద్యుల సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని కె.పి.ఆచారి, చంద్రశేఖర్, ఎం.సి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత ప్రభుత్వం ఆర్ఎంపీలకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేసిందన్నారు. కె.శ్రీనివాస్, హరినాథ్, రాజగోపాల్ పాల్గొన్నారు.

డోన్ సినిమాలు

రాజా : జయజానకి నాయక
శ్రీరామ : వివేకం
రాఘవేంద్ర: వీఐపీ-2
శ్రీనివాస : పిడా

నేను పారిపోయే రకం కాదు

- డోన్ వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- అసత్యప్రచారాలను నమ్మవద్దు
- నవరత్నాలతో 2019లో అధికారం మాదే
- ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి




మాట్లాడుతున్న బుగ్గన రాజారెడ్డి, హాజరైన వైసీపీ కార్యకర్తలు

డోన్: 'నేను ఎంపీగా పోటీ చేస్తానని, ఎమ్మెల్సీగా వెళ్తానని, రాజ్యసభ పదవి ఇస్తారని అసత్యప్రచారాలు చేస్తున్నారు. నేను పారిపోయే రకం కాదు.. డోన్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదు.' అని పీఏసీ చైర్మన్, డోన్ ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి ఉద్ఘాటించారు. గురువారం పట్టణంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి వైసీపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుగ్గన రాజారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తాను డోన్ నుంచి పోటీ ఉండనని చేస్తున్న అసత్యప్రచారాలను నమ్మవద్దన్నారు. వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. 2019లో అధికారంలోకి వైసీపీ రావడం ఖాయమన్నారు. సెప్టెంబర్ 1వ తేదీ రాజన్న కుటుంబం సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ నెలలో తిరుపతి నుంచి జగన్ పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. డోన్‌లో అంతా భూకబ్జాల పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. అధికారం అండతో టీడీపీ నాయకులు తమ పార్టీ వారిని భయపెట్టాలని చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో డోన్, ప్యాపిలి జడ్పీటీసీలు శ్రీరాములు, దిలీప్‌చక్రవర్తి, సర్పంచ్ గౌసియా బేగం, బేతంచెర్ల ఎంపీపీ రోజమ్మ, వైసీపీ నాయకులు ఎ.సి.పుల్లారెడ్డి, ముర్తుజావలి, ఆర్.ఇ.రాజవర్ధన్, కోట్రికె హరికిషన్, రేగటి రాజశేఖర్‌రెడ్డి, మల్లెంపల్లి రామచంద్రుడు, సీమ సుధాకర్‌రెడ్డి, పోస్టు ప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, కమతం భాస్కర్‌రెడ్డి, బద్దల నాగరాజు, బద్దల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో ఎన్నో లాభాలు'



ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న పొలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

డోన్: ప్రకృతి వ్యవసాయం చేయడంతో రైతులు ఎన్నో లాభాలు పొందవచ్చని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు విజయ్‌కుమార్, డిల్లీ సీనియర్ సైంటిస్ట్ అగర్వాల్ అన్నారు. గురువారం డోన్ మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉమామహేశ్వరమ్మ, డీపీఎం సంధ్యారాణిలతో కలిసి వారు ప్రకృతి వ్యవసాయం సాగు చేసే పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విజయ్‌కుమార్, అగర్వాల్ మాట్లాడుతూ పెట్టుబడి లేకుండా ప్రకృతి వ్యవసాయం చేయవచ్చన్నారు. ప్రధాన పంటలో అంతర్ పంటలు సాగు చేయాలన్నారు. తద్వారా అంతర్‌పంటలతో వచ్చే ఆదాయంతో ప్రధాన పంట ఖర్చు తీరిపోతుందన్నారు. ప్రధాన పంట నుంచి వచ్చే ఆదాయం లాభంగా మిగులుతుందన్నారు. ఈ విధానం ద్వారా ఒకేసారి 20 రకాల పంటలను ఏకకాలంలో సాగు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో డోన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రాఘవరెడ్డి, వ్యవసాయాధికారులు బాలవర్ధిరాజు, అల్లీపీరా, ఏఈవోలు పాల్గొన్నారు.

'గిరిజనులపై లైంగిక దాడులు అరికట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు

డోన్(రూరల్): రాష్ట్రంలో గిరిజనులపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు డిమాండ్ చేశారు. గురువారం డోన్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజన మహిళలపై రోజురోజుకు అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం ఘోర రంగా విఫలమైందన్నారు. విద్యార్థిని ప్రీతిభాయి చదువులో ఎంతో ప్రతిభావంతురాలుగా గుర్తింపు ఉందని, ఆమె ఉరివేసుకొని చనిపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రీతిభాయి మృతికి పాఠశాల యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు మోటరాముడు, శ్రీరాములు, మండల నాయకులు మనోహర్, నరసింహులు, శివ, నారాయణ, వరదరాజు పాల్గొన్నారు.

డోన్‌లో పండుగ సందడి



విగ్రహాలను కొనుగోలు చేసి తరలిస్తున్న నిర్వాహకులు

డోన్(రూరల్): పట్టణంలో వినాయక చవితి పండుగ సందడి కనిపించింది. శుక్రవారం నుంచి వినాయక చవితి పండుగ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా పండుగకు కావాల్సిన పువ్వులు, మామిడి ఆకులు, గరిక, పండ్లు తదితర వస్తువులను కొనుగోలుకు ప్రజలు గురువారం పెద్ద ఎత్తున మార్కెట్‌కు వచ్చారు. దీంతో పట్టణంలోని మార్కెట్‌లన్నీ కిటకిటలాడాయి. శుక్రవారం విగ్రహాల ప్రతిష్ఠకు ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలలో తమ ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా ఇళ్లలో కొలువుతీర్చేందుకు చిన్న మట్టి విగ్రహాలను విక్రయానికి ఉంచారు. వీటిని కొనుగోలు చేయడానికి ప్రజలు ఆసక్తి చూపారు.

కట్టమంచి పాఠశాల యాజమాన్యంపై

చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

డోన్(రూరల్): విద్యార్థిని ప్రీతిభాయి మృతికి కారణమైన కట్టమంచి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శులు శివన్న, రామ్మోహన్ కోరారు. గురువారం పట్టణంలోని కర్నూలుకు వెళ్లే రహదారిపై కట్టమంచి విద్యాసంస్థల అధినేత జనార్దన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు పాఠశాలలు నడుస్తున్నాయని ధ్వజమెత్తారు. సెలవు దినాల్లో కూడా ప్రత్యేక క్లాసుల పేరుతో పాఠశాలలు నడుపుతూ విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మృతురాలి కుటుంబానికి రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్, మనోహర్, మహేష్ పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలో డంపింగ్ యార్డు: ఎంపీడీవో

ప్యాపిలి: ప్రతి గ్రామ పంచాయతీ కేంద్రంలో డంపింగ్ యార్డు (సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్)ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో అమృతరాజ్ తెలిపారు. గురువారం మండలంలోని కలచట్ల గ్రామంలో రూ.4లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డంపింగ్ యార్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ డంపింగ్‌యార్డు నిర్మాణం వల్ల గ్రామ పంచాయతీతోపాటు రైతులకు లాభదాయమన్నారు. గ్రామంలోని చెత్తచెదారాన్ని ఈ డంపింగ్ యార్డుల్లో వేసి దానిని ఎరువుగా తయారు చేసిన తర్వాత తక్కువ రేటుకు రైతులకు విక్రయిస్తామన్నారు. అనంతరం డంపింగ్ యార్డు నిర్మాణంపై టీఏలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీవోలు షుకూర్, సుజాత, ఈసీ రాజశేఖర్, టీఏలు రామ్మోహన్, ప్రసాద్, హుస్సేన్‌బాషా, మాణిక్యం, ఆనంద్, మోపూరి రాము, బావిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

దాడి అమానుషం

ప్యాపిలి: ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యంపై విద్యార్థి సంఘాల నాయకులు దాడి చేయడం అమానుషమని మండల ప్రైవేటు విద్యాసంస్థల సంఘం నాయకులు క్రిష్ణయ్య, సంజీవరెడ్డి అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల రాష్ట్ర కార్యదర్శి పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలపై దాడి చేయడాన్ని ఖండిస్తూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణాలతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడితే అందుకు విద్యాసంస్థలనే కారణమని చెబుతూ దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ నాగభూషణానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు షఫి, సురేష్, వాసు, పార్థసారథి, కిషోర్, రంగనాథ్, దినేష్, రాజశేఖర్, విజయభాస్కర్, జయక్రిష్ణ, కేశవులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రైవేటు విద్యాసంస్థల బంద్

డోన్(రూరల్): ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన ప్రైవేటు విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం, అధ్యాపకులపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం అమలు తీసుకరావాలని కోరుతూ ఈ బంద్ చేపట్టినట్లు డోన్ ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం సంఘం కార్యదర్శి చంద్రశేఖర్, ఒన్డెరో స్కూల్, శ్రీసుధ పాఠశాలల డైరెక్టర్లు కోట్రికె ఫణిరాజ్, వేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య సంఘం సభ్యులు అక్బర్‌పాషా, హరిశంకర్, భరత్, వెంకటరమణయ్య, పురుషోత్తం, నాగిరెడ్డి, రామక్రిష్ణ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

డోన్(రూరల్): మండలంలోని అబ్బిరెడ్డిపల్లె గ్రామ సమీపంలోని చెరువు వద్ద గణేష్ మహోత్సవ కేంద్ర సమితి అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్, సీఐ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక విగ్రహాలను ఏ దారి గుండా తీసుకరావాలి, నిమజ్జనం ఎక్కడ చేయాలో గుర్తించారు. కార్యక్రమంలో వెంకటరమణ, సభ్యులు ఆంజనేయులుగౌడ్, నటరాజ్, కిరణ్ పాల్గొన్నారు.

'వీఆర్ఏ సమస్యలను పరిష్కరించండి'

వెల్దుర్తి: వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కలుగొట్ల మద్దయ్య, ఆశ, అయ్యస్వామి డిమాండ్ చేశారు. విజయవాడలో చేపట్టిన ధర్నా కార్యక్రమానికి గురువారం మండలంలోని వీఆర్ఏలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

సేల్స్ ఫోర్స్ అప్లికేషన్స్‌పై వర్క్‌షాప్

కర్నూలు(ఎడ్యుకేషన్): జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలోని సీఎస్ఈ, ఈసీఈ విభాగాల ఆధ్వర్యంలో గురువారం సేల్స్‌ఫోర్స్ అప్లికేషన్స్‌పై రెండు రోజుల వర్క్‌షాప్ ప్రారంభమయింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ చైర్మన్ జి.వంశీధర్ ప్రారంభించారు. సేల్స్‌ఫోర్స్ ప్రాముఖ్యత, ఉద్యోగ విఫణిలో అవాకాశాలను డీన్ ఆఫ్ దీ కాలేజ్ డా.ఎస్ ప్రేమ్ కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సేల్స్‌ఫోర్స్ డెవలపర్ రిలేషన్ మేనేజర్ నాగకిరణ్, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పర్యావరణ హిత గణపతి

● ఎకో గణపతికి జై కొడుతున్న జనం ● నగరంలో వివిధ సంస్థల పంపిణీ ● నేడు వినాయక చవితి



గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో..

కర్నూలు (కల్చరల్): పర్యావరణానికి మేలు చేసే, జల కాలుష్య నివారణకు ఉపయుక్తంగా నిలిచే మట్టి గణపతి విగ్రహాలపై ప్రజల్లో ఆసక్తి పెరిగింది. ఈ ఏడాది నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని గణేశ్ ఉత్సవ సమితులు కూడా మట్టి గణపతి విగ్రహాల ఏర్పాటుపైనే మొగ్గు చూపాయి. దీంతో జిల్లాలో మట్టి వినాయక ప్రతిమలకు ఆదరణ పెరిగింది. నగరంలో వివిధ స్వచ్ఛంద, యోగా, సేవా, విద్యార్థి సంస్థలు గురువారం మట్టి వినాయక ప్రతిమలకు ఉచితంగా అందజేశాయి. వినాయక చవితి పండుగ సందర్భంగా ఇళ్లలో ఏర్పాటు చేసేందుకు కూడా మట్టి ప్రతిమలనే కొనుగోలు చేశారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, నగరపాలక సంస్థతోపాటు పలు సంస్థలు మట్టి వినాయక ప్రతిమల ఆవశ్యకతపై విస్తృత ప్రచారం నిర్వహించడం సత్ఫలితాన్ని ఇచ్చింది.



మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ

● పతంజలి యోగ శిక్షణ సంస్థ, భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో...

వెంకటరమణ కాలనీలోని పతంజలి సాయినాథ్ యోగ శిక్షణ కేంద్రం ఏటా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసింది. ఈ ఏడాది మరో స్వచ్ఛంద సేవా సంస్థ భారత్ వికాస్ పరిషత్‌తో కలిసి గురువారం రెండు చోట్ల మట్టి ప్రతిమల పంపిణీ నిర్వహించారు. వెంకటరమణ కాలనీలోని వెంకటేశ్వర కల్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 700 మంది భక్తులు మట్టి ప్రతిమలను ఉచితంగా తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ అధికారి మహబూబ్ బాషా, యోగ శిక్షణ కేంద్రం యోగ గురువు పి.దత్తయ్య, ప్రధాన కార్యదర్శి రేగూరు బాలకృష్ణ, కోశాధికారి ఎన్.పార్థసారథి, సభ్యులు మల్లికార్జున, సుబ్రహ్మణ్యం, ఆనంద్, భ్రమరాంబ, సుచరిత, రంగస్వామి పాల్గొన్నారు. అబ్దుల్లాఖాన్ ఎస్టేట్‌లోని సత్యసుమా మార్కెటర్స్ సంస్థ కార్యాలయంలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి ప్రతిమల పంపిణీకి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సంస్థ అధ్యక్షుడు మారం శ్రీనివాస్, కార్యదర్శి రేగూరు బాలకృష్ణ, కోశాధికారి రాఘవేంద్ర ప్రసాద్, సహకార్యదర్శి బీవీ బాలసుబ్రహ్మణ్యం, గురురాజ్ పాల్గొన్నారు.

● గణేశ్ నవరాత్రి మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో...

గణేశ్ నవరాత్రి మహోత్సవ కేంద్ర సమితి ఆధ్వర్యంలో గురువారం కేసీ కెనాల్ వద్ద ఉన్న గణేశ్ మందిరం వద్ద ఉచిత మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ విద్యార్థుల సహకారంతో వీటిని తయారు చేశారు. ఈ సందర్భంగా సమితి జిల్లా, నగర కార్యాధ్యక్షులు కపిలేశ్వరయ్య, కృష్ణన్న మాట్లాడుతూ నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలు పర్యావరణానికి మేలు చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి నగర కార్యదర్శి రంగస్వామి, జిల్లా కోశాధికారి సందడి మహేశ్, కాళింగి నరసింహ మర్మ, జిల్లా సంఘటన కార్యదర్శి నాగఫణి శాస్త్రి పాల్గొన్నారు.

● కర్నూలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో...

చిత్తారి వీధిలోని భద్రావతీ భావనారాయణ స్వామి ఆలయంలో గురువారం కర్నూలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వెయ్యికి పైగా మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొంకతి లక్ష్మినారాయణ ఏటా పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎన్. వెంకట నారాయణ, నాయకులు కాంచనం బాలాజీ, కన్వీనర్ వీజేవీ శ్రీనివాసులు, యువజన విభాగం అధ్యక్షుడు ఊట్ల రమేశ్‌బాబు, జోగా తారక రామయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు, ఆలయం అధ్యక్షుడు ఎర్రనాగు సాయిబాబా, కొంకతి ఓంకార్, కడప నాగభూషణం, శిరసాల జయరామయ్య, దండు గిరిబాబు, శింగరి నాగరాజు, శ్రీరాములు, వెంకటయ్య, ఊట్ల వెంకట రాముడు, శ్రీకాంత్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పుల భారతి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కర్నూలు పద్మశాలీ సంఘం ప్రతినిధులు

●మాంటిస్సోరి పాఠశాలలో..

గుత్తిరోడ్డులోని మాంటిస్సోరి హైస్కూల్ గురుకుల క్యాంపస్‌లో పాఠశాల సిబ్బంది చంద్రమౌళి, నీలకంఠేశ్వర రెడ్డి, గిరి నేతృత్వంతో మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులు తయారు చేశారు. మట్టి విగ్రహాలతో జల కాలుష్యాన్ని నివారించవచ్చని విద్యా సంస్థల డైరెక్టర్ రాజశేఖర్ తెలిపారు.

'పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత'

కర్నూలు(హాస్పిటల్): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ బి.శంకర్‌శర్మ అన్నారు. వీకర్ సెక్షన్ కాలనీలో ఆయన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సింథటిక్ కలర్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

విధుల్లో చేరిన ఎంఎల్ఎస్ ఇన్‌చార్జి

కర్నూలు(కలెక్టరేట్): కర్నూలు ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా నాగమణి గురువారం విధుల్లో చేరారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో డీటీగా పని చేస్తున్న ఆమెను ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జిగా నియమిస్తూ ఇటీవల జేసీ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు.

పొన్నకల్లులో ఉచిత వైద్య శిబిరం

గూడూరు: పొన్నకల్లు గ్రామంలో మైక్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 70 మందికి షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు హాస్పిటల్ డీజీఎం డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

కేవీ కాలేజీలో సినిమా షూటింగ్



కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో షూటింగ్

కర్నూలు(న్యూసిటీ): నగర శివారులోని కేవీ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బుల్లెట్ చిత్రం షూటింగ్ జరిగింది. చిత్రం యూనిట్‌పై పాట చిత్రీకరించినట్లు నిర్మాత గూడురు గోపాల్ శెట్టి తెలిపారు. చిత్రం షూటింగ్ 15 రోజుల పాటు నగరం, నగర శివారు ప్రాంతాలలో ఉంటుందని ఆయన తెలిపారు. చిత్రం మొత్తం స్వచ్ఛభారత్ మీద కొనసాగుతుందని దర్శకుడు హనుమాన్ కృష్ణ తెలిపారు. రవివర్మ, వర్ష హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో సీనియర్ నటుటు సుమన్, సంపూర్ణేష్ బాబు, పెళ్లా ప్రసాద్, రాహుల్ దేవ్, నర్సింగ్ యాదవ్, విజయ రంగరాజు, సందీప్‌ఆనంద్ సాంబా, అప్పారావు, సత్యశ్రీ, వైజాగ్‌ప్రసాద్ తదితరులు నటిస్తున్నారు. కెమెరామన్ ఆనంద్, సంగీతం సుభాష్.

దాడులపై జూడాల నిరసన



నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న హౌస్ సర్జన్లు

కర్నూలు(హాస్పిటల్): తమపై రోగులు, వారి సహాయకులు దాడులకు పాల్పడుతున్నారనీ, రక్షణ కల్పించాలని కోరుతూ హౌస్‌సర్జన్లు గురువారం విధులు బహిష్కరించి నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అర్ధరాత్రి క్యాజువాల్టీలో హౌస్ సర్జన్లపై కొందరు రోగుల బంధువులు దాడికి యత్నించారు. ఇందుకు నిరసనగా హౌస్‌సర్జన్ల సాధారణ ఓపీ సేవలను బహిష్కరించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ఆసుపత్రి చుట్టూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్యాజువాల్టీ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హౌస్‌సర్జన్ల సంఘం అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ క్యాజువాల్టీలో హౌస్‌సర్జన్లకు రక్షణ లేకుండా పోయిందని, తక్షణమే పోలీసుల సంఖ్యను పెంచాలని కోరారు. తమపై దాడికి యత్నించినవారిని అరెస్టు చేయాలని కోరారు. అనంతరం సూపరింటెండెంట్ పి.చంద్రశేఖర్‌ను కలిసి హౌస్ సర్జన్లు వినతిపత్రం అందజేశారు. జరిగిన ఘటనపై అడిషినల్ ఎస్పీకి సూపరింటెండెంట్, హౌస్ సర్జన్లు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో హౌస్‌సర్జన్ల సంఘం నాయకులు సత్యబాబు, జవహార్, వివేక్, సంతోష్, ధీరజ్ పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో పీజేఏఆర్ టవర్స్

● బ్రోచర్ ఆవిష్కరించిన టీజీ వెంకటేశ్



పీజేఏఏఆర్ టవర్స్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ టీజీ వెంకటేశ్

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పీజీఏఆర్ టవర్స్‌లో ప్లాట్లు నిర్మించడం అభినందనీయమని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. గురువారం మౌర్యా ఇన్‌లోని రాజ్యసభ్యుడు టీజీ తన చాంబర్‌లో బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీజేఏఆర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ రూ.7 లక్షలు, డబుల్ బెడ్‌రూం ప్లాటు రూ.10 లక్షలకు ఇవ్వడం ప్రజలకు మంచి అవకాశమన్నారు. పీజేఏఆర్ మేనేజింగ్ డైరెక్టర్ పి.రామాంజనేయులు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో ఉండే విధంగా అపార్ట్‌మెంట్ నిర్మించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆచారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువత ఆలోచనలు మారాలి

● ఐవైఈసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కిమ్

కర్నూలు(కార్పొరేషన్): యువకుల ఆలోచనా సరళిలో మార్పు అవసరమని ఇంటర్నేషనల్ యూత్ ఎంపవర్‌మెంట్ సెంటర్(ఐవైఈసీ) ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కిమ్ అన్నారు. నగరంలోని మౌర్యాఇన్ దర్బార్ హాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత ఆలోచనా సరళిలో మార్పు రానంతవరకు ప్రభుత్వం ఎన్ని అవకాశాలు కల్పించినా ప్రయోజనం ఉండదన్నారు. యువతలో అంతర్గతంగా దాడివున్న నైపుణ్యాలు వెలికితీసి అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఐవైఈసీ కృషి చేస్తుందని కిమ్ తెలిపారు. ప్రపంచంలోని 70 దేశాల్లో ఐవైఈసీ పనిచేస్తున్నదని తెలిపారు. ప్రధానంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నామన్నారు. దేశాభివృద్ధి ఆశించే వారందరూ శిక్షణలో చేరాలని కిమ్ కోరారు. దేశంలోని ప్రధాన నగరాల్లోనే ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని, అయితే కర్నూలులో టీజీబీ యూత్ ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ ఇస్తామని తెలిపారు. ఐవైఈసీ శిక్షణ ద్వారా వివిధ దేశాల సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకోవచ్చని టీజీ భరత్ అన్నారు. ఐవైఈసీ ద్వారా నైపుణ్య శిక్షణతో పాటు ఇంగ్లీష్, హిందీ, ఫ్రెంచ్ తదితర భాషలు కూడా నేర్పిస్తారని తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన యువకులను విదేశాలకు పంపుతామని తెలిపారు. సమావేశంలో ఐవైఈసీ సభ్యులు మోజెస్, మంగీ పాల్గొన్నారు.



విదేశీ ప్రతినిధులతో టీజీ భరత్

ఆంధ్రజ్యోతి
12
కర్నూలు సిటీ
కర్నూలు ● శుక్రవారం 25 ఆగస్టు 2017





ప్రతిభావంతులకు బహుమతులు అందజేస్తున్న డీన్

నారాయణలో ఫ్రెషర్స్ డే

కర్నూలు(ఎడ్యుకేషన్): నన్నూరు సమీపంలోని నారాయణ జూనియర్ కళాశాల బాలుర క్యాంపస్‌లో గురువారం ప్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల కోర్ డీన్ పి.లింగేశ్వరరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎంసెట్, నీట్, పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ విశ్వనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ నరేష్, సిద్దారెడ్డి, నాగిరెడ్డి, రామాంజిరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

సమస్యలు పరిష్కరించాలని వినతి



కమిషనర్ హరినాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయిబ్రాహ్మణులు

కర్నూలు(కార్పొరేషన్): నాయిబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు రమణమూర్తి, స్వాములు, తులసీదాసు తదితరులు నగరపాలక సంస్థ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం కమిషనర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న ఇళ్లులేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కాంప్లెక్స్‌లలో నామమాత్రపు అద్దెలతో బార్బర్ షాపులు కేటాయించాలని కోరారు. 60 సంవత్సరాలు దాటిన వాయిద్య కళాకారులకు పింఛన్లు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, చిన్నరంగస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

పనులు చేయకపోతే ఆందోళన: సీపీఎం



జోన్ కమిటి సమావేశంలో మాట్లాడుతున్న రామక్రిష్ణ

కల్లూరు: క్రిష్ణానగర్‌లోని రైల్వేరోడ్డు పనులు చేపట్టకపోతే ఎన్‌హెచ్-44ను దిగ్బంధిస్తామని సీపీఎం డివిజన్ కార్యదర్శి జి.రామక్రిష్ణ హెచ్చరించారు. సూర్యనారాయణ భవన్‌లో నాయకుడు గోపాల్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రిష్ణానగర్‌లో అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి కింద సీసీ రోడ్లు వేయాలని, లేదంటేసెప్టెంబర్ 9న జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని అన్నారు. పందిపాడు, జగన్నాథగట్టులోని హౌసింగ్ కాలనీలకు మౌలిక వసతులను కల్పించాలని కోరారు. సీపీఎం ఆద్వర్యంలో సెప్టెంబర్ 9న ఐటీసీ సర్కిల్, ఎన్‌హెచ్-44 ను ప్రజలందరితో కలిసి దిగ్బంధించాలని కమిటి తీర్మానించిందని తెలిపారు. సీపీఎం చేపట్టబోయే ఉద్యమాలకు ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్యదర్శి సీహెచ్ సాయిబాబ, సుదాకరప్ప, ఏసు, ధనలక్ష్మి, ఓబులమ్మ, వీరన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

పండుగ ప్రియం

● నగరంలో కొనుగోళ్ల సందడి
● భగ్గుమంటున్న పత్రి, పత్రాల ధరలు

కర్నూలు (కల్చరల్): తొలిపూజల ఇలవేల్పు... ఆదిమూల గణపతి జన్మదిన వేడుక 'వినాయక చవితి'ని శుక్రవారం జిల్లా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఉత్సవ మండపాల్లో గణనాథులను కొలువుదీర్చే పనిలో గురువారం మండళ్ల నిర్వాహకులు మునిగిపోయారు. ఇళ్లలో పూజల నిమిత్తం భక్తులు చిన్న చిన్న వినాయక ప్రతిమల కొనుగోళ్లు, పూజా సామగ్రి, పూజా ద్రవ్యాలను సమకూర్చుకునే పనిలో పడ్డారు. నగరంలో వినాయక చవితి వేడుక, నవరాత్రి ఉత్సవాల సందడి గురువారం ఎక్కువగా కనిపించింది. ఈ ఏడాది సరైన వర్షాలు లేకపోగా, నగర వాసులకు అందుబాటులో లేని గరిక, వివిధ రకాల పత్రాలు, పండ్లు, ఇతర పూజాద్రవ్యాల ధరలు భారీగా పెరిగాయి. అరటి ఆకులు, చెరకు గడలు, మామిడి ఆకులు వంటి వాటికి డిమాండ్ పెరిగింది.



గణనాథుడికి ఫలం.. పత్రం కొనుగోలు

● కిటకిటలాడిన మార్కెట్లు...

వినాయక చవితి రోజున గృహాల్లో మట్టి వినాయక ప్రతిమలను పెట్టి పూజించి, మూడు లేదా తొమ్మిది రోజుల అనంతరం నిమజ్జనం చేయడం సదాచారం. ఈ ఏడాది మట్టి విగ్రహాలు వివిధ చోట్ల ఉచితంగా అందజేశారు. ఇవి లభించని భక్తులు మార్కెట్లో అమ్మకాలకు పెట్టిన విగ్రహాలపై దృష్టి పెట్టిరు. అయితే అడుగు, అడుగున్న విగ్రహాలు కూడా రూ.100 నుంచి 250 వరకు ధరలు పలికాయి. నగరంలో పెద్ద మార్కెట్, చిన్నమార్కెట్, కొండారెడ్డి బురుజు, పాతబస్టాండ్, మించిన్‌బజార్‌లతో పాటు సి,క్యాంపు సెంటర్ వద్ద మట్టి విగ్రహాలు జోరుగా అమ్ముడుపోయాయి.

● పూజా సామగ్రి ధరలు ఎక్కువే..

గణేశుడు పత్ర పూజా ప్రియుడు. భక్తులు గరికతోపాటు మామిడి, మారేడు, బిల్వ, గన్నేరు తదితర పత్రాలతో పూజిస్తారు. కాగా వినాయక చవితి రోజున పూజల్లో ఏర్పాటు చేసే గరిక (గడ్డి), ఇతర పూజా పత్రాలను గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు నగరంలో విక్రయాలకు పెట్టారు. చిన్న గరిక కట్ట రూ.10 నుంచి రూ.20 వరకు అమ్మారు. మామిడి పత్రాలు బస్తా రూ.200పైగా ధరలు పలికాయి. మారేడు కాయలు, వెలగ కాయలు, చెరకు గడలు, అరటి బోదెలు, అరటి ఆకులు కూడా గత ఏడాది కన్నా ఎక్కువ ధరలు పలికాయి. గురువారం ఉదయం, సాయంత్రం వేళల్లో కర్నూలులోని పెద్దమార్కెట్, చిన్న మార్కెట్, పెద్ద గడియారం, పాత బస్టాండ్ తదితర ప్రాంతాలు జనంతో కిక్కిరిసి పోయాయి.

● సందడే సందడి...

జిల్లాలో గణేశ్ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజునే ఈ వేడుకలు మొదలౌతాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో గణేశ్ ఉత్సవ మండళ్లు భారీ వినాయక ప్రతిమలను మంటపాల్లో ఏర్పాటు చేశారు. కాగా శుక్రవారం మంటపాల్లో పూజలు ఆరంభమవుతుండగా, మంటపాలను విద్యుద్దీపాలతో, విభిన్న అలంకారాలతో తీర్చిదిద్దడంలో నిమగ్నమయ్యారు. మంటపాల వద్ద మైక్‌లు, స్టేజ్‌లు ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలతో స్థానిక భక్తులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. గురువారం రాత్రి పొద్దు పోయేంత వరకు కూడా కొన్ని ప్రాంతాల్లో ఆలస్యంగా వినాయక ప్రతిమలను మంటప కేంద్రాలకు చేర్చడంలో గణేశ్ ఉత్సవ మండళ్ల నిర్వాహకులు తలమునకలై కానవచ్చారు.

'మధుపై దాడి అప్రజాస్వామికం'



దాడిని ఖండిస్తున్న నాయకులు

ఆంధ్రజ్యోతి - కర్నూలు: నంద్యాలకు చెందిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అభిరుచి మధుపై వైసీపీ నాయకుల దాడి అప్రజాస్వామికమని కమ్మ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ అన్నారు. మధుపై దాడిని ఖండిస్తూ ఆ సంఘం నాయకులు గురువారం కర్నూలులో నిరసన తెలిపారు. రాజకీయంగా ఎదుగుతున్న అభిరుచి మధుపై ఉద్దేశపూర్వకంగా వైసీపి నాయకులు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి, ఆయన అనుచరులు దాడికి పాల్పడి కారును ధ్వంసం చేశారని ఆరోపించారు. దాడికి పాల్పడ్డ వారిపై పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే కమ్మసంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని రాజశేఖర్ హెచ్చరించారు.

నిమజ్జనానికి నీళ్లు ఇప్పించాలని వినతి

కర్నూలు (కల్చరల్): నిమజ్జనోత్సవాలకు కేసీ కెనాల్‌లో నీళ్లు ఉండేలా చూడాలని గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి జిల్లా కార్యాధ్యక్షుడు కపిలేశ్వరయ్య రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేశ్‌కు విజ్ఞప్తి చేశారు. మౌర్య ఇన్ కాంప్లెక్స్‌లోని ఎంపీ కార్యాలయంలో సమితి నాయకులు గురువారం ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా నగరంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు తెలియజేశారు. కలెక్టర్, నీటి పారుదల శాఖ అధికారులతో చర్చించి, సుంకేసుల లేదా ఎల్ఎల్‌సీ ద్వారా నీటిని విడుదల చేయించాలని కోరారు. అధికారులతో చర్చిస్తానని టీజీ హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో సమితి నగర కార్యాధ్యక్షుడు కె.కృష్ణన్న, నాయకులు సందడి మహేశ్, సందడి సుధాకర్, కాళింగి నరసింహ వర్మ తదితరులు ఉన్నారు.

మీ సేవలు స్ఫూర్తిదాయకం

● డీఈవో తాహెరాసుల్తానా



డీఈవోకు చెక్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయుడు

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉపాధ్యాయులు తాము పనిచేస్తున్న పాఠశాల అభివృద్ధికోసం సొంత నిధులను విరాళంగా ఇవ్వడం అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరాసుల్తానా అన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సీనియర్ ఉపాధ్యాయుడు ఆర్‌వీ నాగరాజారావు తన తండ్రి మల్లికార్జున జ్ఞాపకార్థం పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు చెక్కును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నాగరాజారావును స్ఫూర్తిగా తీసుకొని పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందించాలని కోరాన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.రామశేషయ్య, నాగరాజారావు, రాజేశ్వరి, నాగబ్రహ్మయ్య, ఎ.భాస్కర్, గోపాలకృష్ణ, రమాదేవి, శ్రీనివాసరాజు, వెంకటేశ్వర్లు, సమీవుల్లా, చాంద్, మురళీకృష్ణ, రామచంద్రుడు, సునీత, రసీదాబీ తదితరులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మరక్షణ

● ప్రిన్సిపాల్ అబ్దుల్‌ఖాదర్

కర్నూలు(స్పోర్ట్స్): మహిళలకు మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మరక్షణ లభిస్తుందని కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్ అన్నారు. కళాశాల ప్రాంగణంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ హాజరై విజేతలకు వివిధ రకాల బెల్ట్‌లు అందజేశారు. కార్యక్రమంలో కేవీఆర్ కళాశాల పీడీ విజయభారతి, శిక్షకులు టి.శ్రీనివాసులు, ఎగ్జామినర్స్ రాఘవేంద్ర, సహాయ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరాచారి తదితరులు పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ విజేత బాలికల జట్టుతో అతిథులు

ఫుట్‌బాల్ విజేత లక్ష్మీపురం

జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల బాలికల ఫుట్‌బాల్ విజేతగా జెడ్పీహెచ్ఎస్ లక్ష్మీపురం జట్టు నిలిచింది. డీఎస్‌ఏ స్టేడియంలో గురువారం జరిగిన ఫైనల్‌లో లక్ష్మీపురం జడ్పీహెచ్ఎస్ ఉల్చాల జట్లపై 1-0 గోల్స్‌తో గెలుపొందింది.



కరాటే మార్షల్స్‌తో ప్రిన్సిపాల్ అబ్దుల్‌ఖాదర్

ఫైనల్‌ల్లో లక్ష్మిపురం, ఏపీఆర్ఎస్ జట్లు

కర్నూలు(స్పోర్ట్స్): అంతర్ పాఠశాలల బాలుర ఫుట్‌బాల్ మ్యాచ్‌లో లక్ష్మిపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల జట్టు, ఉర్దూ ఏపీఆర్ఎస్ పాఠశాల జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో గురువారం జరిగిన మొదటి సెమీఫైనల్‌లో లక్ష్మిపురం, మాంటిస్సోరి ఏ.క్యాంప్‌పై 3-2 గోల్స్‌తో, అలాగే రెండవ సెమీ ఫైనల్‌లో ఉర్దూ పాఠశాల, టౌన్ మోడల్‌పై 2-1 గోల్స్ తేడాతో నెగ్గాయి. ఫైనల్ మ్యాచ్ శుక్రవారం జరుగుతుంది.

కబడ్డీ విజేత మిడ్తూరు

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన కబడ్డీ క్రీడల్లో మిడ్తూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల విజేతగా నిలిచి టైటిల్ కైవసం చేసుకుంది. రన్నర్ స్థానం డోన్ సాయిసుధ పాఠశాల జట్టుకు దక్కింది. విజేతలకు ఈనెల 29న డీఎస్‌ఏ స్టేడియంలో అతిథులతో బహుమతులను అందజేస్తారు.

విజేతలకు అభినందనలు

పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో జరిగిన జాతీయస్థాయి పెన్‌కాక్ షిలాత్ (ఇండోనేషియా మార్షల్ ఆర్ట్స్)లో జిల్లా మార్షల్స్ 9 మంది అత్యంత ప్రతిభ కనబరిచారు. వ్యక్తిగత పతకాలతోపాటు ఓవరాల్ రన్నర్ చాంపియన్‌షిప్ సాధించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా సంఘం కార్యదర్శి రవికుమార్ విజేతలకు అభినందనలు తెలిపారు.



కబడ్డీ విజేత మిడ్తూరు జట్టుతో అతిథులు



కబడ్డీ రన్నరప్ డోన్ సాయి సుధ పాఠశాల జట్టు



మార్షల్ ఆర్ట్స్ విజేతలతో కార్యదర్శి రవికుమార్

'ఆన్‌లైన్ నమోదు కీలకం'

కర్నూలు(అగ్రికల్చర్): రైతులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందాలంటే భూసార పరీక్ష, ఆన్‌లైన్‌లో పంట నమోదు కీలకమని రైతు సాధికార సంస్థ అధికారి, రిటైర్డ్ ప్రిన్సిపల్ కార్యదర్శి విజయకుమార్ తెలిపారు. నగరంలోని స్టేట్ గెస్ట్‌హౌస్‌లో ఎంపీఈవోలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఆన్‌లైన్‌లో పంటల నమోదు, భూసార పరీక్షలను గురువారం పరిశీలించారు. పంటల నమోదు వల్ల రైతులు ఏ పంట వేశారు అనేది ఖచ్చితంగా తెలిసిపోతుందని, అక్రమాలకు చోటుండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీ ఉమామహేశ్వరమ్మ, ఏడీ రమణారెడ్డి, ఏవోలు అశోక్‌కుమార్‌రెడ్డి, శేషాద్రి పాల్గొన్నారు.

సీ.క్యాంప్ రైతు బజార్

గురువారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	30
వంకాయ	34
బెండ	14
పచ్చిమిర్చి	16-20
కాకర	16
బీర	14
క్యాలీఫ్లవర్	26
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	56
దొండ	20
ఆలు	20
ఉల్లి	10-20
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	38
బీట్‌రూట్	36
ముల్లంగి	18
సీమవంకాయ	30
మునగ(1)	3
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

మట్టి వినాయకులతో మేలు

● కాలుష్య నియంత్రణ మండలి



మట్టి విగ్రహాలను అందజేస్తున్న అధికారులు

కర్నూలు(సీ.క్యాంప్): వినాయక చవితి పూజలకు ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను వినియోగించాలని కాలుష్య నియంత్రణ మండలి జోనల్ అధికారి రాజేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని సీ.క్యాంప్ సెంటర్‌లో నగర వాసులకు అతి తక్కువ ధరకే మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతుతూ మట్టి వినాయకులను ఇంట్లోనే నిమజ్జనం చేసి మిగిలిన బంక మట్టిని మొక్కల ఎదుగుదలకు వినియోగించాలని కోరారు. కాలువలు, నదులలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయకూడదని, నీటిని కలుషితం చేసే ఏ పదార్థాన్ని నిమజ్జనం చేయరాదని కోరారు. నీరు కలుషితమైతే ప్రజలకే నష్టం కలుగుతుందన్నారు. వినాయక చవితి సందర్భంగా 6000 మట్టి విగ్రహాలను అతి తక్కువ ధరకు పంపిణీ చేశామని అసిస్టెంట్ జోనల్ అధికారి శంకర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	108	36	250	167
బెంగళూరు	29	27	201	192
చెన్నై	0	72	66	32
విజయవాడ	0	0	270	160

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram City Union Finance Limited, Chennai, Branch at Kurnool. I issue the following notice to general public. My Clients intends to grant loan to Sri.D.Abdul Basha, S/o.Late. Sri.Chinna Pakkier Saheb, R/o H.No.85/184-4, Kasthuri Nagar, Near Shareen Nagar, kurnool by keeping the below mentioned schedule propertie of him as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

Extent: 30-57Sq.Yards, Sy.No.545

BOUNDARIES

East: 4.3'feet rastha left jointly and plot No.2, **West :** House bearing No.85/184-3 in plot No.1B, **North:** House of D.Gafoor, **South:** House of K.Mallikarjuna

B.V.RAMANA REDDY,
ADVOCATE, KURNOOL

PUBLIC NOTICE

UNDER the instructions of my Client M/s. Shriram City Union Finance Limited, Chennai, Branch at Kurnool. I issue the following notice to general public. My Clients intends to grant loan to Smt.G.Rajya Laxmi, w/o.Sri.G.Malayadri, R/o. H.No. 46/683-F3, Budavar Peta, Kurnool by keeping the below mentioned schedule propertie of as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges, Mortgages, Sale agreements, Court attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. Otherwise later objections will not bind on my client in this regard.

Extent: 202.77 Sq.yards, Sy.No.603

BOUNDARIES

East : Plot No.26, **West :** Remaining same plot **North :** 40' feet Road, **South:** Land in Sy.No. 76

B.V.RAMANA REDDY,
ADVOCATE, KURNOOL





పశుగ్రాసం మొక్కలు పెంచుకోండి: పశువైద్యాధికారి

సి.బెళగల్: పశుగ్రాసం మొక్కలను నాటుకోవాలని పశువైద్యాధికారి రవిప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని సి.బెళగల్, కొత్తకోట, బురాన్‌దొడ్డి గ్రామాల్లో 12 వేల పశుగ్రాసం మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి రవిప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని పాడిపశువులు, వ్యవసాయ పశువులకు పశుగ్రాసానికి కొరత లేకుండా చూడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి 50 శాతం సబ్సిడీతో అందజేస్తున్న పశుగ్రాసం మొక్కలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వినాయక చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు




గూడూరు, కోడుమూరుల్లో వినాయక చవితి మంటపాలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

గూడూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం గూడూరు మండలంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను కొలువు దీర్చేందుకు మండపాలను సిద్ధం చేస్తున్నారు. శుక్రవారం జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

ఓర్వకల్లులో..

మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో శుక్రవారం జరిగే వినాయక చవితి సందర్భంగా వినాయకుడ్ని ప్రతిష్ఠించడానికి మంటపాలు పూర్తయ్యాయి. మండలంలోని ఓర్వకల్లు, కనమడకల, పూడిచర్ల, నన్నూరు, లొద్దిపల్లె, మీదివేముల, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, హుసేనాపురం, తిప్పాయపల్లె, శకునాల, సోమయాజులపల్లె తదితర గ్రామాల్లో ప్రజలు ప్రధాన కూడళ్లలో విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు మంటపాలు సిద్ధం చేశారు.

మంటపాలు సిద్ధం

కోడుమూరు(రూరల్): వినాయక చవితి వేడుకల్లో భాగంగా శుక్రవారం విగ్రహాలను మంటపాల్లో కొలువుంచుతున్నారు. పలు గ్రామాల్లో మంటపాలు ఏర్పాటు చేసి వాటిని మామిడాకులు, కొబ్బరిఆకులు, అరటి ఆకులతో అందంగా ముస్తాబుచేసి విద్యుత్ అలంకరణ, సౌండ్‌సిస్టమ్ ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం జరగబోయే వేడుకలకు విగ్రహాలను మంటపాల దగ్గరకు తరలించి సిద్ధం చేశారు. పూజా సామగ్రి కూడా పెద్దఎత్తున కొనుగోలు చేసేందుకు కమిటీ సభ్యులు సిద్ధమయ్యారు. మూడు రోజుల పాటు మండలంలోని వెంకటగిరి, గోరంట్ల, వర్కూరు, ప్యాలకుర్తి, లద్దగిరి తదితర గ్రామాల్లో వేడుకలను సంతోషాలతో జరుపుకోనున్నారు.

అనుమతి తప్పనిసరి: ఎస్‌ఐ

సి.బెళగల్: వినాయక విగ్రహాలకు అనుమతి తప్పనిసరి అని ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికి 20 అనుమతి పత్రాలు అందాయన్నారు. అనుమతి లేని వాటిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు సీజ్



ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన ఎస్‌ఐ

సీ.బెళగల్: మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచ్ నుంచి ఓవర్‌లోడ్‌తో వెళుతున్న 33 ఇసుక ట్రాక్టర్లను ఎస్సై శ్రీనివాసులు గురువారం రాత్రి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ మండల పరిధిలోని ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం నుంచి ఉదయం 6 నుంచి సాయంకాలం 6 గంటల వరకే మాత్రమే తుంగభద్ర నదిలోకి అనుమతిస్తామని తెలిపారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలకు గురవుతున్నారని, అందుకు ముందుకు జాగ్రత్తగా రెవెన్యూ అధికారులు, పోలీస్‌శాఖ ట్రాక్టర్లకు టోకన్లు అందజేస్తామని తెలిపారు. హద్దుమీరితే ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదని ఎస్సై శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

డంప్‌యార్డ్ స్థలాన్ని పరిశీలించిన ఈవోఆర్డీ



డంప్‌యార్డ్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఈవోఆర్డీ

కల్లూరు: మండల పరిధిలోని పందిపాడులోని డంప్‌యార్డ్ స్థలాన్ని ఈవోఆర్డీ నూర్జహాన్ పరిశీలించారు. గురువారం గ్రామాన్ని ఆమె సందర్శించారు. అందులో భాగంగా పందిపాడులో తడి పొడి చెత్త సేకరణ కోసం ఈవోఆర్డీ డంప్‌యార్డ్‌కు కేటాయించనున్న స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో భరత్, శేఖర్, చౌదరి, పూలశివశంకర్, అంజి, భూషణం పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు షడ్రక్



జీపు జాతాలో మాట్లాడుతున్న షడ్రక్

కోడుమూరు: ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పోరాటం నిర్వహిస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు షడ్రక్ పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం జీపు జాతా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా షడ్రక్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత హత్యలు, దోపిడీలు, నిరుద్యోగం, కరువు, పేదరికం పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలి అమరావతి జపం చేస్తున్నారని విమర్శించారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి సోమన్న మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం జీపు జాతా చేపట్టినట్లు తెలిపారు. నాలుగు రోజుల పాటు నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో పర్యటించి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు వీరన్న, రమేష్, సుంకన్న, కరీం, వెంకటేశ్, ధనుంజయులు, గఫూర్‌మియ్య, బుడ్డన్న, అర్జున్, లక్ష్మన్న పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలి: సీపీఎం

కల్లూరు: 2014 ఎన్నికల హామీ అయిన స్వామినాథన్ కమిషన్ సిఫారసులు వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కే.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం కల్లూరు మండల కన్వీనర్ కే.వెంకట రాముడు అధ్యక్షతన పెద్దపాడులో చేపట్టిన జీపు జాతా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50 శాతం కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని హామీ ఇచ్చాయన్నారు. అధికారం వచ్చిన తర్వాత రైతులను పట్టించుకోవడం లేదని, ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాల్లో చలనం లేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాబువలి, శేఖర్, నరసింహులు, నాగమద్దిలేటి, సత్యరాజు, కే.మద్దిలేటి, రంగన్న పాల్గొన్నారు.

ప్రీతిబాయి మృతిపై సమగ్ర విచారణ జరపాలి: ఏఐఎస్‌ఎఫ్



గూడూరులో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

గూడూరు: విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఏఐఎస్‌ఎఫ్ తాలూకా కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ విద్యార్థిని ప్రీతిబాయి మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శివశంకర్‌నాయక్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు రాజేశ్, సురేంద్ర, నవీన్, రవి, వీరేంద్ర, శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్‌లో..

ప్రీతిబాయి కేసును న్యాయవిచారణ జరిపించాలని ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు మధు, సురేంద్ర, మోహన్ గురువారం భారీ ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మధు మాట్లాడుతూ కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల యాజమాన్యంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని విద్యార్థిని కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ అన్వర్‌హుసేన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, ఆర్‌ఐ శారద ఉన్నారు.



సి. బెళగల్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

'కట్టమంచి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి'

మంత్రాలయం: విద్యార్థినీ ఆత్మహత్యకు కారకులైన కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆత్మహత్య చేసుకున్న ప్రీతిబాయ్ కుటుంబానికి న్యాయం చేయకుండా కట్టమంచి పాఠశాల యజమాన్యం విద్యార్థి నాయకులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. అనంతరం వినతిపత్రాన్ని డీటీ చంద్రశేఖర్ వర్మకు అందజేశారు. థామస్, రహీమాన్ బాష, బాలు, వీరేష్, యల్లప్ప పాల్గొన్నారు.

మారని పూజారుల బతుకు

- ఉరుకుందలో టెంకాయలు కొట్టే పూజారుల దుస్థితి
- భక్తులిచ్చే అరకొర కానుకలే ఆధారం..
- తాతల కాలం నాటినుంచి ఇదే వృత్తి
- తాత్కాలిక ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్


టెంకాయలు కొడుతున్న పూజారులు

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం ఒకటి. అయితే ఈ ఆలయంలో కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న టెంకాయలు కొట్టే పూజారుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రతి సోమ, గురువారాలతో పాటు శ్రావణమాసం, కార్తీకమాసాల్లో వందలాది భక్తులు తరలివస్తారు. ప్రతి భక్తుడు స్వామికి నైవేద్యంతో పాటు టెంకాయలను సమర్పించడం ఆనవాయితీ.

ఈ ఆలయంలో గర్భగుడిలో టెంకాయలు కొట్టరు. ఆలయం ఆరుబయట భక్తులు తీసుకొని వచ్చే టెంకాయలను స్థానికంగా ఉన్న పూజారులు కొట్టడం తరతరాలుగా వస్తున్న ఆచారం. దాదాపు 30కుటుంబాలు ఈ వృత్తినే నమ్ముకొని తాతల, ముత్తాతల కాలం నుంచి జీవనాన్ని సాగిస్తున్నారు. అయితే టెంకాయలు కొట్టే పూజారులకు ఆలయం అధికారులు ఎటువంటి వేతనాన్ని ఇవ్వటంలేదు. దీనికి తోడు వీరిని నీసం తాత్కలిక ఉద్యోగులుగా సైతం గుర్తించకపోవడం విచారకరం. ప్రతి ఏడాది టెంకాయల అమ్మకాల ద్వారా ఆలయానికి లక్షల్లో ఆదాయం వస్తున్నా టెంకాయలు కొట్టే పూజారులు మాత్రం భక్తులు ఇచ్చే కానుకలపైనే జీవనాన్ని సాగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తమనకు కాంట్రాక్టు ఉద్యోగులుగానైనా గుర్తించి రూ.7,500 చెల్లించాలని పూజారులు కోరుతున్నారు. కానీ అటు పాలకులు గానీ, ఇటు అధికారులు గానీ సమస్యలను పరిష్కరించడం లేదు.

అవకాశం వస్తుందని ఎదురుచూస్తున్నాం



తాతల కాలం నుంచి ఇదే వృత్తిని నమ్ముకున్నాం. భక్తులు ఇచ్చే కానుకలతోనే కుటుంబపోషణ సాగించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఏ నాటికైనా తమకు ఉద్యోగ భద్రత వస్తుందన్న ఆశతో స్వామి సేవలో ఉన్నాం.

- రమేష్, ఉరుకుంద

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం



ఆలయంలో టెంకాయలు కొట్టే పూజారులకు వేతనాలు చెల్లించని మాట వాస్తవమే. భక్తులు ఇచ్చే కానుకలపైనే వారు అధారపడ్డారు. వీరి సమస్యను దేవా దాయశాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం.

- చెన్నబసప్ప, చైర్మన్

వినాయక చవితికి ముస్తాబైన మండపాలు

కౌతాళం: మండలంలోని గ్రామాల్లో ఈనెల 25న వినాయక చవితి వేడుకలను పురస్కరించుకోని నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు. కౌతాళంతో పాటు హాల్వి, ఉరుకుంద, బదినెహాల్, బాపురం, కామవరం, నదిచాగి, తదితర గ్రామాల్లో వేడుకల సందర్భంగా వినాయక మండపాలను సిద్ధం చేశారు. మొత్తం మీద 200లకు పైగా విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఇప్పటికే గుంతకల్లు, ఆదోని వంటి ప్రాంతాల నుంచి విగ్రహాలను తీసుకొని వచ్చారు. వినాయక విగ్రహాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి కలిగి ఉండాలని ఎస్ఐ సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. నిర్వాహకులు విద్యుత్ దీపాలతో మండపాలను సుందరంగా ఆలంకరిస్తున్నారు. మండలంలో వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

గంజాయి స్వాధీనం


నిందితులతో పోలీసులు

కౌతాళం: మండలంలో గురువారం దాడులు నిర్వహించి 460 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశామని ఎస్ఐ సుబ్రమణ్యంరెడ్డి విలేఖర్లకు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పొదలకుంటకు చెందిన సిద్ధరామ, కామవరంకు చెందిన మన్మథ నుంచి గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు తొమ్మిది మట్కా చీటీలు, రూ.5,300 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామన్నారు. అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఏఎస్ఐ ఆనంద్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి పాల్గొన్నారు.

రాఘవరాయడికి ప్రత్యేక పూజలు

మంత్రాలయం: రాఘవేంద్ర మఠంలో గురువారం రాఘవరాయడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి నిర్మల్య విసర్జన, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు చేసి స్వర్ణ కవచాలు, పట్టువస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు.ప్రహ్లాద రాయలకు పాద పూజ, కనకాభిషేక వంటి విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనంలో ఉంచి ఆలయ ప్రాకారం చుట్టు ఊరేగించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లాదరాయలను విశేషంగా అలంకరించి ఆయా రథోత్సవాల్పై ఆశీనులను చేసి అశేష భక్తుల నడుమ ఆలయ ప్రాకారం చుట్టు ఊరేగించారు. అనంతరం ఉంజల సేవ చేసి మహామంగళారతులు నిర్వహించారు.

'మోడల్ స్కూల్ హాస్టల్‌ను ప్రారంభించాలి'

మంత్రాలయం రూరల్: మండలంలోని రచ్చుమరి గ్రామం సమీసంలో ఉన్న మోడల్ స్కూల్‌కు హాస్టల్‌ను ప్రారంభించాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఖాజ మాట్లాడుతూ విద్యార్థుల కోసం హస్టల్‌ను నిర్మించి ఏళ్లు గడుస్తున్న ప్రారంభించకపోవడం సిగ్గుచేటని, దీంతో చుట్టు పక్కల గ్రామాల నుంచే విద్యార్థినీలకు రవాణ ఖర్చులు భారమౌవుతున్నాయని, కొంతమంది విద్యార్థులు చదువుకు దూరమవుతాన్నరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి హస్టల్‌ను ప్రారంభించాలని, లేకపోతే విద్యార్థులతో కలిసిపెద్ద ఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు.

డిసెంబర్ 14న ఆచారి అమెరికా యాత్ర చిత్రం విడుదల

- సినీ దర్శకుడు నాగేశ్వరరెడ్డి


శ్రీమఠంలో సినీ దర్శకుడు నాగేశ్వరరెడ్డి

మంత్రాలయం: పద్మజ పిక్చర్‌పై కుమార్ చౌదరి నిర్మాతగా తమన్ సంగీతంలో హీరో మంచు విష్ణు, హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తెరపైకి వస్తున్న ఆచారి అమెరికా యాత్ర డిసెంబర్ 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు దర్శకుడు పి. నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఆయన మంత్రాలయానికి వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మ దేవి, రాఘవేంద్ర స్వామి మూల బృందావనంను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు చిత్రం 60 శాతం షూటింగ్ పూర్తయిందని, ఒక పాట, మూడు ఫైట్లు షూటింగ్ చేయడం జరిగిందని, మూడో ఫైట్ చిత్రీకరణలో హీరో మంచు విష్ణుకు యాక్సిడెంట్ కావడం వల్ల షూటింగ్‌కు అంతరాయం కలిగిందన్నారు. మూడో షెడ్యూల్‌ను సెప్టెంబర్ 22 నుంచి 18 రోజుల పాటు అమెరికాలో చిత్రీకరిస్తామన్నారు. దీంతో చిత్రం పూర్తిగా షూ టింగ్ పూర్తి చేసుకుంటుందన్నారు. అదేవిధంగా హీరో మంచుతో లక్ష్మీప్ర సన్న బ్యానర్‌పై మంచువిష్ణుతో అను భవించు రాజా అనే చిత్రాన్ని కూడా తెరపైకి ఎక్కిస్తున్నా మన్నారు. వచ్చే సంక్రాంతి నుంచి రెగ్యులర్‌గా షూటింగ్‌లు జరుపుతామని తెలిపారు. ఆచారి అమెరికా యాత్రలో బ్రహ్మానందం ప్రధాన పాత్రధారిగా, కోట శ్రీనివాసరావు, ప్రదీప్ రావత్, ప్రభాస్ శీను, పృధ్వీ, ప్రవీణ్‌లు నటి స్తున్నట్లు తెలిపారు. ఈయన వెంట నాగిరెడ్డి, శ్రీకాంత్, ప్రకాష్ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం


చికిత్స పొందుతున్న హనుమంతు

కోసిగి రూరల్ : మండలంలోని సజ్జలగుడ్డం గ్రామానికి చెందిన హనుమంతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల మేరకు.. హనుమంతు పెరల్స్, రావెల్ కంపెనీల్లో ఏజెంట్‌గా చేరి ప్రజల నుంచి రూ.5 లక్షల వరకు డబ్బులు కట్టించాడు. కంపెనీలు బోర్డు తిప్పేయడంతో డబ్బుకట్టినవారు ఒత్తిడి చేశారు. దీంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి నట్లు భార్య శివమ్మ తెలిపింది. చికిత్స నిమిత్తం కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన వైద్యం కోసం ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

శ్రీ మఠంలో కన్నడ సినీ హాస్య నటుడు


ప్రదక్షిణలు చేస్తున్న కన్నడ సినీ హాస్య నటుడు బుల్లెట్ ప్రకాష్

మంత్రాలయం: రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శనార్థం గురువారం కన్నడ సినీ హాస్య నటుడు బుల్లెట్ ప్రకాష్ మంత్రాలయానికి వచ్చారు. వీరికి మఠం అధికారులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని కుంకుమార్చన, మహా మంగళారతి వంటి పూజలను చేశారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వీరికి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు మెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వందించారు. అసిస్టెంటు పీఆర్వో వ్యాసరాజాచార్, బిందు మాధవ్, వాసు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యపై ఎంఈవో విచారణ


విద్యార్థులను విచారిస్తున్న ఎంఈవో ఈరన్న

మంత్రాలయం: మండలంంలోని మాధవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న బారికి శివాజీ (15) అనే విద్యార్థి బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. దీంతో గురువారం ఎంఈవో ఈరన్న పాఠశాలకు వెళ్లి విచారణ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకోకూడదన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తామన్నారు. చక్కగా చదువుకోని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. హెచ్‌ఎం జగదీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన


మాట్లాడుతున్న మేనేజర్ వెంకటేశ్వర్లు

మంత్రాలయం రూరల్: విద్యార్థులకు ఆర్థిక అక్షరాశ్యత అవగా హనను ఏపీజీబీ మేనేజరు విజయ్ వెంకటే శ్వర్లు నిర్వహించారు. గురువారం తుంగభద్ర గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థులు బ్యాంకుల్లో ఖాతాలను ఏర్పాటు చేసుకోవాలని, ఆ ఖాతాల్లో లావాదేవీలు జరుపుకోవాలని సూచించారు. పాఠశాలలోని 220 మంది విద్యార్థులకు ఖాతాలను ప్రారంభించారు. బ్యాంకు సిబ్బంది త్రివేణి, భీముడు, రవి, బ్యాంకు వ్యాపారవేత్తలు దేవిరెడ్డి, వీరేష్ పాల్గొన్నారు.

'పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం కోసం నిధులు మంజూరు'

జూపాడుబంగ్లా: మండలంలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం, లైట్లు, ఫ్యాన్లు అమర్చేందుకు రూ.3.15లక్షల నిధులు మంజూరైనట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. మండలం జిల్లా పరిషత్ హైస్కూలు, జూపాడుబంగ్లా, చాబోలు ప్రాథమిక పాఠశాలలు, పారుమంచాల మెయిన్, భైరెడ్డినగర్ పాఠశాల, తరిగోపుల మెయిన్ పాఠశాల, తర్తూరు స్పెషల్ స్కూళ్లకు సర్వశిక్షాభియాన్ కింద ఒక్కో పాఠశాలకు రూ.45వేలు మంజూరయ్యాయని అన్నారు. హెచ్ఎంలతో సమావేశం నిర్వహించి నిధులను వినియోగించుకునేలా చర్యలు చేపడతామన్నారు.

చవితి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి


పట్టణంలో వినాయక విగ్రహాలు విక్రయిస్తున్న దృశ్యం


అమ్మకానికి ఉంచిన పూజ సామగ్రి

నందికొట్కూరు రూరల్: పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలకు కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించేందుకు మండపాలను సిద్ధం చేసింది. పట్టణంలోని పలు వీధులు, కాలనీల్లో పెద్ద సంఖ్యలో విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. మండపాలను అరటి ఆకు, టెంకాయ తోరణాలు, రంగురంగుల కాగితాలు, విద్యుత్ దీపాలతో అలకరించారు. కర్నూలు, హైదరాబాద్ నగరాల నుంచి వినాయక విగ్రహాలను తీసుకువచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. ఇళ్లలో పూజలు నిర్వహించుకునేందుకు మట్టి వినాయక విగ్రహాల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వ్యాపారులు తోపుడుబండ్లపై చిన్నచిన్న మట్టి విగ్రహాలను పెట్టుకుని అమ్మకాలు సాగిస్తున్నారు. చవితికి పత్రెర, మామిడాకు, పూలు, పండ్ల విక్రయాలు జోరందుకున్నాయి. నందికొట్కూరు పట్టణంలో 5 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

చవితికి మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని ఆవుల సంఘం, దాతల సహకారంతో గురువారం భక్తులకు మట్టి గణనాథుల విగ్రహాలను పంపిణీ చేశారు. నంద్యాలలో మట్టితో తయారు చేసిన గణేష్ విగ్రహాలను నందికొట్కూరుకు తీసుకుని వచ్చి వెయ్యి గణేష్ ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలను పూజించడం వల్ల సకాల సిద్ధి ప్రాప్తిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చలపతిరావు, బి.సురేష్‌గుప్తా, శ్రీనివాసులు, రాజశేఖర్ పాల్గొన్నారు. పట్టణంలోని స్కాలర్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి సంబరాలను గురువారం జరుపుకున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలకు పూజలు నిర్వహించారు. చవితి విశిష్టతను గూర్చి కరస్పాండెంట్ శివప్రసాద్ వివరించారు.

పగిడ్యాలలో..

వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో గణనాథులను ప్రతిష్ఠించేందుకు కమిటీ నిర్వాహకులు మండపాలను సిద్ధం చేశారు. నిర్వాహకులు పట్టణాల నుంచి విగ్రహాలతో పాటు పూజ సామగ్రిని తీసుకుని వచ్చి ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు.


భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న దాతలు


సిద్ధం చేసిన మండపాలు

'ఓటమి భయంతోనే రెఫరెండం కాదంటున్న టీడీపీ నాయకులు'


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య

నందికొట్కూరు రూరల్: ఓటమి భయంతోనే నంద్యాల ఉప ఎన్నిక రెఫరెండం కాదని టీడీపీ నాయకులు చెబుతున్నారని ఎమ్మెల్యే వై.ఐజయ్య అన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో గురువారం విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉప ఎన్నిక రెఫరెండం కానప్పుడు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ఎన్నికలకు రావాలని సవాలు విసిరారు. 2019 ఎన్నికలకు నంద్యాల ఉప ఎన్నిక తాము రెఫరెండంగా భావించి పార్టీ అధ్యక్షుడు జగన్, వైసీపీ నాయకులు ప్రచారం నిర్వహించామన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీ గెలుపొందడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

ప్రైవేటు పాఠశాలల బంద్ విజయవంతం


రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేటు పాఠశాలల యజమాన్యం

నందికొట్కూరు టౌన్: జిల్లా ప్రైవేట్ స్కూళ్ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని చేపట్టిన ప్రైవేట్ పాఠశాలల బంద్ విజయవంతమైనట్లు నందికొట్కూరు ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు తెలిపాయి. గురువారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘం నాయకులైన శివ, ఆనంద్, రామచంద్రనాయక్, నాగరాజు, ధనుంజయుడు, రమణ దాడికి పాల్పడ్డారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీతిబాయి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన వారిపై విద్యార్థి నాయకులు చేసిన దాడి హేయమైన చర్య అన్నారు. పాఠశాల యజమాన్యం జరిగిన సంఘటనపై పోలీసులకు చట్టపరంగా సహకరిస్తున్నా విద్యార్థి నాయకులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఆస్పత్రులు, వైద్యులపై జరిగే హింసాత్మక చర్యలకు ఏర్పాటు చేసిన చట్టాల తరహాలో ప్రైవేటు పాఠశాలలకు రక్షణ, భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో విద్యార్థి సంఘాలు పాల్పడే దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, కళాశాలల యజమాన్యాలు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానం ద్వారా ఎరువుల పంపిణీ


బయోమెట్రిక్‌తో ఎరువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

పగిడ్యాల: మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలోని సత్యసాయి ఎరువుల దుకాణంలో బయోమెట్రిక్ విధానం ద్వారా గురువారం ఎరువుల పంపిణీని ప్రారంభించారు. వ్యవసాయాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో కూడ బయోమెట్రిక్ మిషన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో మిషన్లను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రవీంద్రారెడ్డి తెలిపారు. బయోమెట్రిక్ ద్వారా ఎరువుల పంపిణీలో అవకతవకలను నివారించవచ్చన్నారు. ఎరువులు కావాల్సిన రైతులకు బయోమెట్రిక్ విధానం ద్వారానే అందజేస్తామని, ఈ విధానంపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

'28నుంచి జీపు జాతా'

నందికొట్కూరు టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను దోచుకొని తగిన ఫలితం ఇవ్వడం లేదని వారి సమస్యలను గొంతెత్తి చాటడానికి పట్టణంలో 28, 29వ తేదీల్లో ప్రచార జీపుజాతా చేస్తున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి భాస్కరరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్మికుల సమస్యలపై, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, రోజువారీ కూలీ ఉద్యోగుల సమస్యలను తెలుపుతూ సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నగేష్, ప్రేమరాజు, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలపై ఫిర్యాదు


ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తున్న రమేష్‌బాబు

జూపాడుబంగ్లా జూపాడుబంగ్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై అమరావతిలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సెక్రటరీ రాములుకు బుధవారం ఫిర్యాదు చేసినట్లు సీపీఐ తాలుకా సహాయ కార్యదర్శి రమేష్‌బాబు తెలిపారు. సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు కూడ సక్రమంగా అందించడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మెస్ బిల్లులు తయారు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్యార్థుల సమస్యలపై లేదని మండిపడ్డారు. విద్యార్థులు దోమలతో అల్లాడుతున్నారని పేర్కొన్నారు. సమస్యలపై ప్రిన్సిపుల్ సెక్రటరీ రాములుకు వివరించామని తెలిపారు. విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపుల్ సెక్రటరీ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: డిప్యూటీ తహసీల్దార్

బండిఆత్మకూరు: ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ ఆల్ఫ్రెడ్ సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ రోజురోజుకూ పెరిగిపోతోందని, అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు సాంకేతికతపై శిక్షణ పొందాలని సూచించారు. సాంకేతికతను అందిపుచ్చుకునేవారే కాలంతో పోటీ పడగలరని పేర్కొన్నారు. రెవెన్యూను ప్రభుత్వం ఎక్కువ శాతం టెక్నాలజీతో అనుసంధానం చేస్తోందని తెలిపారు.

'కట్టమంచి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి'



కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న నాయకులు, విద్యార్థినులు

నంద్యాల (ఎడ్యుకేషన్): విద్యార్థిని ప్రీతిబాయి ఆత్మహత్యకు కారణమైన కర్నూలులోని కట్టమంచి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ నాయకులు ధనుంజయుడు, రఫీ, చిన్నా డిమాండ్ చేశారు. ప్రీతిబాయి ఆత్మకు శాంతి చేకూరాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యార్థినులతో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థి సంఘాలకు వ్యతిరేకంగా ధర్నాలు, బంద్‌లు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ వారు ప్రైవేటు పాఠశాలలు ఎంత వరకు ప్రభుత్వ విధానాలను అనుసరిస్తున్నాయో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. విద్యా హక్కు చట్టం పాటించని పాఠశాలలపై ప్రత్యక్ష దాడులు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాము, ఇంతియాజ్, హరిబ్ పాల్గొన్నారు.

'వేతన సవరణ కమిషన్‌ను నియమించాలి'



మాట్లాడుతున్న మాణిక్యంరాజు

నంద్యాల (ఎడ్యుకేషన్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కమిషన్‌ను తక్షణమే నియమించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యంరాజు డిమాండ్ చేశారు. గురువారం నంద్యాలలోని ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మాణిక్యంరాజు మాట్లాడుతూ 10 నెలల పీఆర్సీ అరియర్స్ బకాయిలు కూడా ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పీఆర్సీ బకాయిలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. పండిట్, పీఈటీ అప్‌గ్రేడ్ పోస్టులను పదోన్నతుల ద్వారా తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, శివయ్య, ఇద్రూస్ బాషా, ప్రకాశ్‌రావు, నాగేంద్రప్రసాద్, రామకృష్ణయ్య, రమేష్ పాల్గొన్నారు.

'అభివృద్ధికే ఓటేశారు'

నంద్యాల టౌన్: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలుస్తుందని మహానంది మండల టీడీపీ నాయకుడు సుబ్బరామయ్య అన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలు టీడీపీ చేస్తున్న అభివృద్ధిని ఆశీర్వదించడంలో భాగంగా ఓటర్లు తీర్పు ఇస్తున్నారన్నారు. టీడీపీ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసే విధంగా పాలన కొనసాగుతున్నదని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో టీడీపీ భారీ మెజార్టీతో గెలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ మండల నాయకులు ఎంపీటీసీలు నాగరాజు, దస్తగిరి, శ్రీనివాసులు, ప్రసాద్, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.

గొడవలు చేస్తే కఠిన చర్యలు: ఎస్ఐ

గడివేముల: వినాయక చవితి సందర్భంగా మండపాల వద్ద అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గడివేముల ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు మండపాన్ని ఎత్తుగా కట్టవద్దన్నారు. మత సామరస్యాన్ని పాటిస్తూ వినాయక చవితి పండుగను చేసుకోవాలన్నారు. మండపాల వద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెట్టవద్దన్నారు. వినాయక నిమజ్జనం మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ఎస్ఐ రామాంజనేయరెడ్డి

మట్టి వినాయకులనే పూజిద్దాం

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 5 వేల మట్టి వినాయకుల పంపిణీ

నంద్యాల: మట్టి వినాయకులను పూజిద్దాం.. కాలుష్యాన్ని నివారిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం.. అనే నినాదంతో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 వేల మట్టి వినాయక విగ్రహాల పంపిణీకి విశేష స్పందన లభించింది. గురువారం నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వేదికగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్లాస్టరాఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే అనర్థాలు వివరిస్తూ కాలుష్య రహిత సమాజ నిర్మాణ సాధన కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వ్యవహరించాల్సిన కర్తవ్యం ఉందని ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిర్వహించిన మట్టి విగ్రహాల పంపిణీకి విశేష స్పందన లభించింది. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో, బాల అకాడమీ విద్యాసంస్థలు, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. నంద్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత వర్ధంశెట్టి జంబులన్న కోడలు వర్ధంశెట్టి విద్యావతి, లిటిల్ స్టార్



మట్టి వినాయకులతో బాల అకాడమీ విద్యార్థులు

హాస్పిటల్ అధినేత డాక్టర్ లయన్ ఆనంద్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ బవిరిశెట్టి శ్రీకాంత్, బచ్చు శ్రీనివాసరాహుల్, జోగరాజు వినయ్‌కుమార్, లయన్ బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్త, బింగుమళ్ల అనిరుథ్, లయన్ కె.జితేంద్రకుమార్, లయన్ డాక్టర్ సీఎన్ ఆనంద్‌లు మట్టి వినాయకుల పంపిణీకి చేయూతనందించారు. పంపిణీకి ఆలయ ముఖ్య నిర్వహణ ప్రతినిధి తిరువీధి వెంకటసుబ్బయ్య ఏర్పాట్లు చేశారు. నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెసల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.భార్గవవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు పాండురంగారావు, శ్యాంసుందర్‌గుప్త, శ్రీకాంత్, బాల అకాడమీ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎం.జీ.వీ.రవీంద్రనాథ్, ప్రిన్సిపాల్ మాధవీలత, గణేష్ ఉత్సవ కేంద్ర సమితి కార్యవర్గ ప్రతినిధులు చింతలపల్లె వాసు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.

రత్న గణపతి ప్రతిష్ఠకు ఏర్పాట్లు సిద్ధం

నంద్యాల (కల్చరల్): నంద్యాల బాలాజీ కాంప్లెక్స్ కళ్యాణ మండపంలో రత్నగణపతి ప్రతిష్ఠకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. కళ్యాణ మండపం శాశ్వత అధ్యక్షుడు కశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి గణపతి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 31 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను చేస్తున్నట్లు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ సహిత గణపతిని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈసారి పర్యావరణ సహితంగా మట్టి గణపతిని ఏర్పాటు చేసి ప్రతిష్ఠిస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం హస్తకళల నిపుణులు టంగుటూరు నుంచి పిలిపించినట్లు తెలిపారు. శుక్రవారం రత్న గణపతిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యదర్శి నారాయణ శ్రీనివాస్‌కుమార్, సురేష్, గంగిశెట్టి అన్నయ్య, సముద్రాల రామసుబ్బయ్య, నూకల సుదర్శనం, కశెట్టి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న కమిటీ సభ్యులు

బండిఆత్మకూరులో..

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాలకు గణనాథులు చేరుకున్నారు. నిర్వాహకులు వేలాది రూపాయలు ఖర్చు చేసి గణనాథులను నంద్యాల పట్టణంలో కొనుగోలు చేశారు. శుక్రవారం పండుగ కావటంతో గురువారం ఉదయం నుంచే ట్రాక్టర్లు, మినీ ఆటోలు, వ్యాన్‌లలో యువత నంద్యాలకు వచ్చి గణనాథులను తీసుకెళ్లారు. జై గణేశా.. గణపతి బొప్ప మోరియా అంటూ కేరింతలు కొడుతూ తీసుకెళ్లారు. గ్రామాల్లోని కూడళ్లలో గణనాథుని కొలువుకు ప్రత్యేకంగా అలంకరించిన మంటపాలు సిద్ధం చేశారు. పత్రి, పూలదండలు, పండ్లు కొనుగోలు చేశారు. మండల వ్యాప్తంగా 50కిపైగానే గణనాథుడి విగ్రహాలు కొలువు తీరనున్నాయి.

ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ

వినాయక చవితి వేడుకను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ఎం.విష్ణునారాయణ తెలిపారు. గ్రామాలలో కొలువైన గణనాథుల మంటపాల వద్ద నిర్వాహకులు విధిగా కాపలా ఉండాలన్నారు. ఎలాంటి గొడవలు లేకుండా సంతోషంగా వేడుకను నిర్వహించుకోవాలని కోరారు. మండపాలకు అనుమతి ఉండాలన్నారు.

మహానందిలో..

నంద్యాల టౌన్: వినాయక చవితిని ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మహానంది మండల ఎస్ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటులో స్థానిక పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. మీ-సేవ కేంద్రంలో నమోదు చేసుకొని స్టేషన్‌లో రసీదు చూపించాలన్నారు. గ్రామాల్లో వాహన రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా శబ్ద కాలుష్యం తగ్గించి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి వేళలో శబ్ధకాలుష్యం వల్ల స్థానికులకు ఇబ్బందులు కలుగుతాయని, వాటిని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. రికార్డు డ్యాన్స్‌లు, సినిమా పాటలు నిషేధమని తెలిపారు. పాఠశాలకు, ఆసుపత్రుల దగ్గర విగ్రహాలు ఏర్పాటు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విగ్రహాలకు ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్రామస్థులు ఐకమత్యంగా వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.

గోస్పాడులో..

మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ నరేష్ అన్నారు. అల్లర్లు జరిగితే విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తీసుకున్న వారు బాధ్యులవుతారని అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలు మండలంలో ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలన్నారు. విగ్రహాల వద్ద రాజకీయ చర్యలు చేయకూడదన్నారు.

ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన వెబ్ చానల్‌పై కేసు నమోదు

నంద్యాల ఎడ్యుకేషన్: ఎన్నికల సంఘం నిబంధనలు అతిక్రమించిన తెలుగు న్యూస్ నేటి భారతం డాట్ కామ్ అనే వెబ్ న్యూస్ చానల్‌పై గురువారం స్థానిక మూడో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలను ఎగ్జిట్ పోల్స్ ద్వారా సోషల్ మీడియాలో వెల్లడించడంపై ఆ వెబ్ చానల్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఎంఈవో

మద్దికెర: ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంఈవో రంగ స్వామి ఆదేశించారు. మద్దికెర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు మధ్యాహ్న భోజన పథకంలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లను త్వరలోనే మంజూరు చేస్తుందని అన్నారు.

రైతుల అభివృద్ధికి చేయూత: డ్వామా పీడీ

తుగ్గలి: రైతుల అభివృద్ధికి చేయూతనందిస్తు న్నామని డ్వామా పీడీ పుల్లారెడ్డి తెలిపారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టలేక పండ్లతోటలు, మల్బరీ పంటలు సాగు గతంలో చేపట్టలేకపో యారని, ఉపాధి హామీ పథకం ద్వారా సబ్సిడీ కింద బిల్లులు అందజేయడంతో రైతులు మల్బరీ పంటలు సాగు చేసి అభివృద్ధి చెందు తున్నారని తెలిపారు. పెండేకల్లు గ్రామంలో గురువారం మల్బరీ పంటను పరిశీలించి చెట్లను తనిఖీ చేశారు. అక్కడికి చేరుకున్న సర్పంచ్ వీరభద్రప్ప, రైతులు పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే అందజేయా లని కోరారు. అలాగే మల్బరీ పంటలు సాగు చేసిన రైతులకు కూడా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే మంజూరు చేయాలని కోరారు. అనంతరం పీడీ మాట్లాడుతూ



రైతులతో మాట్లాడుతున్న పీడీ పుల్లారెడ్డి

పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. నీరు సమృ ద్ధిగా ఉన్న రైతులు దరూ మల్బరీ సాగుపై దృష్టి సారించాలని సూ చించారు. మల్బరీ పంట సాగుకు, చెట్ల ఏర్పాటుకు దాదా పు రూ.4 లక్షలు ఉపాధి హామీ పథకం కింద అందజేస్తామని తెలి పారు. కార్యక్ర మంలో సెరికల్చర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నజీర్, విశ్వ నాథ్‌రావు, సత్యనారాయణ, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

నేడు వినాయక చవితి

● ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

పత్తికొండటౌన్: వినాయక చవితి ఉత్సవా లను ఘనంగా నిర్వహించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విగ్రహాలను కొలువుదీర్చేందుకు మండపాలను సిద్ధం చేశారు. మండపాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పే వారు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించడంతో నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌కు తరలి వచ్చి అనుమతుల కోసం పోలీసులను ఆశ్రయించారు. శుక్రవారం జరుగనున్న చవితి వేడుకల సందర్భంగా మండపాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వ హించనున్నారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపుచ్చారు.

దేవనకొండలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశా రు. ఈ సందర్భంగా మండపాలను ఆయా గ్రామాల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు.

'బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలి'

పత్తికొండటౌన్: బ్యాంకులతో సంబంధం లేకుండా నాయీ బ్రాహ్మణులకు రుణాలు మంజూరు చేయాలని పత్తి కొండ నాయి బ్రాహ్మణ సంక్షే మ సేవా సంఘం ఉపాధ్య క్షుడు శేఖర్, కార్యదర్శి వెంకటే శ్వర్లు, దేవనకొండ మండల నాయకులు పుల్లయ్య నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావును కోరారు. వారు విజయవాడలో బుధవారం రాత్రి ఆయనను



నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్‌తో నాయకులు

కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ బ్యాంకు చుట్టూ రుణాల కోసం తిరగకుండా నేరుగా రుణాల ఫెడరేషన్ ద్వారా మంజూరు చేయాలని కోరగా అందుకు ఫెడరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు సానుకూ లంగా స్పందించారని, సీఎం చంద్రబాబుతో కలిసి చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. నాయి బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను అరిక ట్టాలని, గతంలో నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన భూములను సొంత భూములుగా గుర్తించాలని కోరినట్లు వారు తెలిపారు.

అక్రమాలపై విచారణ జరపాలి: సీపీఐ

పత్తికొండటౌన్: పత్తికొండ మేజర్ పంచాయతీలో పింఛన్ల పంపిణీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడినవారిపై క్రిమి నల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ పట్టణ కార్య



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

దర్శి సురేంద్రకుమార్, సహాయ కార్యదర్శి నెట్టి కంఠయ్య డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వ ర్యంలో తహసీల్దార్ పుల్లయ్యకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమ ర్పించారు. వారు మాట్లాడుతూ మృతి చెందిన వారి పేర్ల మీద రూ.లక్షల్లో పింఛన్ డబ్బు లను స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకో వాలని కోరారు. పంచన్ డబ్బులను కాజేసిన గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశా రు. చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు చేపడ తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాషా, రామకృష్ణ, నాగేష్, సంజీవ్, అశోక్, ఓబులేసు, హనుమన్న తదిత రులు పాల్గొన్నారు.

పైపులైన్‌కు మరమ్మతులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

తుగ్గలి: పైపులు ధ్వంసమై పాఠశాలకు తాగునీరు అందకపోవడంతో 'సారు పట్టించుకోండి' అన్న శీర్షికతో ఆంధ్రజ్యో తిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు గురువా రం మరమ్మతులు చేయించారు. పెండేక ల్లులోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పైపులు పగిలిపోయి తాగునీరు అందక విద్యార్థులు అవస్థలు పడుతుంటే అధికా రులు పట్టించుకోకపోవడంతో ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన వ్యాయామ ఉపా ధ్యాయుడు వేణు తన సొంత ఖర్చులతో పైపులను మరమ్మతులు చేయించడంతో పాటు ట్యాంకులను శుభ్రం చేయించారు.

'నిధుల మంజూరు'

దేవనకొండ: పెండింగ్‌లో ఉన్న 2015 సంవత్సరానికి చెందిన పంట నష్ట పరి హారం నిధులు మంజూరయ్యాయని మం డల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లా డుతూ 2015 సంవత్సరంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారాన్ని మంజూ రు చేసిందని తెలిపారు.పరిహారం మంజూరై బ్యాంక్ ఖాతాల్లో జమకాని రైతు లకు ఖాతాలను సరి చేసి ట్రెజరీ ద్వారా త్వరలోనే జమచేస్తామని తెలిపారు.

అండగా ఉంటాం: సీపీఐ

మద్దికెర: అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న సుధాకర్ కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు భీమలింగప్ప అన్నారు. గురువారం సుధాకర్ కుటుంబాన్ని పరా మర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు కుటుం బాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. రైతు కుటుంబా నికి బ్యాంకు లో తీసుకున్న అప్పులను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. కార్యక్ర మంలో సీపీఐ నాయకులు రాజాసాహెబ్, కారన్న, తిమ్మ య్య, హనుమప్ప, నాగ రాజు, నాగిరెడ్డి, రామాంజనేయులు, వీరాం జనేయులు తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కారంలో విఫలం'

దేవనకొండ: గ్రామాల్లో నెల రోజులుగా తాగునీటి సమస్యను పరిష్క రించడంలో అధికా రులు విఫలమ య్యారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటే శ్వర్లు, సీపీఐ నాయకులు శేఖర్,



ఖాళీబిందెలతో ఎంపీడీవోకు వినతిపత్రం

వెంకటేశ్వర్లరెడ్డి ఆరోపించారు. వ్యవసాయ కా ర్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీ డీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషాకు ఖాళీబిందెలతో వెళ్లి విన తిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ 45రోజుల నుంచి దేవనకొండలో మంచినీటి కొరత ఏర్పడినప్పటికీ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ప్రజలు గ్రామాల్లో మంచినీటి కొరత వల్ల తీవ్ర ఇబ్బం దులను ఎదుర్కొంటున్నారని, డబ్బులు వెచ్చించి నీటిని కొనుగోలు చేసే పరిస్థితి నెల కొందని ఆవేదన వ్యక్తంచేశారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోకపోవడం దారు ణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు నెట్టేకల్లు, జనార్దన్, బైలర్ బాషా, రామాంజి, హనుమప్ప, తరుణ్ తదిత రులు పాల్గొన్నారు.

'లింగాకర్షణ బుట్టలతో పురుగుల నివారణ'

దేవనకొండ: లింగాకర్షణ బుట్టలతో పత్తిపంటల్లో పురుగులను నివారించవ చ్చునని మండల వ్యవసా యాధికారి అల్తాఫ్అలీఖా న్ అన్నారు. గురువారం మండలంలోని కుంక నూరు గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తిపంటను పరిశీలించారు. వర్షాధారం కింద సాగు చేసిన పత్తి పంటను బెట్టరాకుండా కాపాడుకోవడానికి



పత్తి పంట పరిశీలన

19-19-19 లేదా 17-17-17 నీటిలో కలిపి ఎరు వులను లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేస్తే 30రోజుల వరకు బెట్ట నుండి కాపాడుకోవచ్చున్నారు. పత్తిపం టను ఆశించే గులాబీరంగు నివారణకై ప్రొఫె నోపాస్ 2మి.లీ నీటికి చొప్పున పిచికారి చేసి డెల్టాటాపులను ఎకరాకు 20చొప్పున పొలంలో ఏర్పాటు చేసి నివారించవచ్చున్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు ఇండిక్లోప్రిడ్ 600ఎస్ఎఫ్ అనే మందును 100మి.లీ ఎక రాకు పిచికారి చేసినా లేక మోనోప్రోపాస్ కాండం వెంట విడిచినా నివారించవచ్చున న్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధి కారుల సలహాలను, సూచనలను పాటించాల న్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బోజరాజు, రైతులు పాల్గొన్నారు.

'ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం'

మద్దికెర: మద్దికెర గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతు సుధాకర్ మృతి చెందిన విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తహసీల్దార్ నరసింహులు తెలిపారు. గురువారం విలేఖ ర్లతో మాట్లాడుతూ వీఆర్‌వో సమాచారం మేరకు కుటుంబ సభ్యుల వివరాలు కూడా సేకరించామని తెలిపారు. రైతులు ఆత్మస్థై ర్యంతో ముందుకు సాగాలని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు.

'ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదర్శంగా తీసుకోవాలి'

తుగ్గలి: ఎలాంటి అవినీతి పాల్పడకుండా సక్రమంగా పనులు చేయించి ఉత్తమ ఫీల్డ్అ సిస్టెంట్‌గా ఎంపికైన రాజునాయక్‌ను ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ డీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ గోపాల్ రావు సూచించారు. ఆగస్టు 15న ఉత్తమ కలె క్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఫీల్డ్అసిస్టెంట్‌గా అవార్డు తీసుకున్న ఉప్పర్లపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ రాజునాయక్‌ను గురువారం సన్మానించారు. వారు మాట్లాడుతూ 6సార్లు ఉత్తమ ఫీల్డ్ అసి స్టెంట్‌గా ఎంపిక కావడంతో రెండుసార్లు జాతీయ అవార్డులు తీసుకోవడం ఎంతో గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాధవశంకర్, ఈసీ రాఘవేంద్ర, టీఏలు రమేష్, ఆలీఖాన్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఎంఈవో

మద్దికెర: ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఎంఈవో రంగస్వామి ఆదేశించారు. మద్దికెర గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు మధ్యాహ్న భోజనం పథకంలో అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం గ్యాస్ కనెక్షన్లను త్వరలోనే మంజూరు చేస్తుందని అన్నారు.

రైతుల అభివృద్ధికి చేయూత: డ్వామా పీడీ

తుగ్గలి: రైతుల అభివృద్ధికి చేయూతనందిస్తున్నామని డ్వామా పీడీ పుల్లారెడ్డి తెలిపారు. ఎక్కువ పెట్టుబడులు పెట్టలేక పండ్లతోటలు, మల్బరీ పంటలు సాగు గతంలో చేపట్టలేకపోయారని, ఉపాధి హామీ పథకం ద్వారా సబ్సిడీ కింద బిల్లులు అందజేయడంతో రైతులు మల్బరీ పంటలు సాగు చేసి అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. పెండేకల్లు గ్రామంలో గురువారం మల్బరీ పంటను పరిశీలించి చెట్లను తనిఖీ చేశారు. అక్కడికి చేరుకున్న సర్పంచ్ వీరభద్రప్ప, రైతులు పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు వెంటనే అందజేయాలని కోరారు. అలాగే మల్బరీ పంటలు సాగు చేసిన రైతులకు కూడా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే మంజూరు చేయాలని కోరారు. అనంతరం పీడీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. నీరు సమృద్ధిగా ఉన్న రైతులందరూ మల్బరీ సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మల్బరీ పంట సాగుకు, చెట్ల ఏర్పాటుకు దాదాపు రూ.4 లక్షలు ఉపాధి హామీ పథకం కింద అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సెరికల్చర్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నజీర్, విశ్వనాథ్‌రావు, సత్యనారాయణ, మహమ్మద్ రఫి తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న పీడీ పుల్లారెడ్డి

నేడు వినాయక చవితి

● ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

పత్తికొండటౌన్: వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. విగ్రహాలను కొలువుదీర్చేందుకు మండపాలను సిద్ధం చేశారు. మండపాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని సూచించడంతో నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌కు తరలి వచ్చి అనుమతుల కోసం పోలీసులను ఆశ్రయించారు. శుక్రవారం జరుగనున్న చవితి వేడుకల సందర్భంగా మండపాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపుచ్చారు.

దేవనకొండలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మండపాలను ఆయా గ్రామాల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు.

'బ్యాంకులతో సంబంధం లేకుండా రుణాలు మంజూరు చేయాలి'

పత్తికొండటౌన్: బ్యాంకులతో సంబంధం లేకుండా నాయీ బ్రాహ్మణులకు రుణాలు మంజూరు చేయాలని పత్తికొండ నాయి బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షుడు శేఖర్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, దేవనకొండ మండల నాయకులు పుల్లయ్య నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావును కోరారు. వారు విజయవాడలో బుధవారం రాత్రి ఆయనను కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా గురువారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ బ్యాంకు చుట్టూ రుణాల కోసం తిరగకుండా నేరుగా రుణాల ఫెడరేషన్ ద్వారా మంజూరు చేయాలని కోరగా అందుకు ఫెడరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించారని, సీఎం చంద్రబాబుతో కలిసి చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. నాయి బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, గతంలో నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన భూములను సొంత భూములుగా గుర్తించాలని కోరినట్లు వారు తెలిపారు.



నాయి బాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్‌తో నాయకులు

అక్రమాలపై విచారణ జరపాలి: సీపీఐ

పత్తికొండటౌన్: పత్తికొండ మేజర్ పంచాయతీలో పింఛన్ల పంపిణీలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడినపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సురేంద్రకుమార్, సహాయ కార్యదర్శి నెట్టి కంఠయ్య డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ పుల్లయ్యకు సీపీఐ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ మృతి చెందిన వారి పేర్ల మీద రూ.లక్షల్లో పింఛన్ డబ్బులను స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. పంఛన్ డబ్బులను కాజేసిన గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. చర్యలు చేపట్టకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాషా, రామకృష్ణ, నాగేష్, సంజీవ్, అశోక్, ఓబులేసు, హనుమన్న తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

పైపులైన్‌కు మరమ్మతులు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

తుగ్గలి: పైపులు ధ్వంసమై పాఠశాలకు తాగునీరు అందకపోవడంతో 'సారూ పట్టించుకోండి' అన్న శీర్షికతో ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు గురువారం మరమ్మతులు చేయించారు. పెండేకల్లుఆర్ఎస్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పైపులు పగిలిపోయి తాగునీరు అందక విద్యార్థులు అవస్థలు పడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడంతో ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన వ్యాయామ ఉపాధ్యాయుడు వేణు తన సొంత ఖర్చులతో పైపులను మరమ్మతులు చేయించడంతో పాటు ట్యాంకులను శుభ్రం చేయించారు.

'నిధుల మంజూరు'

దేవనకొండ: పెండింగ్‌లో ఉన్న 2015 సంవత్సరానికి చెందిన పంట నష్ట పరిహారం నిధులు మంజూరయ్యాయని మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ 2015 సంవత్సరంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారాన్ని మంజూరు చేసిందని తెలిపారు.పరిహారం మంజూరై బ్యాంక్ ఖాతాలో జమకాని రైతులకు ఖాతాలను సరి చేసి ట్రెజరీ ద్వారా త్వరలోనే జమచేస్తామని తెలిపారు.

అండగా ఉంటాం: సీపీఐ

మద్దికెర: అప్పులబాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న సుధాకర్ కుటుంబానికి అండగా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు భీమలింగప్ప అన్నారు. గురువారం సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. అనంతరం తహసీల్దార్ నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. రైతు కుటుంబానికి బ్యాంకు లో తీసుకున్న అప్పులను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజాసాహెబ్, కారన్న, తిమ్మ య్య, హనుమప్ప, నాగరాజు, నాగిరెడ్డి, రామాంజనేయులు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

'తాగునీటి సమస్య పరిష్కారంలో విఫలం'

దేవనకొండ: గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు శేఖర్, వెంకటేశ్వరరెడ్డి ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్‌బాషాకు ఖాళీబిందెలతో వెళ్లి వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ 45రోజుల నుంచి దేవనకొండలో మంచినీటి కొరత ఏర్పడినప్పటికీ సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ప్రజలు గ్రామాల్లో మంచినీటి కొరత వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డబ్బులు వెచ్చించి నీటిని కొనుగోలు చేసే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నెట్టేకల్లు, జనార్ధన్, టైలర్ బాషా, రామాంజి, హనుమప్ప, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



ఖాళీబిందెలతో ఎంపీడీవోకు వినతిపత్రం

'ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం'

మద్దికెర: మద్దికెర గ్రామంలో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతు సుధాకర్ మృతి చెందిన విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లిన్నట్లు తహసీల్దార్ నరసింహులు తెలిపారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ వీఆర్‌వో సమాచారం మేరకు కుటుంబ సభ్యుల వివరాలు కూడా సేకరించామని తెలిపారు. రైతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు.

'లింగాకర్షణ బుట్టలతో పురుగుల నివారణ'

దేవనకొండ: లింగాకర్షణ బుట్టలతో పత్తిపంటలో పురుగులను నివారించవచ్చునని మండల వ్యవసాయాధికారి అల్తాఫ్‌ఆలీఖాన్ అన్నారు. గురువారం మండలంలోని కుంకనూరు గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తిపంటను పరిశీలించారు. వర్షాధారం కింద సాగు చేసిన పత్తి పంటను బెట్టరాకుండా కాపాడుకోవడానికి 19-19-19 లేదా 17-17-17 నీటిలో కలిపి ఎరువులను లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేస్తే 30రోజుల వరకు బెట్ట నుండి కాపాడుకోవచ్చునన్నారు. పత్తిపంటను ఆశించే గులాబీరంగు నివారణకై ప్రొఫేనోపాస్ 2మి.లీ నీటికి చొప్పున పిచికారి చేసి డెల్టాట్రాపులను ఎకరాకు 20చొప్పున పొలంలో ఏర్పాటు చేసి నివారించవచ్చునన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు ఇండిక్లోట్రైడ్ 600ఎస్ఎఫ్ అనే మందును 100మి.లీ ఎకరాకు పిచికారి చేసినా లేక మెనోప్రోటోపాస్ కాండం వెంట విడిచినా నివారించవచ్చునన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారుల సలహాలను, సూచనలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో బోజరాజు, రైతులు పాల్గొన్నారు.



పత్తి పంట పరిశీలన

'ఫీల్డ్ అసిస్టెంట్‌ను ఆదర్శంగా తీసుకోవాలి'

తుగ్గలి: ఎలాంటి అవినీతి పాల్పడకుండా సక్రమంగా పనులు చేయించి ఉత్తమ ఫీల్డ్‌అసిస్టెంట్‌గా ఎంపికైన రాజునాయక్‌ను ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ గోపాల్‌రావు సూచించారు. ఆగస్టు 15న ఉత్తమ కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఫీల్డ్‌అసిస్టెంట్‌గా అవార్డు తీసుకున్న ఉప్పర్లపల్లె ఫీల్డ్ అసిస్టెంట్ రాజునాయక్‌ను గురువారం సన్మానించారు. వారు మాట్లాడుతూ 6సార్లు ఉత్తమ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఎంపిక కావడంతో రెండుస్లారు జాతీయ అవార్డులు తీసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మాధవశంకర్, ఈసీ రాఘవేంద్ర, టీఏలు రమేష్, ఆలీఖాన్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి: సీఐ


సీఐ ప్రసాద్

ఎమ్మిగనూరు టౌన్: శుక్రవారం నుంచి జరిగే వినాయక చవితి ఉత్సవాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఉత్సవాల్లో, నిమజ్జన కార్యక్రమంలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠ చేసే మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద శబ్ద కాలుష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా మండపాల వద్ద ఖచ్చితంగా నిర్వాహకులు ఉండాలని సూచించారు.

ప్రబలుతున్న విషజ్వరాలు


ముగతి పేటలో రోడ్డు మధ్యే మురుగు నీరు ఇన్‌సెట్‌లో పెద్దబావి పాంతంలో

- మలేరియా, టైఫాయిడ్, డెంగీతో విలవిల్లాడుతున్న ఎమ్మిగనూరు ప్రజలు
- పారిశుధ్య లోపమే కారణం
- ఫాగింగ్ చేసి చేతులు దులుపుకున్న మున్సిపల్ అధికారులు

ఎమ్మిగనూరు: పట్టణంలో పారిశుధ్య పనులు అరకొరగా చేపడుతుండటంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. చిన్న వర్షానికే రోడ్లపై వర్షపు నీరు నిలుస్తుండటంతో దోమలు వృద్ధిచెందే అవకాశముంది. అలాగే మురుగు కాలువలు నిండి ఆ నీరు కూడా రోడ్లపైనే ప్రవహిస్తోంది. పట్టణంలోని లక్ష్మీపేట, ఎస్సీ కాలనీ, ముగతిపేట, కటిక వీధి, వడ్డె వీధి, సున్నంబట్టి వీధి, పాత 11వ వార్డు, కోర్టు వీధి, శారద కాన్వెంట్, లింగాపురం రామయ్య కొట్టాల, మునెప్ప నగర్, ఎంఎస్ నగర్, సాయినగర్, ప్రాంతాల్లో జనం రోగాలబారిన పడుతున్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకడమే గాక డెంగీ కూడా సోకుతోందని సమాచారం.

డెంగీ కేసులు నమోదు

రెండు రోజుల క్రితం కలుగొట్ల రోడ్డులోని క్రాంతి నగర్‌లోని సునీల్‌కుమార్ కుమారుడు ఏనిమిదేళ్ల పవన్‌కుమార్‌కు డెంగీ సోకగా తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స చేసినప్పటికీ జబ్బు నయం కాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. అలాగే శారద కాన్వెంట్ ప్రాంతంలో సైతం ఓ బాలికకు డెంగీ సోకి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

ఫాగింగ్‌తో సరిపెట్టిన మున్సిపల్ అధికారులు

మున్సిపల్ అధికారులు దోమల నివారణకు పారిశుధ్య పనులు చేపట్టి, పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకుండా కేవలం ఫాగింగ్‌కే పరిమితమైనట్లు సమాచారం. చెత్త తొలగించడం, మురుగు కాలువల శుభ్రం చేయటం, బ్లీచింగ్ పౌడరు చల్లడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కో ఆప్షన్ సభ్యుల కాలనీల్లో సైతం

33వ వార్డులో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో పాటు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు ఉన్నా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురికి వాడల్లో శానిటేషన్ పనుల విషయాన్ని చైర్మన్ గానీ, అటు వైస్ చైర్మన్ గానీ పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యే వచ్చినప్పుడే కనిపించే అధికారులు

ఎమ్మెల్యే పర్యటించినపుడు లేక అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో మాత్రమే అధికారులు వీధుల్లో కనిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రులు జ్వరాల బారిన పడిన వారితో కిటకిటలాడుతున్నాయంటే ఏ మేరకు ప్రజలు రోగాల బారిన పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

కాలువలు సక్రమంగా లేవు



మురుగు కాలువలు సరిగా లేకపోవడంతో పై నుంచి వచ్చే మురుగు నీరు ఇళ్ల ముందే ప్రవహిస్తున్నాయి. దోమలు, ఈగలు ఇళ్లలోకి వస్తున్నాయి, నివారించాలి. - ఈరన్న, పాత 11వ వార్డు

అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలి



పారిశుధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో మురుగు నీరు ఎక్కడంటే అక్కడే నిలిచి పోతున్నాయి. దీంతో ఆయా కాలనీ వాసులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులకు గురవుతున్నారు.
- శ్రీనివాసులనాయుడు, ఎమ్మిగనూరు

'సేవా కార్యక్రమాల్లో ముందుంటాం'


ఆశ్రమానికి బియ్యం ప్యాకెట్లు అందజేస్తున్న జనసేన నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: సేవా కార్యక్రమాల్లో ముందుంటామని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చల్లా వరుణ్ పేర్కొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీకి బియ్యం ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ప్రతాప్‌రెడ్డి, రాజు, మున్నా, సురేష్, రవి, ఉపేంద్ర, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ గుర్తింపు పట్ల హర్షం..

గోనెగండ్ల: ప్రభుత్వం ఆర్‌ఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని జీవో విడుదల చేయటం పట్ల కర్నూలు జిల్లా ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం కార్యదర్శి ఉస్మాన్ మియా, నాగేశ్వరరెడ్డి, తిరుపతయ్య నాయుడు, బాషా హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు.

'చెత్త నుంచి సంపద సృష్టి అందరి బాధ్యత'


జేమ్స్ కృపావరం

గోనెగండ్ల: చెత్త నుంచి సంపదను సృష్టించి గ్రామ పంచాయతీలకు ఆదాయం ఇవ్వటం అందరి బాధ్యత అని జిల్లా రిసోర్స్ పర్సన్ జేమ్స్ కృపావరం అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు వ్యర్థాల నిర్వాహణలో భాగస్వాములు కావాలని కోరారు. చెత్తను రోడ్లపై, డ్రైనేజీలో వేయరాదన్నారు. ఇంటికి రెండు ప్లాస్టిక్ డబ్బాలను పంచాయతీ సిబ్బంది అందజేస్తుందని, ఆ డబ్బాల్లో తడి, పొడి చెత్తలను వేరుచేసి వేయాలన్నారు. సురేంద్రరావు, శ్రీధర్‌మూర్తి, సతీష్‌కుమార్, తిరుమలేశ్వరరెడ్డి, తాటికొండ వెంకటేశ్వర్లు, బీ. వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'రహదారి పనుల్లో నాణ్యత పాటించాలి'

ఎమ్మిగనూరు టౌన్: రహదారి పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సాయసరస్వతి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 7వ వార్డులో రూ. 5.37లక్షలతో జరుగుతున్న సీసీ రహదారి పనులను ఆమె పరిశీలించారు. నాణ్యత ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. కౌన్సిలర్ శివశంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ న్యామతుల్లా పాల్గొన్నారు.

గోనెగండ్ల ఎస్కేప్ ఛానల్ పరిశీలన


ఛానెల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ

గోనెగండ్ల: స్థానిక తుంగభద్ర దిగువ కాలువ ఎస్కేప్ ఛానల్‌ను జలవనరుల ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ ఎస్ఈ రామచంద్రరావు పరిశీలించారు. శుక్రవారం రోజు కల్లా గోనెగండ్లకు తుంగభద్ర డ్యామ్ నుంచి 130క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు తెలిపారు. 60క్యూసెక్కుల నీరు ఎల్లెల్సీ కాలువ ద్వారా కర్నూలుకు తాగునీటి కోసం, మిగిలిన నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా జీడీపీలో నిల్వ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆర్టీసీలో ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసుల నిలిపివేత : డీఎం

ఎమ్మిగనూరు టౌన్: ఆర్టీసీలో ఏఎన్ఎల్ పార్సిల్ సర్వీసులు నిలిపివేస్తున్నట్లు డిపో మేనేజరు ప్రసాద్ తెలిపారు. గురువారం మాట్లాడుతూ సంబంధిత పార్సిల్ సంస్థ అగ్రిమెంట్ ఈనెల 26కు ముగుస్తుందన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలోనే పార్సిల్ సర్వీసు కార్యక్రమాన్ని చేపడుతుందని, ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, వివిధ సంస్థలు సహకరించాలని కోరారు.

'కట్టమంచి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: కట్టమంచి పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ , ఉపాధ్యక్షులు ఓంకార్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సోమశేఖర్, హేమంత్, శివ, సందీప్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

కట్టమంచి పాఠశాల అధినేత జనార్దన్ రెడ్డిని అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రంగస్వామి, విజేంద్ర, తిమ్మగురుడులు డిమాండ్ చేశారు

నిమజ్జనం ఎలా..

- ప్రాజెక్టు, కుంటల్లో నీరు లేక నిమజ్జనానికి ఇబ్బందులు


వెలవెలబోతున్న గాజులదిన్నె ప్రాజెక్టు

గోనెగండ్ల: శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకలు నిమజ్జనం ఇబ్బందులను ఎదుర్కోనుంది. గాజులదిన్నె ప్రాజెక్టులో నీటిచుక్క లేకపోవడంతో విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలని వినాయక మండలి సభ్యులు తర్జన భర్జన పడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు కురియకపోవడం కారణంగా వాగులు, వంకలు, కుంటలలో నీరు లేదు. మండలంలోని 28 గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకుంటారు. దాదాపు 550 విగ్రహాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. గోనెగండ్ల, గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం, గాజులదిన్నె, హెచ్. కైరవాడి, కులుమాల, అల్వాల, వేముగోడు, పుట్టపాశం, తిప్పనూరు గ్రామాలకు చెందిన వినాయక భక్తులు ఊరేగింపుగా వచ్చి జీడీపీలోని నీటిలో నిమజ్జనం చేసేవారు. ఈ ఏడాది వర్షాలు కురియకపోవడంతో జీడీపీకి వరద నీరు చేరలేదు. గ్రామాల సమీపాల్లో ఉన్న కుంటలు ఎండిపోయాయి. దీంతో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశ్నా ర్థకంగా మారింది.

నిమజ్జనానికి ఇబ్బందే



ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను జీడీపీలో నిమజ్జనం చేసేవాళ్లం. అయితే జీడీపీలో నీరు లేకపోవడంతో ఆదివారం జరిగే నిమజ్జనం ఎక్కడ చేయాలో అంతుచిక్కడం లేదు.
- తిరుపతయ్యనాయుడు, గోనెగండ్ల

ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం



వర్షాలు లేకపోవడంతో గ్రామాల్లోని కుంటలు, చెరువులు, వంకల్లో నీరులేక గణేష్ నిమజ్జనం ఇబ్బందిగానే మారింది. ఎల్లెల్సీ కాలువ విడుదలైతే కొంత వరకు ఊరట చెందవచ్చు. ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నాం. - కృష్ణమూర్తి, ఎస్ఐ గోనెగండ్ల

ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి : ఆర్డీవో


అధికారులు, కమిటీ సభ్యులతో చర్చిస్తున్న ఆర్డీవో ఓబులేషు

ఎమ్మిగనూరు: వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్డీవో ఓబులేషు అన్నారు. గురువారం ఉత్సవాల నిర్వాహణ, నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, పట్టణ వినాయక మండలి కేంద్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ ఏడాది ఎల్లెల్సీ కాలువలో ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేదని, విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు తక్కువ సైజు ఉండే వాటిని ఏర్పాటు చేసుకుంటే నిమజ్జనం చేసేందుకు బాగుంటుందన్నారు. పోలీసు బందోబస్తుతో పాటు మద్యం, మాంసం అమ్మకాలను కట్టడి చేయాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం జరిగే 27 తేదిన డీఎస్పీ బందోబస్తును పర్యవేక్షించనున్నారన్నారు. వినాయక కేంద్ర కమిటీ సభ్యులతో పాటు పట్టణంలో ఆయా ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఎస్ఐలు హరిప్రసాద్, వేణుగోపాల్, జగన్మోహన్ యాదవ్, ఏఈ ఆదినారాయణరెడ్డి, కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు శివకుమార్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్..

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం నుంచి వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకుఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వినాయక మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు, జెండాలతో అందంగా అలంకరించారు. శుక్రవారం ఉదయం విగ్రహాలను ప్రతిష్ఠ చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోండి: సీఐ


సీఐ ప్రసాద్

ఎమ్మిగనూరు టౌన్: శుక్రవారం నుంచి జరిగే వినాయక చవతి ఉత్సవాలను భక్తులు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఉత్సవాల్లో, నిమజ్జన కార్యక్రమంలో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠ చేసే మండపాల నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద శబ్ద కాలుష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయా మండపాల వద్ద ఖచ్చితంగా నిర్వాహకులు ఉండాలని సూచించారు.

ప్రబలుతున్న విషజ్వరాలు


ముగతి పేటలో రోడ్డు మధ్యే మురుగు నీరు ఇన్‌సెట్‌లో పెద్దబావి పాంతంలో

- మలేరియా, టైఫాయిడ్, డెంగీతో విలవిల్లాడుతున్న ఎమ్మిగనూరు ప్రజలు
- పారిశుధ్య లోపమే కారణం
- ఫాగింగ్ చేసి చేతులు దులుపుకున్న మున్సిపల్ అధికారులు

ఎమ్మిగనూరు: పట్టణంలో పారిశుధ్య పనులు అరకొరగా చేపడుతుండటంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. చిన్న వర్షానికే రోడ్లపై వర్షపు నీరు నిలుస్తుండటంతో దోమలు వృద్ధిచెందే అవకాశముంది. అలాగే మురుగు కాలువలు నిండి ఆ నీరుకూడా రోడ్లపైనే ప్రవహిస్తోంది. పట్టణంలోని లక్ష్మీపేట, ఎస్సీ కాలనీ, ముగతిపేట, కటికె వీధి, వడ్డె వీధి, సున్నంబట్టి వీధి, పాత 11వ వార్డు, కోర్టు వీధి, శారద కాన్వెంట్, లింగాపురం రామయ్య కొట్టాల, మునెప్ప నగర్, ఎంఎస్ నగర్, సాయినగర్, ప్రాంతాల్లో జనం రోగాలబారిన పడుతున్నారు. మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకడమే గాక డెంగీ కూడా సోకుతోందని సమాచారం.

డెంగీ కేసులు నమోదు

రెండు రోజుల క్రితం కలుగొట్ల రోడ్డులోని క్రాంతి నగర్‌లోని సునీల్‌కుమార్ కుమారుడు ఎనిమిదేళ్ల పవన్‌కుమార్‌కు డెంగీ సోకగా తల్లిదండ్రులు చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స చేసినప్పటికీ జబ్బు నయం కాకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. అలాగే శారద కాన్వెంట్ ప్రాంతంలో సైతం ఓ బాలికకు డెంగీ సోకి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.

ఫాగింగ్‌తో సరిపెట్టిన మున్సిపల్ అధికారులు

మున్సిపల్ అధికారులు దోమల నివారణకు పారిశుధ్య పనులు చేపట్టి, పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకుండా కేవలం ఫాగింగ్‌కే పరిమితమైనట్లు సమాచారం. చెత్త తొలగించడం, మురుగు కాలువల శుభ్రం చేయటం, బ్లీచింగ్ పౌడరు చల్లడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కో ఆప్షన్ సభ్యుల కాలనీల్లో సైతం

33వ వార్డులో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లతో పాటు ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు ఉన్నా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మురికి వాడల్లో శానిటేషన్ పనుల విషయాన్ని చైర్మన్ గానీ, అటు వైస్ చైర్మన్ గానీ పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఎమ్మెల్యే వచ్చినప్పుడే కనిపించే అధికారులు

ఎమ్మెల్యే పర్యటించినపుడు లేక అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో మాత్రమే అధికారులు వీధుల్లో కనిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రులు జ్వరాల బారిన పడిన వారితో కిటకిటలాడుతున్నాయంటే ఏ మేరకు ప్రజలు రోగాల బారిన పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా స్పందించి పారిశుధ్య పనులు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

కాలువలు సక్రమంగా లేవు



మురుగు కాలువలు సరిగా లేకపోవడంతో పై నుంచి వచ్చే మురుగు నీరు ఇళ్ల ముందే ప్రవహిస్తున్నాయి. దోమలు, ఈగలు ఇళ్లలోకి వస్తున్నాయి, నివారించాలి. **- ఈరన్న, పాత 11వ వార్డు**

అధికారులు పారిశుధ్య పనులు చేపట్టాలి



పారిశుధ్య లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో మురుగు నీరు ఎక్కడంటే అక్కడే నిలిచి పోతున్నాయి. దీంతో ఆయా కాలనీ వాసులు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి వ్యాధులకు గురవుతున్నారు.

- శ్రీనివాసులనాయుడు, ఎమ్మిగనూరు

'సేవా కార్యక్రమాల్లో ముందుంటాం'


ఆశ్రమానికి బియ్యం ప్యాకెట్లు అందజేస్తున్న జనసేన నాయకులు

ఎమ్మిగనూరు టౌన్: సేవా కార్యక్రమాల్లో ముందుంటామని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు చల్లా వరుణ్ పేర్కొన్నారు. శుక్రవారం జనసేన పార్టీ సేవాదళ్ ఆధ్వర్యంలో గురు రాఘవేంద్ర రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీకి బియ్యం ప్యాకెట్లను ఉచితంగా అందించారు. ప్రతాప్‌రెడ్డి, రాజు, మున్నా, సురేష్, రవి, ఉపేంద్ర, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ గుర్తింపు పట్ల హర్షం..

గోనెగండ్ల: ప్రభుత్వం ఆర్‌ఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని జీవో విడుదల చేయటం పట్ల కర్నూలు జిల్లా ఆర్‌ఎంపీ వైద్యుల సంఘం కార్యదర్శి ఉస్మాన్ మియా, నాగేశ్వరరెడ్డి, తిరుపతయ్య నాయుడు, బాషా హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు.

'చెత్త నుంచి సంపద సృష్టి అందరి బాధ్యత'


జేమ్స్ కృపావరం

గోనెగండ్ల: చెత్త నుంచి సంపదను సృష్టించి గ్రామ పంచాయతీలకు ఆదాయం ఇవ్వటం అందరి బాధ్యత అని జిల్లా రీసోర్స్ పర్సన్ జేమ్స్ కృపావరం అన్నారు. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు వ్యర్థాల నిర్వాహణలో భాగస్వాములు కావాలని కోరారు. చెత్తను రోడ్లపై, డ్రైనేజీలలో వేయరాదన్నారు. ఇంటికి రెండు ప్లాస్టిక్ డబ్బాలను పంచాయతీ సిబ్బంది అందజేస్తుందని, ఆ డబ్బాల్లో తడి, పొడి చెత్తలను వేరుచేసి వేయాలన్నారు. సురేంద్రరావు, శ్రీధర్‌మూర్తి, సతీష్‌కుమార్, తిరుమలేశ్వరరెడ్డి, తాటికొండ వెంకటేశ్వర్లు, బీ. వెంకటేశ్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'రహదారి పనుల్లో నాణ్యత పాటించాలి'

ఎమ్మిగనూరు టౌన్: రహదారి పనుల్లో నాణ్యత పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ సాయసరస్వతి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 7వ వార్డులో రూ. 5.37లక్షలతో జరుగుతున్న సీసీ రహదారి పనులను ఆమె పరిశీలించారు. నాణ్యత ఉంటేనే బిల్లులు చెల్లిస్తామన్నారు. కౌన్సిలర్ శివశంకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ న్యామతుల్లా పాల్గొన్నారు.

గోనెగండ్ల ఎస్కేప్ ఛానల్ పరిశీలన


ఛానెల్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ

గోనెగండ్ల: స్థానిక తుంగభద్ర దిగువ కాలువ ఎస్కేప్ ఛానెల్‌ను జలవనరుల ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ ఎస్ఈ రామచంద్రరావు పరిశీలించారు. శుక్రవారం రోజు కల్లా గోనెగండ్లకు తుంగభద్ర డ్యామ్ నుంచి 130క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు తెలిపారు. 60క్యూసెక్కుల నీరు ఎల్లెల్సీ కాలువ ద్వారా కర్నూలుకు తాగునీటి కోసం, మిగిలిన నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా జీడీపీలో నిల్వ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆర్టీసీలో ఏఎన్‌ఎల్ పార్సిల్ సర్వీసుల నిలిపివేత : డీఎం

ఎమ్మిగనూరు టౌన్: ఆర్టీసీలో ఏఎన్‌ఎల్ పార్సిల్ సర్వీసులు నిలిపివేస్తున్నట్లు డిపో మేనేజరు ప్రసాద్ తెలిపారు. గురువారం మాట్లాడుతూ సంబంధిత పార్సిల్ సంస్థ అగ్రిమెంట్ ఈనెల 26కు ముగుస్తుందన్నారు. ఆర్టీసీ ఆధ్వర్యంలోనే పార్సిల్ సర్వీసు కార్యక్రమాన్ని చేపడుతుందని, ప్రజలు, వ్యాపారులు, విద్యార్థులు, వివిధ సంస్థలు సహకరించాలని కోరారు.

'కట్టమంచి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి'

ఎమ్మిగనూరు టౌన్: కట్టమంచి పాఠశాల యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ , ఉపాధ్యక్షులు ఓంకార్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సోమశేఖర్, హేమంత్, శివ, సందీప్ పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

కట్టమంచి పాఠశాల అధినేత జనార్దన్ రెడ్డిని అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు రంగస్వామి, విజేంద్ర, తిమ్మగురుడులు డిమాండ్ చేశారు

ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి : ఆర్డీవో


అధికారులు, కమిటీ సభ్యులతో చర్చిస్తున్న ఆర్డీవో ఓబులేషు

ఎమ్మిగనూరు: వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆర్డీవో ఓబులేషు అన్నారు. గురువారం ఉత్సవాల నిర్వాహణ, నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, పట్టణ వినాయక మండలి కేంద్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ ఏడాది ఎల్లెల్సీ కాలువలో ఆశించిన స్థాయిలో నీటి ప్రవాహం లేదని, విగ్రహాలను ఏర్పాటు చేసుకునే వారు తక్కువ సైజు ఉండే వాటిని ఏర్పాటు చేసుకుంటే నిమజ్జనం చేసేందుకు బాగుంటుందన్నారు. పోలీసు బందోబస్తుతో పాటు మద్యం, మాంసం అమ్మకాలను కట్టడి చేయాలని మున్సిపల్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం జరిగే 27 తేదిన డీఎస్పీ బందోబస్తును పర్యవేక్షించనున్నారన్నారు. వినాయక కేంద్ర కమిటీ సభ్యులతో పాటు పట్టణంలో అయా ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, ఎస్ఐలు హరిప్రసాద్, వేణుగోపాల్, జగన్మోహన్ యాదవ్, ఏఈ ఆదినారాయణరెడ్డి, కౌన్సిలర్ భాస్కర్‌రెడ్డి, కమిటీ సభ్యులు శివకుమార్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్..

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం నుంచి వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించేందుకుఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే వినాయక మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు, జెండాలతో అందంగా అలంకరించారు. శుక్రవారం ఉదయం విగ్రహాలను ప్రతిష్ఠ చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

నిమజ్జనం ఎలా..

- ప్రాజెక్టు, కుంటల్లో నీరు లేక నిమజ్జనానికి ఇబ్బందులు


వెలవెలబోతున్న గాజులదిన్నె ప్రాజెక్టు

గోనెగండ్ల: శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకలు నిమజ్జనం ఇబ్బందులను ఎదుర్కోనుంది. గాజులదిన్నె ప్రాజెక్టులో నీటిచుక్క లేకపోవడంతో విగ్రహాలను ఎక్కడ నిమజ్జనం చేయాలని వినాయక మండలి సభ్యులు తర్జన భర్జన పడుతున్నారు. ఈ ఏడాది వర్షాలు కురియకపోవడం కారణంగా వాగులు, వంకలు, కుంటలలో నీరు లేదు. మండలంలోని 28 గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకుంటారు. దాదాపు 550 విగ్రహాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. గోనెగండ్ల, గంజహళ్లి, బైలుప్పల, ఆగ్రహారం, గాజులదిన్నె, హెచ్. కైరవాడి, కులమాల, అల్వాల, వేముగోడు, పుట్టపాశం, తిప్పనూరు గ్రామాలకు చెందిన వినాయక భక్తులు ఊరేగింపుగా వచ్చి జీడీపీలోని నీటిలో నిమజ్జనం చేసేవారు. ఈ ఏడాది వర్షాలు కురియకపోవడంతో జీడీపీకి వరద నీరు చేరలేదు. గ్రామాల సమీపాల్లో ఉన్న కుంటలు ఎండిపోయాయి. దీంతో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశ్నా ర్థకంగా మారింది.

నిమజ్జనంనానికి ఇబ్బందే



ప్రతి ఏడాది వినాయక విగ్రహాలను జీడీపీలో నిమజ్జనం చేసేవాళ్లం. అయితే జీడీపీలో నీరు లేకపోవడంతో ఆదివారం జరిగే నిమజ్జనం ఎక్కడ చేయాలో అంతుచిక్కడం లేదు.

- తిరుపతయ్యనాయుడు, గోనెగండ్ల

ప్రత్యామ్నాయ చర్యలు చేపడతాం



వర్షాలు లేకపోవడంతో గ్రామాల్లోని కుంటలు, చెరువులు, వంకల్లో నీరులేక గణేష్ నిమజ్జనం ఇబ్బందిగానే మారింది. ఎల్లెల్సీ కాలువ విడుదలైతే కొంత వరకు ఊరట చెందవచ్చు. ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నాం. **- కృష్ణమూర్తి, ఎస్ఐ గోనెగండ్ల**